ఈనాడు వరంగల్

రూరల్

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు

పరకాల పట్టణానికి పెద్ద దిక్కుగా నిలిచిన చలివాగు చెక్‌డ్యాంలో నీటి మట్టం తగ్గిపోతోంది. దీని కింద కొందరు రైతులు వరి సాగుకు శ్రీకారం చుట్టారు. నాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు. విద్యుత్తు మోటార్లతో పంటలకు నీటిని తరలిస్తున్నారు. మరో వారం పది రోజులు గడిస్తే చెక్‌డ్యాం పూర్తిగా అడుగంట నుంది. అదే జరిగితే వేసవికి ముందే జల కష్టాలు మొదలయ్యే పరిస్థితులున్నాయి.



చలివాగు చెక్‌డ్యాంలో తగ్గుముఖం పట్టిన నీరు

చలివాగు చెక్‌డ్యాంలో తగ్గిపోతున్న నీటి మట్టం

కలవర పరుస్తున్న రబీ వరి సాగు

కష్టాలు తప్పవా..!

న్యూస్‌టుడే, పరకాల

పరకాల పట్టణంలో మొత్తం నాలుగు ట్యాంకు లున్నాయి. చెక్‌డ్యాంలో నిల్వచేసిన నీటినే నల్లాల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఓ పైపులైన్ దెబ్బతిన డంతో సుమారు ఆరు నెలల నుంచి ఐదారు రోజు లకోసారి నల్లాలు వస్తున్నాయి. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నూతన పైపులైన్ నిర్మాణం చేపట్ట కపోవడంతో అవసరాలకు బావులు, చేతి పంపులను ఆశ్రయిస్తున్నారు. వేసవిలో పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా రబీలో చెక్‌డ్యాం ఏరియాలోని రైతులు పంటలు వేయవద్దని ఇటీవలనే పాలకవర్గం ప్రచారం చేసింది. అయినా చాలా మంది రైతులు నారుమడులు వేసుకుని నాట్లకు సిద్ధమయ్యారు. ఏకంగా వాగులోనే విద్యుత్తు మోటార్లను ఏర్పాటు చేసి నీటిని లాగేస్తున్నారు.

వేసవిలో గట్టెక్కడం ఎలా...

ఏటా రబీలో చలివాగు చెక్‌డ్యాం కింద నాట్లు వేయకుండా పాలకవర్గం, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారు. విద్యుత్తు కనెక్షన్లను తొలగించడం, మోటార్లు, పైపులైన్‌లను సీజ్ చేయడం వంటివి జరి గేవి. దానివల్ల నీటిని కాపాడుకోవడానికి అవకాశా లుండగా ఈ సారి మాత్రం అంతగా పట్టించుకోవ ట్లేదు. 24 గంటలపాటు **మిగతా 2లో...**

మేడారంపై లోక్‌సభలో మాట్లాడడం నా అదృష్టం

వివరాలు 6లో..

ముందస్తు మొక్కులు మేడారంలో భక్తుల రద్దీ

వివరాలు 11లో..

సరకు సగమే!

- వెలవెలబోతున్న మార్కెట్లు
- అంచనాలో సగమైనా రాని తెల్లబంగారం
- ధర ఉన్నా దిగుబడి లేక నష్టపోతున్న రైతన్న
- బీమా చెల్లించినా అందని పరిహారం



వరంగల్ ఎనుమాముల మార్కెట్లో విక్రయానికి వచ్చిన కొన్ని పత్తి బస్తాలు

ఈనాడు, వరంగల్, వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే

ఈ సారి పత్తి సాధారణ విస్తీర్ణం 27 శాతం పెరి గింది. వరంగల్ అర్బన్, రూరల్, జనగామ, జయశం కర్, మహబూబాబాద్ జిల్లాల రైతులు తెల్ల బంగా రాన్ని ఇబ్బడిముబ్బడిగా పండించారు. అకాల వర్షాలు, గులాబీ రంగు పురుగు పంటకు తీరని నష్టం చేశాయి. విస్తీర్ణం పెరిగినా, దిగుబడి గణనీయంగా తగ్గింది. ఇప్పటి వరకు ఆ ప్రభావం తెలియలేదు. మార్కెట్లను చూస్తే విషయం తేటతెల్లమవుతోంది. గతేడాదితో పోలిస్తే విపణులకు సగం వరకైనా సరకు రావట్లేదు. ఈ సీజన్‌లో ఎనుమాములకు రోజుకు కనీసం 1.5 లక్షల బస్తాలు రావాల్సి ఉండగా, కేవలం 50 వేల బస్తాలే వస్తుండడం గమనార్హం. సాయంత్రం వరకు కాంటాలతో సందడి ఉండాల్సిన ప్రాంతం.. ఇప్పుడు ఖాళీగా కనిపిస్తోంది. క్వింటా ధర రూ. 5000 వరకు లభిస్తున్నా.. గిట్టుబాటు కావడం లేదు. దిగుబడి తగ్గిపోవడమే ఇందుకు కారణం. నిరుడు ఎకరానికి 14-15 క్వింటాళ్ల దిగుబడి వస్తే ఈ సారి ప్రతికూల పరిస్థితుల వల్ల ఐదు క్వింటాళ్లే రావడంతో రైతన్నలు విలవిలలాడుతున్నారు.

నష్టాలే మిగిలాయి

గత సంవత్సరం మిర్చిని ఎక్కువగా సాగు చేశారు. పత్తి వైపు దృష్టి పెట్టలేదు. ఈ నేపథ్యంలో కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) రూ. 4160 ఉండగా.. కర్ష కులకు అంతకన్నా ఎక్కువ ధరే వచ్చింది. సీజన్ ముగింపు దశలో మంచి లాభాలు ఆర్జించారు. ఈసారి మళ్లీ పత్తివైపు మొగ్గు చూపారు. కాలం కలిసిరాకపోవ డంతో కోలుకోని విధంగా దెబ్బతిన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి ఏడు శాతం అధికంగా సాగైతే, వరం గల్ అయిదు జిల్లాల పరిధిలో పది శాతం విస్తీర్ణం పెరి గింది. తీరా మార్కెట్లలో సరకు రాకను చూస్తే అధ్వా నంగా ఉంది. మిల్లర్లు నేరుగా కొనేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇలా కొనుగోలు చేస్తే రైతుల నుంచి ఎలాంటి కమీషన్ తీసుకోకూడదు. చాలా మంది కమీ షన్ తీసుకునే డబ్బులు చెల్లిస్తుండడంతో రైతులు మరింత నష్టపోతున్నారు. మిల్లర్లు **మిగతా 2లో...**

జిల్లాల వారీగా పత్తి సాగు ● సాధారణ విస్తీర్ణం ● సాగైన విస్తీర్ణం (హెక్టార్లలో)

జిల్లా	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం
వరంగల్ అర్బన్	31100	38000
వరంగల్ రూరల్	72823	80807
జనగామ	61584	63032
జయశంకర్	67068	68378
మహబూబాబాద్	37600	47249

ఒక్క సీసీ కెమెరా.. 100 మంది పోలీసులతో సమానం



మాట్లాడుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

- వరంగల్‌ను రక్షణ నగరంగా చేయాలి..
- డీజీపీ మహేందర్‌రెడ్డి

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: ప్రజలకు సత్వర న్యాయం అందిం చేందుకు పోలీసు శాఖలో అందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిం చాలని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హెలికాప్ట ర్‌లో ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న డీజీపీకి సీపీ సుధీర్ బాబు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడ నుంచి ఆయన కమిషనరేట్‌కు వెళ్లారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ గదిని ప్రారంభించారు. కొన్ని పోలీసుస్టేషన్ల అధికారులతో మాట్లాడారు. కేసుల విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మించే కమిషనరేట్ భవన నిర్మాణ పనులను పరిశీ లించారు. తర్వాత నిట్‌లో పోలీసు అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డీజీపీ **మిగతా 2లో...**



ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న దక్షిణ కొరియాకు చెందిన ప్రతినిధులు

దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలొచ్చారు!

టెక్స్‌టైల్ పార్కు భూముల పరిశీలన

గీసుకొండ, న్యూస్‌టుడే: శాయంపేటహవేలీలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు కోసం సేకరించిన భూములను దక్షిణ కొరియా దేశానికి చెందిన పారి శ్రామికవేత్తలు టీఎస్ఐఐసీ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. గత ఏడాది అక్టోబరు 23న ముఖ్యమంత్రి ఈ పార్కుకు **మిగతా 2లో...**

ఒక్క సీసీ కెమెరా.. 100 మంది పోలీసులతో సమానం

(మొదటిపేజీ తరువాయి) మాట్లాడుతూ స్నేహపూర్వక పోలీసింగ్ విధానం సత్ఫలితాన్ని ఇచ్చిందన్నారు. శాంతిభద్రతలు బాగా ఉంటే వివిధ కార్పొరేట్ సంస్థ పరిశ్రమలను నెలకొల్పేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వరంగల్‌ను రక్షణ నగరంగా తయారు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారన్నారు. అందుకు అనుగుణంగా పోలీసులు విధులు నిర్వర్తించాలన్నారు. అందరికీ సమాన న్యాయం చేయాలన్నారు. నేరాల నియంత్రణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుళ్లతో సమానమన్నారు. సిబ్బందికి ఏమైనా ఇబ్బందులు ఉంటే శాఖా పరంగా పరిష్కరించుకోవాలన్నారు. కోర్టులకు వెళ్లడం వలన ఇరు వర్గాలకు నష్టం జరుగుతుందన్నారు. 1990 కానిస్టేబుళ్లకు సంబంధించిన అంశం కోర్టు పరిధిలో ఉందని వారికి 15 రోజుల్లో హెడ్‌కానిస్టేబుళ్లుగా పదోన్నతులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిపై కసరత్తు చేస్తున్నామన్నారు. కమాండ్ కంట్రోల్‌తో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును అంచనా వేస్తామన్నారు. రేటింగ్ ఇస్తామన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీసుల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. కమిషనర్ సుధీర్‌బాబు, ఇతర అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారన్నారు. సమావేశంలో డీసీపీలు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, అదనపు డీసీపీలు మురళీధర్, పూజ, బి. అశోక్‌కుమార్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.

దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలొచ్చారు!

(మొదటిపేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశ, విదేశాలకు చెందిన 22 ప్రముఖ కంపెనీలు సుమారు రూ. 4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. తాజాగా దక్షిణ కొరియాకు చెందిన ముగ్గురు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమయ్యారు. అందుకే భూములను చూడడానికి వచ్చినట్లు టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రథన్‌రాథోడ్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇతర అంశాలనూ పరిశీలించారన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఐఐసీ మేనేజర్ రాందాసు, డీఈ రాజగోపాల్ పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: మార్కెట్లో గురువారం వివిధ సరుకులకు లభించిన గరిష్ఠ, కనిష్ఠ ధరలు(క్వింటాల్‌కు) రూపాయల్లో ఇలా ఉన్నాయి. ధాన్యం విజయమసూరి: 1950-1850, 1010: 1600-1600, 1001: 1540-1540, మక్కలు: 1219-1149, పల్లికాయ: 4511-4000, కందులు: 4059-3280, పెసర్లు: 4659-4659, మినుములు:4910-4910, అలుచందలు తెల్లవి: 4329-4312, నల్లవి: 5004-4950, ఎర్రవి: 4455-4455, పత్తి: 5030-4725, మిర్చి తేజ: 8400-4500, తాలు: 3500-1300

కేసముద్రం, న్యూస్‌టుడే: సాంబమసూరి (కొ) 2184-1565, ఆర్ఎన్ఆర్ 2180-1830, మొక్కజొన్నలు 1228-1185, పల్లికాయ 4331-3003, బొబ్బెర్లు 4879-4752, పత్తి 5069-3351.

సరకు సగమే!

(మొదటిపేజీ తరువాయి)

యథేచ్ఛగా గ్రేడింగ్ ఇస్తున్నారు. దీనిపై పర్యవేక్షణ ఉండడం లేదు.

బీమా అంతంతే

వర్షాల కారణంగా భారీ మొత్తంలో పత్తి పంట దెబ్బతింది. బీమా చెల్లించిన వారు తమకు పరిహారం ఇవ్వాలని సంస్థలను కోరుతున్నారు. సవాలక్ష కారణాలు చెప్పి చెల్లించడం లేదు. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోనే బీమా చెల్లించిన రైతులు దాదాపు 2000 మంది ఉన్నారు. ఇందులో పెద్దసంఖ్యలో పత్తి, వరి పంటలకు బీమా చేశారు. దోమ పోటు వల్ల వరి, గులాబీ తెగులుతో పత్తి నష్టపోయారు. ఇప్పటికి వరకు ఎవరికీ పరిహారం అందక అప్పుల పాలయ్యారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

ఈసారి నష్టపోయా



– కావటి సారయ్య, దామెర, వరంగల్ రూరల్ జిల్లా

అయిదున్నర ఎకరాల్లో పత్తిని సాగు చేశా. దసరా సమయంలో పడ్డ వర్షాలకు దిగుబడి తగ్గింది. గతేడాది ఎకరాకు 15 క్వింటాళ్లు వస్తే, ఈసారి ఐదెకరాలూ రాలేదు. మార్కెట్లో విక్రయించగా క్వింటాకు 5030 ధర వచ్చింది. కూలీలకే రూ. 25000 వరకు ఖర్చయింది. తీవ్రంగా నష్టపోయా.

పెట్టుబడైనా రాలేదు..



– ఉపాసి, తిరుపతిరావు, గుండేడు, కమలాపూర్ మండలం, అర్బన్ జిల్లా

ఎకరం పత్తి వేశా. ఇందుకు పెట్టుబడి ఖర్చు రూ. 30 వేలు అయింది. దిగుబడి చాలా తక్కువగా వచ్చింది. కేవలం మూడు క్వింటాళ్లు అయింది. మార్కెట్లో విక్రయిస్తే ఎకరానికి రూ. 4 వేలు మాత్రమే వచ్చింది. మొత్తం రూ.12వేలు చేతికందాయి. కనీసం పెట్టుబడైనా రాలేదు. బీమా చేసినా డబ్బులు ఇవ్వడం లేదు.

భూనిర్వాసితుల ఆందోళన.... నాలుగు గంటలు నిలిచిన అన్నారం బ్యారేజీ పనులు

కాళేశ్వరం, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన అన్నారం బ్యారేజీ పనులను గురువారం భూనిర్వాసితులు అడ్డుతగిలారు. పాత నిర్వాసితులు అన్నారం బ్యారేజీ పనులను ఉదయం 11 నుంచి మూడు గంటల వరకు అడ్డు తగలడంతో పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. అన్నారం బ్యారేజీ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి గతేడాది ఎకరాకు రూ. 5.50 లక్షలు ఖరారు చేయగా ఆందోళన చేపట్టడంతో అధికారులు, కాళేశ్వరం బ్యారేజీ ఇంజినీర్లు నచ్చజెప్పడంతో అంగీకరించారు. ఈ క్రమంలో భూనిర్వాసితులకు పరిహారం చెల్లించారు. తిరిగి బ్యారేజీ పనుల్లో భాగంగా కరకట్టల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 లక్షలు, గ్రావిటీ కాలువ నిర్మాణం భూ నిర్వాసితులకు రూ. 7 లక్షలు నష్టపరిహారాన్ని ఖరారు చేసి చెల్లించారు. ఈ క్రమంలో పూర్వపు నిర్వాసితులు బ్యారేజీ నిర్మాణంలో కోల్పోయిన తమ భూములకు స్వల్ప పరిహారం చెల్లించి అవే భూములకు ఇప్పుడు ఎక్కువ మొత్తంలో చెల్లించడంపై ఆందోళన చేపట్టి పనులను నిలిపివేశారు. సంఘటన స్థలానికి డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్ చేరుకొని పాత భూనిర్వాసితులకు నచ్చజెప్పి పాలనాధికారి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇవ్వడంతో వారు వెనక్కి తగ్గారు.

కష్టాలు తప్పవా..!

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్న మోటార్లతో నీరు వేగంగా తగ్గిపోతోంది. నెలాఖరులోపు ఇబ్బందులు ఎదురుకానున్నాయి. గతంలో మాదిరిగా పరకాల పెద్ద చెరువు నుంచి నీటిని తీసుకునే అవకాశాలున్నా.. అవి నెల రోజులు మాత్రమే సరిపోతాయి. ఆ తర్వాత వేసవిలో పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకరంగా మారింది. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేస్తే పరకాలకు తీసుకురావచ్చు. గతంలోనూ ఇలాగే చేశారు. మరోవైపు మిషన్ భగీరథ పథకం కింద నీరు అందనుందని చెబుతున్నా. . ఇప్పటి వరకు పైపులైన్ల పనులు మొదలే కాలేదు.



చెక్‌డ్యాం వద్ద ఏర్పాటుచేసిన విద్యుత్తు మోటార్లు

విద్యుత్తు మోటార్లను తొలగిస్తాం

–ఎం.రాజభద్రయ్య, నగర పంచాయతీ ఛైర్మన్

పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా రబీలో వరి సాగు చేయవద్దని రైతులను ముందుగానే కోరాం. కొందరు సాగు చేస్తున్నారు. చలివాగు చెక్‌డ్యాం సమీపంలో విద్యుత్తు మోటార్లు ఏర్పాటుచేసినట్లు దృష్టికి రాలేదు. వెంటనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తాం. చెక్‌డ్యాం పూర్తిగా ఎండిపోకముందే పెద్ద చెరువు నీటితో నింపేస్తాం.

విజేతలకు బహుమతులు అందజేత

ఖమ్మంలో ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు



పురుషుల విభాగంలో మూడవ స్థానంలో నిలిచిన వరంగల్ జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు గురువారం రాత్రి ముగిశాయి. పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పురుషులు, మహిళల జట్లు పాల్గొన్నాయి. పోటీలు హోరాహోరీగా నడిచాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగులో తుది పోటీలు రసవత్తరంగా సాగాయి. పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు విజేతగా నిలవగా ద్వితీయ స్థానంలో రంగారెడ్డి జిల్లా జట్టు, తృతీయ స్థానంలో వరంగల్ జట్టు నిలిచాయి. మహిళల విభాగంలో హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో మెదక్, రంగారెడ్డి జట్లు నిలిచాయి. విజేతలకు స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.


నూతనంగా నిర్మిస్తున్న వంట శాల

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీకి వంటశాలలు మంజూరు కావడంతో తమ తిప్పలు తీరుతాయని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆశించారు. కానీ ప్రభుత్వం కొత్తగా నిర్మించే వంటశాలల నమూనా చూసిన తర్వాత తమకు పాత ఇబ్బందులు పోయి కొత్త అవస్థలు వచ్చేలా ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు. వంట చేసేందుకు అనుకూలంగా లేకుండా వంటశాలలు కోళ్లగూళ్ల మాదిరిగా ఇరుకుగా నిర్మిస్తున్నారని నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. వంట చేయడానికి, పాత్రలు నిల్వ ఉంచేందుకు గదులు అనువుగా లేకుండాపోయాయని, పొగ సమస్య ఎక్కువగా ఉండే అవకాశముందని వారంటున్నారు. ప్రభుత్వం ఎన్ని వంటశాలలు మంజూరు చేసింది.. వాటి నిర్మాణాలు ఎలా ఉన్నాయి. తదితర వివరాలతో 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం. -కమలాపూర్, న్యూస్‌టుడే

పాత తిప్పలు పోయి..
కొత్త అవస్థలు వచ్చె..!

- ఇరుకైన నిర్మాణాలపై నిర్వాహకుల అసంతృప్తి
- పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటశాలల పరిస్థితి ఇది

రెండు నమూనాల్లో నిర్మాణాలు

ప్రభుత్వ పాఠశాలల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు నమూనాల్లో వంటశాలల నిర్మాణాలు చేస్తున్నారు. మొదటి నమూనాలో 60 మంది విద్యార్థుల నుంచి 200లోపు ఉంటే రూ.2 లక్షల వ్యయంతో (105 స్క్వేర్ ఫీట్లలో) వంటకు ఒక గది, సామగ్రి నిల్వకు మరో గదిని నిర్మిస్తున్నారు. 200 విద్యార్థుల సంఖ్య మించిన పాఠశాలల్లో రూ.2.50 లక్షలతో (155 స్క్వేర్ ఫీట్లలో)ఒక గది, సామగ్రి నిల్వకు రెండు గదులు మరో నమూనాలో నిర్మిస్తున్నారు. 400 మందికి మించి విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఈ గదుల్లో వంట చేయడం ఇబ్బందికరమే.


ఇరుకుగా సామగ్రి నిల్వ ఉంచే గది

గతంలో.. ప్రస్తుతం.. తిప్పలు ఇలా..

ఇంతకాలం చెట్ల కింద, ఆరు బయట ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ వంట చేయడానికి అనేక అవస్థలు పడ్డ తమ తిప్పలు తీరుతాయనుకుంటే కొత్త ఇబ్బందులు వచ్చేలా ఉన్నాయని నిర్వాహకులు భావిస్తున్నారు. మధ్యాహ్న భోజనం ఎక్కువగా కట్టెల పొయ్యిపై వండుతున్నారు. ఈ గదుల్లో కట్టెల పొయ్యి పెట్టి వంట చేయడం కత్తి మీద సాముగానే ఉంటుంది. ఇరుకు గదుల్లో పొగ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు వంటపాత్రలు తిరగలేని పరిస్థితి ఉందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో వంట గ్యాస్ సౌకర్యం కల్పించిన అందుకు అనుకూలమైన సౌకర్యం లేకుండా పోతుందని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన తయారీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా నిర్మించే వంటశాలలు విద్యార్థులు తక్కువ ఉండే పాఠశాలల్లో సౌకర్యంగా ఉన్నా.. ఎక్కువ మంది విద్యార్థులు ఉండే పాఠశాలల్లో ఇబ్బందికరంగా ఉంటాయని మధ్యాహ్న భోజన నిర్వాహకులు అంటున్నారు.


ఆరు బయట వంట చేస్తున్న మహిళలు

పరిశీలన

జిల్లా	మంజూరైనవి	నిర్మాణంలో..	పూర్తైనవి
వరంగల్ అర్బన్	63	49	0
వరంగల్ గ్రామీణం	161	62	0
జనగామ	143	61	0
జయశంకర్ భూపాలపల్లి	185	30	0
మహబూబాబాద్	221	24	0

పునఃనిర్మాణంపై దృష్టి పెడితే మంచిది

ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అనేక పాఠశాలల్లో వంటశాలల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీటి నిర్మాణాల తీరుపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. అవి పూర్తికాక ముందే పాఠశాలలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పునఃనిర్మిస్తే మంచిదని మధ్యాహ్న భోజన నిర్వాకులు భావిస్తున్నారు.

వంట పాత్రలకు సరిపోయేలా లేదు

-పూలమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు



ఇంతకాలం వంట చేసేందుకు గది లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ప్రభుత్వం వంటశాలల నిర్మాణం పనులు ప్రారంభిస్తే సంతోషించాం. కట్టిన తరువాత చూస్తే రెండు గదులు ఇరుకుగా కనిపిస్తున్నాయి. గదుల్లో వంట చేయడం ఇబ్బందికరంగా అనిపిస్తుంది. కట్టెల పొయ్యిపై వంట చేయడం మరింత కష్టంగా. వండిన వంట పాత్రలు గదుల్లో పెట్టడానికి సరిపోయే స్థలం లేదు. పెద్దగా ఉంటే ఇబ్బంది ఉండేదికాదు.

పొగతో ఇబ్బంది

-మమత, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు



ప్రభుత్వం కొత్తగా నిర్మించే వంట గదులు ఇరుకుగా ఉన్నాయి. కట్టెల పొయ్యిపై వంట చేసే మాకు పొగతో ఇబ్బంది కలిగే అవకాశముంది. పొగ రాకుండా బయట మరో షెడ్ నిర్మించుకోవలసి వస్తుంది. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న మా పాఠశాలలో విద్యార్థులకు సరిపడ భోజనం తయారు చేసేందుకు పెద్ద పాత్రలు ఉపయోగించాల్సి వస్తుంది. ఇవి ఈ గదుల్లో పట్టే అవకాశం లేదు. అధికారులు స్పందించి గదులు పాఠశాలలకు అనుగుణంగా నిర్మిస్తే మంచిది.

అభ్యర్థనలు వస్తే ప్రభుత్వానికి నివేదిస్తాం

-రాజీవ్, వరంగల్ ఆర్‌జేడీ



ప్రభుత్వం రూపొందించిన నమూనాకు అనుగుణంగానే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి రెండు నమూనాల్లో వంటశాలల నిర్మాణం జరుగుతుంది. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉండి తమకు వంటశాల చాలదని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి అభ్యర్థనలు వస్తే.. ఆ పరిస్థితిని ప్రభుత్వానికి నివేదిస్తాం.

నేటి నుంచి హస్త కళ ప్రదర్శన అమ్మకాలు

బాలసముద్రం, న్యూస్‌టుడే : హన్మకొండలోని తితిదే కల్యాణ మంటపంలో శుక్రవారం నుంచి ఈనెల 14వ తేదీ వరకు హస్త కళ, చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలు నిర్వహించనున్నట్లు హ్యాండ్ క్రాఫ్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ కేఆర్.మురళీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ కన్సల్టెంట్ ఎస్.ఎ.రజాక్ పేర్కొన్నారు. గురువారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని హస్తకళలను, చేనేత వస్త్రాలను ప్రోత్సహిస్తూ కళాకారుల సంక్షేమం కోసం రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ కృషి చేస్తుందన్నారు. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ సంయుక్తాధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంగా ప్రదర్శన విక్రయశాల ఏర్పాటు చేశామని తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు అర్బన్ జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభిస్తారని చెప్పారు. కరీంనగర్ వెండి తీగలతో తయారు చేసిన కళారూపాలు, నిర్మల్, బొంతపల్లి కలప ఆట వస్తువులు, కలంకారీ అద్దపు వస్త్రాలు, ఇత్తడి, ఇతర లోహ కళాకృతులు, బంజారా కుట్టు, ముత్యాలు, ఇతర ఇమిటేషన్ ఆభరణాలు, చెక్క విగ్రహాలు, తదితర హస్తకళ వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. నగరవాసులు పాల్గొని క్రయవిక్రయాలు జరిపి కళాకారులను ప్రోత్సహించాలని వారు కోరారు. సమావేశంలో దివ్య రావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి


మాట్లాడుతున్న చెన్నయ్య

జులైవాడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల జీవిత భద్రతకు ఆటంకం కలిగించే విధంగా నూతన పింఛన్ విధానాన్ని తీసుకొచ్చిందని, దానిని వెంటనే రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నయ్య పేర్కొన్నారు. గురువారం హన్మకొండ అశోకా హోటల్‌లో ఉమ్మడి జిల్లాలోని నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండు చేశారు. ఈనెల 7న గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మదీక్ష బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాల నుంచి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు అడప రామారావు, రూరల్ జిల్లా అధ్యక్షుడు దామెరకొండ సదానందం, ప్రధాన కార్యదర్శి మహేందర్, రామిళ్ల రాధాకృష్ణ, జనగామ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పులి దేవేందర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జ్యోతి, వివిధ మండలాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రైల్వే ఇనిస్టిట్యూట్ క్రీడలు


స్నూకర్ ఆడుతున్న క్రీడాకారులు

కాజీపేట న్యూస్‌టుడే: కాజీపేట రైల్వే ఇనిస్టిట్యూట్ క్రీడలు ఉత్సాహంగా సాగుతున్నాయి. వివిధ డివిజన్ల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీ పడుతున్నారు. స్నూకర్‌లో మొత్తం 11 బృందాలు పాల్గొంటున్నాయి. గురువారం ఆరు బృందాలకు సంబంధించిన పోటీలు జరిగాయి. ఇందులో సురేష్(హుబ్లీ)పై నీరజ్ (వరంగల్) గెలుపొందారు. రాజు (కాజీపేట జనరల్ ఇనిస్టిట్యూట్)పై రాకేష్ (వరంగల్), కిశోర్ (వరంగల్)పై యాసిన్ (హుబ్లీ), మాధవరావు(డోర్నకల్)పై కులదీప్ (వరంగల్), అంజాద్ అలీ (వరంగల్)పై ప్రవీన్ పోసా (ముంబయి), సువార్తయ్య (హుబ్లీ)పై నీరజ్ (వరంగల్') గెలుపొందారు. గురువారం 40 సింగిల్స్ ఆటలు ఆడారు. ఇందులో గెలుపొందిన వారు రెండో స్థానం కోసం శుక్రవారం ఆడుతారు. శుక్రవారం బిలియార్డ్సు పోటీలు మొదలవుతాయని నిర్వాహకులు సుదర్శన్ తెలిపారు. ఇందులో వేదప్రకాష్, కొండ్రనర్సింగ్, జానీ, సదానందం, అనిల్, ప్రసాదు సేవలందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు లోటు లేకుండా వసతి కల్పిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు.

పరకాల

గ్యాస్ సరఫరా


పరకాల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్ఆర్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం 12 గ్రామాల్లో గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయనున్నారు. ఈ నెల 3వ తేదీలోపు బుకింగ్ చేసుకున్న గ్రామాల వినియోగదారులకు చేరవేస్తామని ఏజెన్సీ సూపర్‌వైజర్ తెలిపారు.

పచ్చదనంపై గొడ్డలి వేటు

చట్టాలను ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని అధికారులు



ట్రాక్టర్‌లో తరలిస్తున్న కలప



ఎస్సారెస్పీ కాలువ గట్ల వెంట నరికిన వృక్షాలు

ఆశాలపల్లి, రామచంద్రాపురం (సంగెం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఓ వైపు గ్రామాల్లో లక్షల్లో మొక్కలు నాటి తెలంగాణను హరిత తెలంగాణగా మార్చేందుకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుంటే కలప వ్యాపారులు పెద్ద పెద్ద వృక్షాలను నరికి అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో అధునాతన యాంత్రిక రంపాలతో భారీ వృక్షాలను సైతం నిమిషాల్లో నేల మట్టం చేస్తున్నారు. కలప అక్రమ వ్యాపారం చేసే అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలు, ఎస్సారెస్పీ కాలువ గట్ల వెంబడి ఉన్న భారీ వృక్షాలను లక్ష్యంగా చేసుకుని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రశ్నించిన రైతులను బెదిరించడం, స్థానిక అధికారులకు, ప్రజా ప్రతినిధులకు డబ్బులను ఎర చూపి తమ జేబులు నింపుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ చట్టాలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా చెట్లను నరికి వేస్తూ అధికారుల కన్ను గప్పి అక్రమంగా తరలిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం మసక చీకటిలోనే పదుల సంఖ్యలో కర్ర తరలించే ట్రాక్టర్లు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పట్టణానికి అక్రమంగా తరలిపోతున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్టాను ఉల్లంఘించి చెట్లను నరికేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. ఇటీవల మండలంలోని రామచంద్రాపురం-ఆశాలపల్లి గ్రామాల శివారులోని ఎస్సారెస్పీ కాలువగట్టు వెంట ఉన్న భారీ వృక్షాలను అక్రమార్కులు నరికి వేయగా చెట్టు మా గ్రామ పరిధిలోనిది అంటే మా గ్రామ పరిధిలోనిది అంటూ రెండు గ్రామాలకు చెందిన రైతుల మధ్య వాగ్వాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. చివరకు ఇరువర్గాల మధ్య ఒప్పందాలు కుదుర్చుకొని డబ్బులు పంచుకున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రానికి సమీపంలో కుంటపల్లి నుంచి తీగరాజుపల్లి వైపు వెళ్లే ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ప్రక్కన ఉన్న చెట్లను నరికి తరలిస్తున్నా ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారులుగానీ, పోలీసు అధికారులు గానీ పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ కలప వ్యాపారానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు మెండుగా ఉన్నట్లు గ్రామస్థుల ఆరోపిస్తున్నారు. దీంతో రాష్ట్రాన్ని హరితవనంలా మార్చాలన్న ప్రభుత్వం కోరిక కలగానే మిగిలిపోనుంది. హరిత హారంలో నాటిన మొక్కల సంరక్షణతో పాటు భారీ వృక్షాలను నరికివేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ అనుమతి లేకుండా వాల్టాను ఉల్లంఘించి చెట్లను నరికేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

15లోపు రేషన్ బియ్యం తీసుకెళ్లాలి

గీసుకొండ, న్యూస్‌టుడే: ప్రతి నెల 15లోపు వినియోగదారులు రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని తీసుకెళ్లాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, కుమారస్వామి తెలిపారు. గురువారం వారు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గతంలో ప్రతి నెలా 25 వరకు బియ్యాన్ని పంపిణీ చేసేవారమని, అయితే ప్రభుత్వం 15లోపు బియ్యం పంపిణీ చేసి 16 నుంచి 18 వరకు డీడీలు తీయాలని ఆదేశించిందన్నారు. 15 తరువాత వచ్చిన వారికి బియ్యం పంపిణీ చేయడం జరగదని వినియోగదారులు తమకు సహకరించాలని వారు కోరారు.

గ్రామ అధ్యక్షుడిగా నాగరాజు



పరకాల, న్యూస్‌టుడే: కాంగ్రెస్ సేవాదళ్ చర్లపల్లి గ్రామ అధ్యక్షుడిగా గంగారం నాగరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు సేవాదళ్ గ్రామీణ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పదవి రావడానికి పాటుపడిన మండల, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీఆర్ఎస్వీ కమిటీల ఎన్నిక



నూతన కమిటీ సభ్యులతో నాయకులు

నార్లాపూర్(పరకాల), న్యూస్‌టుడే: పరకాల మండలంలోని మూడు గ్రామాల్లో టీఆర్ఎస్వీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు విద్యార్థి విభాగం జిల్లా కోఆర్డినేటర్ రఘుపతి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆ కమిటీలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. నార్లాపూర్ గ్రామ అధ్యక్షుడిగా చేపూరి వంశీ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, చల్లా యూత్ అధ్యక్షుడిగా ఈర్ల చందు, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, జాగృతి అధ్యక్షుడిగా రమేశ్, అశోక్ ఎన్నికయ్యారు. పులిగిళ్ల టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా సురేశ్, ప్రధాన కార్యదర్శిగా మధుకర్, చల్లా యూత్ అధ్యక్ష, కార్యదర్శులుగా మహేందర్, రాజు, జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా విజేందర్, సదానందం, వెంకటేశ్వర్లపల్లి గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా కుమార్, మణి, చల్లా యూత్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ రహీం, విష్ణువర్ధన్‌రెడ్డి, జాగృతి అధ్యక్ష, కార్యదర్శులుగా రవి, నవీన్ ఎన్నికయ్యారని రఘుపతి తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఆర్థికసాయం



బాధితుడికి చెక్కును అందజేస్తున్న ఆర్డీవో మహేందర్‌జీ

సంగెం, న్యూస్‌టుడే: ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన నల్లబెల్లి గ్రామానికి చెందిన మామిడాల బాబుకు వరంగల్ రూరల్ జిల్లా ఆర్డీవో మహేందర్‌జీ గురువారం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న రెవెన్యూ రికార్డుల కంప్యూటరీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లో 95 శాతం రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ పూర్తయ్యిందన్నారు. ఈ నెల 15వ తేదీ లోగా శుద్ధీకరణ చేసిన రెవెన్యూ రికార్డుల కంప్యూటీకరణను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంగెం, న్యూస్‌టుడే: పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన సామాజిక ఉద్యమకారుడు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలని, ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని ఉద్యమం చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్‌రావు మాదిగ, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు రమేశ్, ప్రణయ్‌దీప్, పద్మ పాల్గొన్నారు.

వేడుకల మందిరం నిర్మాణానికి స్థల పరిశీలన

కాపులకనపర్తి(సంగెం), న్యూస్‌టుడే: కాపులకనపర్తి గ్రామానికి చెందిన కూచన సమ్మయ్య వేడుకల మందిరం నిర్మించుకునేందుకు దరఖాస్తు చేసుకోగా రూరల్ జిల్లా ఆర్డీవో మహేందర్‌జీ గురువారం తహసీల్దార్ సత్యనారాయణతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన కూచన సమ్మయ్య 273 సర్వే నెంబర్‌లోని తన వ్యవసాయ భూమిలో వేడుకల మందిరం నిర్మించుకోవడం కోసం అనుమతి చాలని దరఖాస్తు చేసుకున్నాడన్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకుగాను స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో అశోక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులను నియంత్రించాలి

కుంటపల్లి(సంగెం), న్యూస్‌టుడే: సమాజంలో రోజు రోజుకీ బాలికలు, మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారాలను నియంత్రించాలని ఎస్‌సీపీఎం(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు కుమారస్వామి అన్నారు. గురువారం కుంటపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ క్షేమంగా ఇంటికి తిరిగి వస్తుందన్న భరోసా లేకుండా పోయిందన్నారు. మహిళలపై యాసిడ్ దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, దామోదర్, రాంచందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయచందర్‌రెడ్డిని కలిసిన భాజపా నాయకులు

పరకాల, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సొసైటీ ఉమ్మడి జిల్లా ఛైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డిని గురువారం పరకాలకు చెందిన భాజపా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. హన్మకొండలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ భాజపా ఫ్లోర్ లీడర్ జయంత్‌లాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జయపాల్‌రెడ్డి, వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ రామన్న, నియోజకవర్గ కన్వీనర్ కె.గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'మరోసారి మోసం చేసేందుకే డివిజన్ ప్రకటన'

పరకాల, న్యూస్‌టుడే: ప్రజలను మరోసారి మోసం చేసేందుకే సీఎం కేసీఆర్ రెవెన్యూ డివిజన్ ప్రకటించారని భాజపా పరకాల మండలాధ్యక్షుడు భాస్కర్ ఆరోపించారు. గురువారం పరకాలలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ కేంద్రం కోసం ఏడాది నుంచి ఉద్యమాలు చేయగా సుమారు మూడు నెలల క్రితం సీఎం కేసీఆర్ రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారన్నారు. కేవలం ప్రకటనలకు పరిమితమయ్యారని, ఇప్పటి వరకు ఏర్పాటుకు ఎలాంటి ప్రక్రియ చేపట్టలేదన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి మరో ఉద్యమం నిర్వహించాలని యోచిస్తున్నట్లు భాస్కర్ పేర్కొన్నారు. సమావేశంలో రవికుమార్, పురుషోత్తం, కార్తికేయ, దిలీప్, మహేశ్, శాంతికుమార్ పాల్గొన్నారు.

ఆసుపత్రి సమాచారం



పరకాల, న్యూస్‌టుడే: పరకాల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీ ఉంటుంది. డ్యూటీ డాక్టర్‌గా అన్నపూర్ణ వ్యవహరించనున్నారు. అందుబాటులో ఉండే మిగిలిన డాక్టర్లు: ఎ.రాజేందర్‌రెడ్డి,(పిల్లల డాక్టర్), రాధిక, సంధ్య, ఆశాదేవి(స్త్రీల వైద్య నిపుణులు), కె.జగన్నాథరావు(దంత వైద్య నిపుణులు), పీపీ యూనిట్ డాక్టర్లు: బి.ప్రభుదాస్, ఎల్.గోపి, దీరజ్, అనూష(మత్తు డాక్టర్లు), గౌతమ్, ప్రసన్నకుమార్(పిల్లల వైద్య నిపుణులు) ఉంటారు.

పరకాల



విజయవంతం చేయాలి

మొగిలిచెర్ల(గీసుకొండ), న్యూస్‌టుడే: ఈ నెల 6న హన్మకొండలో మేదరి సంఘం రాష్ట్ర మహిళా సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాపగిరి సరిత శ్రీనివాస్ తెలిపారు. గీసుకొండ మండలం రెండో డివిజన్ పరిధిలోని మొగిలిచెర్లలో సరిత పర్యటించి ఈ నెల 6న సదస్సుకు హాజరుకావాలని మేదరి కులస్థుల ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి ఆహ్వానించారు.

అధికారుల నిర్లక్ష్యంతో అవకాశం కోల్పోయారు!

సంగెం, న్యూస్‌టుడే: అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ రుణాలను పొంది గ్రామాల్లో స్వయం ఉపాధి పొంది జీవనం సాగించాలనుకొన్న యువకుల ఆశలు నీరుగారిపోయాయి. గ్రామ పంచాయతీ తీర్మానం, రుణం పొందటానికి బ్యాంకు అధికారుల అనుమతి పత్రం తదితర అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యానికి అవకాశం కోల్పోయిన తమకు న్యాయం చేయాలని బాధితులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. 2015-2016 సంవత్సరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అందించే లక్ష్యంతో గ్రామాల వారీగా నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. సంగెం మండల కేంద్రానికి ఒక్కో యూనిట్‌కు లక్ష రూపాయల చొప్పున 6 యూనిట్లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. దీంతో మండల కేంద్రంలోని బీసీ యువత స్వయం ఉపాధి యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామ సభ తీర్మానం ద్వారా ఆరుగురు నిరుద్యోగ యువతను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బీసీ రుణాలకు ఎంపికైనట్లు దరఖాస్తు చేసుకున్న యువతకు ధ్రువీకరణ పత్రాలు అందాయి. ఆ తర్వాత ఎంపికైన యువతకు ముఖాముఖి నిర్వహించి వారు ఏర్పాటు చేసుకోనున్న స్వయం ఉపాధి రంగాల్లో ప్రావీణ్యాన్ని పరిశీలించారు. రుణం ఇవ్వడానికి సంబంధిత బ్యాంకుల నుంచి అనుమతి పత్రాలను స్వీకరించారు. ఆరు యూనిట్లలో సంగెం ఆంధ్రాబ్యాంకుకు రెండు యూనిట్లు, సంగెం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు నాలుగు యూనిట్లను రుణం అందించడానికి కేటాయించారు. ఆంధ్రా బ్యాంకు సంగెంకు ఎంపికైన లబ్ధిదారుల ఫైల్ ఎంపీడీవో ద్వారా బీసీ సంక్షేమ శాఖకు చేరుకోగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు లబ్ధిదారుల ఫైల్ మాత్రం ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయానికి చేరుకోలేదు. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత ఇటీవల ప్రభుత్వం రుణాల రాయితీకి నిధులను విడుదల చేశారు. గురువారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వ రాయితీని వేస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి ప్రకటించడంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు వెళ్లి లబ్ధిదారులు విచారించగా ఖాతాల్లో రాయితీ జమ కాలేదని బ్యాంకు అధికారులు తెలిపారు. లబ్ధిదారులు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి వెళ్లి ప్రశ్నించడంతో అసలు మీ దరఖాస్తులు ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి రాలేదు అనడంతో లబ్ధిదారులు కంగుతిన్నారు. తమ ఫైల్ ఎందుకు పంపలేదని లబ్ధిదారులు స్థానిక ఎంపీడీవో భద్రునాయక్‌ను నిలదీయగా తాను అప్పుడు ఇక్కడ పనిచేయడం లేదని, ఆ సమయంలో ఎంపీడీవోగా ప్రసూనారాణి ఉన్నారని తెలిపారని బాధితులు చెప్పారు. అధికారుల నిర్లక్ష్యానికి తాము రుణం పొందే అవకాశం కోల్పోయామని బాధితులు 'న్యూస్‌టుడే' ముందు వాపోయారు. అధికారులు స్పందించి మాకు అవకాశం కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

నిర్లక్ష్యానికి బలయ్యాం

- ఇప్పకాయల గంగాధర్, సంగెం.



బీసీ సంక్షేమ శాఖ అందించే స్వయం ఉపాధి రుణం పొందేందుకు ఎంపిక కావడానికి చాలా కష్టపడ్డాం. ఎంపికైనట్లు ధ్రువీకరణ పత్రం రావడంతో సంతోషించాం. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత రుణాలు పొందిన వారి జాబితాలో నా పేరు లేకపోవడం బాధగా ఉంది. అధికారుల నిర్లక్ష్యానికి, సమన్వయ లోపానికి మేము రుణం పొందకుండా బలయ్యాం...

రుణం అందించేందుకు అవకాశం కల్పించాలి

- ఆగపాటి రాజు, సంగెం



రుణం పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రుణం అందలేదు. రెండు సంవత్సరాల నిరీక్షణ తరువాత రుణం రాలేదని, అసలు ఫైల్ ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి పంపలేదంటే ప్రభుత్వ విధుల పట్ల అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది. మాకు రుణం పొందే అవకాశం చేజార్చిన అధికారులు రుణం అందించే బాధ్యత తీసుకోవాలి.

వివరాలు ఇవ్వని వారికి మంజూరు కాలేదు

-ఎంపీడీవో భద్రునాయక్. సంగెం



బీసీ రుణాలకు ఎంపికైన లబ్ధిదారులు బ్యాంకు ఖాతా వివరాలు అందించినవారికి రుణాల రాయితీ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. బ్యాంకు ఖాతా వివరాలు అందించని వారికి రుణాలు మంజూరు కాలేదు. ఆన్‌లైన్ ముగియడంతో ఇప్పుడు అందించేందుకు అవకాశం లేదు.

జాతర అభివృద్ధికి కృషి చేస్తా

గీసుకొండ, న్యూస్‌టుడే: గీసుకొండలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పరకాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. గీసుకొండ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆయన గుట్టపైకి వెళ్లి దేవుడిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న గీసుకొండ లక్ష్మీనరసింహస్వామి గుట్టను అభివృద్ధి చేసి పర్యాటక స్థలంగా తీర్చిదిద్దాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు రంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమురారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓనారెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు కల్యాణి, రాజు తదితరులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వెంకట్రామ్‌రెడ్డి

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

గంగదేవిపల్లి(గీసుకొండ), న్యూస్‌టుడే: ప్రతి పల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు బాలవికాస సంస్థ ప్రోగ్రాం అధికారి లత తెలిపారు. గీసుకొండ మండలం గంగదేవిపల్లిలో బాలవికాస సంస్థ దత్తత తీసుకున్న అనాథ పిల్లలకు సానుభూతి దినోత్సవాన్ని (పుట్టిన రోజు వేడుకలను) గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల చేత కేకు కోసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ, సంగెం, దుగ్గొండి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి మండలాలకు చెందిన సుమారుగా మూడు వేల మంది బాలవికాస సంస్థ మహిళలు పాల్గొన్నారు. సర్పంచి శాంతి, గంగదేవిపల్లి గ్రామాభివృద్ధికమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళి, వరంగల్, హన్మకొండలోని ప్రముఖ ఆసుపత్రుల నిర్వహకులు మోహన్‌రావు, స్వామి, మేము సైతం ప్రోగ్రాం వ్యవస్థాపకుడు రాజు, భాగ్యశ్రీ, శ్రీదేవి, రాజ్‌కుమార్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో కేకు కోస్తున్న చిన్నారులు

గరం గరంగా మండల సభ

ఆత్మకూరు(శాయంపేట), న్యూస్‌టుడే: అధికారుల పనితీరుపై మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులను సక్రమంగా నిర్వర్తించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయశాఖలో ఏఈవోలు విధులకు సరిగ్గా హాజరుకావడం లేదని, వీరి మూలంగా రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. స్థానికంగా రైతులకు అందుబాటులో ఉంటూ పంటలను ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ఎంపీపీ మల్లికార్జున్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీశ్ అగ్రంపహాడ్ జాతర పనుల్లో ఇష్టారాజ్యంగా పనులను చేయిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణాలు నాసిరకంగా జరుగుతున్నాయని ఎంపీపీ మల్లికార్జున్, జడ్పీటీసీ సభ్యులు సంజీవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జయప్రద మండిపడ్డారు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని కార్యకర్తలు స్వాహా చేస్తున్నా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పట్టించుకోవడం లేదని, వీరి పాత్ర కూడా ఉన్నట్లు సర్పంచులు సరోజన, శారద, ఎంపీటీసీ సభ్యులు బొందమ్మ, విజయ, సుదర్శన్‌గౌడ్ అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు స్త్రీనిధి, బ్యాంక్ రుణాలను మంజూరు చేసే క్రమంలో సీఏలు చేతివాతం ప్రదర్శిస్తున్నారని ఆత్మకూరు, దామెర ఐకేపీ ఏపీఎంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపైన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని, సభకు హాజరుకాని ఎక్సైజ్ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని ఎంపీపీని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్మదా, ఎంపీపీ మల్లికార్జున్, జడ్పీటీసీ సభ్యులు సంజీవరెడ్డి, సర్పంచి, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌గా లక్ష్మీపురం

లక్ష్మీపురం(పరకాల రూరల్), న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వంద శాతం పూర్తి చేసుకున్న పరకాల మండలం లక్ష్మీపురం గ్రామాన్ని ఓడీఎఫ్‌గా గురువారం ప్రకటించారు. ఈ మేరకు గ్రామంలో సర్పంచి అశోక్ అధికారుల సమక్షంలో ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించారు. గ్రామంలో మొత్తం 380 ఇళ్లు ఉండగా ఎస్‌బీఏ కింద 274 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించారు. మంజూరైన లబ్ధిదారులంతా మరుగుదొడ్లను నిర్మించుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు పాటుపడటంతో ఓడీఎఫ్ గ్రామంగా ఎంపికైంది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ నరసింహారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ కృపాకర్, ఈజీఎస్ ఏపీవో సునీత తదితరులు పాల్గొన్నారు. ఇంతకుముందు పరకాల మండలంలో ఓడీఎఫ్‌గా 12 గ్రామాలను ప్రకటించగా దీంతో ఆ సంఖ్య 13కు చేరింది.

గ్రామీణ మహిళలకు సర్వోదయ సంస్థ చేయూత

మనుగొండ(గీసుకొండ), న్యూస్‌టుడే: గ్రామీణ మహిళల ఆరుణాలను ఆర్థికాభివృద్ధికి సర్వోదయ సంస్థ ఎంతో కృషి చేస్తోందని ఆ సంస్థ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ తెలిపారు. గీసుకొండ మండలం మనుగొండలో సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో బెంగుళూరుకు చెందిన రంగ్‌దే సంస్థ ఆర్థిక సహాకారంతో 20 మందికి ఒక్కొక్కరికి రూ. 35 వేలు చొప్పున గురువారం ఆయన రుణాలను పంపిణీ చేశారు. గీసుకొండ, ఆత్మకూరు మండలాల్లో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిచరణ్, ఎంపీపీ కళావతి, సర్పంచి మురళి, ఎంపీటీసీ సభ్యుడు రవీందర్, నెక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, తెరాస మండలాధ్యక్షుడు పోలీసు ధర్మారావు, రాజయ్య, అక్తర్, రవీందర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు చెక్కును అందజేస్తున్న దామోదర్

స్వచ్ఛ సర్వేక్షణ్ రాష్ట్ర బృందం పర్యటన

పరకాల, న్యూస్‌టుడే: పరకాల పట్టణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్యం వంటి వాటి అమలును పరిశీలించడానికి గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. శుక్రవారం కూడా ఆ సభ్యుల పర్యటన కొనసాగనుంది. బృంద సభ్యులు సునీల్, భరత్‌కుమార్‌లు కార్యాలయానికి చేరుకుని కమిషనర్ జోనా, ఇతర ఉద్యోగులతో మాట్లాడారు. పారిశుద్ధ్యం, స్వచ్ఛతపై జరుగుతున్న పనులపై ఓ నివేదిక తయారుచేశారు. శుక్రవారం కూడా ఆ బృంద సభ్యులు పర్యటిస్తారని కమిషనర్ జోనా తెలిపారు.

ఎన్ఎస్‌యూఐని బలోపేతం చేయాలి

పరకాల, న్యూస్‌టుడే: ఎన్ఎస్‌యూఐని బలోపేతం చేయాలని రాష్ట్ర ఇన్‌ఛార్జిలు మధుసూదన్, నగేష్ కరియప్పలు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పరకాలలో జిల్లా కో-ఆర్డినేటర్ అభినయ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు బ్లడ్ డోనర్ మెంబర్‌షిప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్, కేయూ అధ్యక్షుడు మధు, భానుప్రసాద్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత కవర్ల వినియోగంపై దాడులు

పరకాల, న్యూస్‌టుడే: నిషేధిత పాలిథిన్ కవర్ల వినియోగంపై పరకాల పట్టణంలోని పలు దుకాణాలపై గురువారం నగర పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది దాడులు నిర్వహించారు. పలు కిరాణం, బేకరిల్లో సోదాలుచేసి 40 మైక్రాన్ కంటే తక్కువ మందం కలిగిన కవర్లను స్వాధీనం చేసుకుని దగ్ధం చేశారు. నిషేధిత కవర్లను వాడొద్దని, అమ్మినా, వినియోగించినా చట్టపరంగా చర్యలు తప్పవని ఉద్యోగులు హెచ్చరించారు. అనంతరం నిషేధిత పాలిథిన్ కవర్ల గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, PAINTS, HOMEO
BABY CARE CENTERS, IRON & CEMENT, EYE CARE, COOKING ... MESS ... OLOGY ... DELIVERY, HOME APPLIANCES, THANKS GIVING, LOST & FOUND
GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసి. రోజు మంచి ఆదాయం. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

BEAUTY CARE

BEAUTY PARLOUR

HNK, నయీంనగర్ ఫిగరిన్ బ్యూటీపార్లర్‌లో Job చేయుటకు బ్యూటీషియన్ కావలెను. సంప్ర: 9866767852.

EDUCATION

అడ్మిషన్లు ప్రారంభం పరిమిత సీట్లు మాత్రమే యాదాద్రి జిల్లా ఆత్మకూర్ జూనియర్ కళాశాల ఆత్మకూర్‌లో ప్రభుత్వ గుర్తింపుచే వృత్తి విద్యాకోర్సులు 1. ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, 2. హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్. అర్హత: SSC, స్త్రీ/పు. 9 నెలల కోర్సులు. 99858 58864, 99894 99978.

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MSW, MCA, MBA, J.M.C., I.T BLISC, MLISC. Cell: 9030577221, 9392919190.

JOB TRAINING

Solar Power Jobs-on Job Training with Employment ITI/Diploma/B.Tech. All Streams Eligible. ✆ 99593 89401, 92462 76674.

PERSONAL INT. COURSES

TAILORING

బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45 సం॥ లోపు మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ సంప్ర॥ 8297263586, 7981498911.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

PLOT FOR SALE

వరంగల్ హైవే ఫేసింగ్ LP.No: 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు సంప్ర॥ 7702113618.

గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో Kuda అప్రువల్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్ & బ్యాంక్ సౌకర్యం కలదు. సంప్ర: K.M.Reddy. 8897731314.

గ్రేటర్ Wgl మున్సిపల్ పరిధిలో 'కుడా' అప్రువుడ్ లేఔట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్డు ఆనుకొని అన్ని అభివృద్ధులతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్‌లోన్ సౌకర్యం. శంకర్ Ph: 7075542277.

సమత వెంచర్, Wgl CKM కాలేజ్ నుండి 3 కి.మీ. దూరంలో సర్దార్‌పేట్ స్కూల్ ప్రక్కన 200, 400 గజాల పక్కా రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర॥ 9399913107, 9393788605.

TO-LET

To Let ఫ్యామిలీస్, 2 BHK & ఆఫీస్‌లకు అనుకూలం. 2 పోర్షన్స్, కార్ పార్కింగ్, భద్రకాళి ఫర్నీచర్స్ దగ్గర, ములుగు రోడ్, HNK - 7093031174, 9705035565.

SITUATIONS VACANT

Wanted Experienced (Seeds) Candidates to Market Seeds in Telangana Central & North Dists. Ph: 9398881713. Apply Mail ID: gkindianhynas@gmail.com

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Warangal, Karimnagar, Hyd. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpin-fratech@yahoo.in.

Required Sales Managers in Bajaj Allianz Life Insurance 2 years Experience in Marketing, Qualification- Degree, Attractive Salary, Branch Managers 9703388991.

Navya Sadguru Chit Funds Wanted in Collection Boys, Qly: Min. 10th class, Experience Candidates 1st preference. Interview TM:10 AM-1 PM, 4 PM-6 PM, Add: Ramnagar, HNK, ABK Mall. Ph: 9949292865, 0870-2540440.

Wanted Office Boy to work in Auth. IT. Service Centre. Cont: ASK Informatics - 9246895022, 0870-2450645.

Required Female Receptionist, Fluence in English. MHM Review Overseas Educational Institute, Mayuri Mall, HNK, Ph: 9010845887.

శ్రీ గాయత్రి (ఎంపోరియం) బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ కావలెను. Add: సుమంగళి ఫంక్షన్‌హాల్. Ph: 9177301246.

Sanvee RR Infra, రియల్ ఎస్టేట్ కంపెనీలో టెలికాలర్స్ / మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్. హంటర్‌రోడ్‌లో మా ఆఫీస్. 9010230303.

HNK బాలసముద్రంలోని సారీ మందిర్ నందు పనిచేయుటకు Sales Girls కావలెను. Work Time 10.30 Am to 9.00 Pm సం॥ 9966899992.

MEDPLUS GHANPUR MEDICAL SHOPలో PHAR-MACISTగా పనిచేయుటకు B-PHARMACY/ D/PHAR-MACY చదివి PCI Certificate కల్గిన అభ్యర్థులు కావలెను సంప్ర 8498095528/ 08463935301

Medzone Pharmacy Branch నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Pharmasist కావలెను. Attractive Salary, తొర్రూరు, 8555094253.

యోగ, ఫిట్‌నెస్ సెంటర్‌లో పనిచేయుటకు ట్రైనర్స్ అనుభవము ఉన్నవారు వెంటనే కావలెను. సంప్ర: Cell: 8074850761, HNK.

శ్రీ వెంకటేశ్వర అసోసియేట్స్‌లో పని చేయుటకు లేడి టెలికాలర్స్-4, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-5 Male కావలెను. ఉ॥ 9 AM to 1 PM, సం॥ 8367694434, 0870-2544222.

GNM / B.Sc. నర్సింగ్ స్టాఫ్ మరియు ఆయాలు, వార్డ్ బాయ్స్ కావలెను. Cont: 8919641803, 9059543101.

హంటర్ రోడ్డు ట్రాక్టర్ షోరూంలో పని చేయుటకు Lady కంప్యూటర్ ఆపరేటర్ with అడ్మినిస్ట్రేటివ్ [Exp] కావలెను. మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ జనగాం, నర్సంపేట, ములుగు, పరకాల నందు కావలెను. Kubota ట్రాక్టర్స్, WGL, Ph: 7997991536.

మహ-బాద్ పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ స్త్రీ-3, టెలికాలర్స్ స్త్రీ-3, PRO's (పు)-6, మార్కెటింగ్ (పు)-10, జీతం: 15,000-20,000/-లు, Qly: ఇంటర్, డిగ్రీ, Cell: 9154712594.

HNK, నక్కలగుట్ట, హౌజింగ్ బోర్డు కాలనీలో కేబుల్ (డిష్)లో పనిచేయుటకు యువకుడు కావలెను. సంప్రదించండి. సెల్: 9966999902.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferred popcorn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్‌ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. Ph: 7799893899.

FACULTY / TEACHERS

Wanted Teachers To Teach 6th-10th Classes All Subjects Teachers (E/M). (Vi) Mallampally, (M) Mulugu, Jayashankar Dist. Cell No: 9849118300, 7993759116, 9704862628.

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

రామేశ్వరం, కన్యాకుమారి, మధురై, పళణి, 9 రో॥వ॥భో॥ 6300/- 3-1 & 22-1 ★ కాశి, గయ, ప్రయాగ, నైమిషారణ్యం, అయోధ్య వ॥భో॥ 6600/- 9 రో॥ 5-3 (నేపాల్ అదనం) సత్యసాయి టూరిజం 9618933189.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ఆత్మవిశ్వాసమే ఆలంబన కావాలి

జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: అంధులు ఆత్మస్థైర్యంతో ఉంటే దేనినైనా సాధించవచ్చని స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి.రాములు అన్నారు. అంధుల లిపి సృష్టికర్త లూయి బ్రెయిల్ జయంతిని గురువారం వరంగల్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్, అర్బన్, రూరల్ విభాగాలు అంధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం సంయుక్తంగా నిర్వహించారు. కేక్ కోసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. అంధులు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. వారికి వైకల్యం అడ్డురాదన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంధులకు చేయూతనివ్వాల్సిన అవసరముందన్నారు. వారిలో ఉన్న ప్రతిభను గుర్తించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంధులు ఒకే వేదికపై కలవడంతో ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. అంతకుముందు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వం అధికారులు శైలజకుమారి, స్వర్ణలత, రమణ, సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ కె.అనితారెడ్డి, అంధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు నగేశ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్రెయిల్ లిపి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



కేకు కోస్తున్న ఐసీడీఎస్ ఆర్‌జేడీ రాములు, పీడీ శైలజ, ఇతర అధికారులు



ఒకరినొకరు పలకరించుకుంటూ..

'మేడారంపై పార్లమెంటులో మాట్లాడడం అదృష్టం'


వరంగల్, న్యూస్‌టుడే: కాకతీయుల కాలం నుంచి తెలంగాణలో ఘనంగా నిర్వహించే మేడారం సమ్మక-సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలంటూ పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉందని మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ... గిరిజనుల హక్కుల కోసం త్యాగం చేసిన సమ్మక్క-సారలమ్మలకు గుర్తింపుగా ప్రకృతి పూజారులైన ఆదివాసీ మిత్రులు రెండేళ్లకోసారి నిర్వహించే ఈ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖకు, అధికారులకు వివరించామన్నారు. ఇప్పటి వరకు ఈ జాతరపై పార్లమెంట్‌లో ప్రస్తావించిన సందర్భాలు లేవన్నారు. ఇంత భాగ్యం అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రైలు పట్టాలు దాటిన 15 మందిపై కేసులు

కాజీపేట న్యూస్‌టుడే: కాజీపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో అనుమతి లేని చోట రైలు పట్టాలు దాటినందుకు గురువారం రైల్వే రక్షక దళం 15 మందిపై కేసులు నమోదు చేసింది. వీరిని రైల్వే కోర్టులో ప్రవేశపెట్టారు. ఎక్కువ మంది రైల్వేస్టేషన్‌లో ఒక ప్లాటుఫారం మీద నుంచి మరో ప్లాటుఫారం మీదకు వెళ్లేందుకు పట్టాలు దాటిన వారే ఉన్నారు. కేసులు నమోదైన వారిలో ఎక్కువగా వీరే ఉన్నారని ఆర్పీ బలగాలు తెలిపాయి. ఇందులో ఇద్దరు తినుబండారాలు అమ్మే హాకర్స్ కూడా ఉన్నారని వివరించారు.

రెండో దశలో ఉత్పత్తి పునఃప్రారంభం

చెల్పూరు(గణపురం), న్యూస్‌టుడే: కేటీపీపీలో మూడు రోజుల క్రితం సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రెండోదశలో ఉత్పత్తి గురువారం సాయంత్రం పునఃప్రారంభమైనట్లు సీఈ మంగేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం నుంచి పూర్తిస్థాయి 600 మెగావాట్ల విద్యుత్తు వస్తుందని చెప్పారు. మొదటిదశ 500 మెగావాట్ల కేంద్రం వార్షిక మరమ్మతుల్లో భాగంగా బాయిలర్‌కు జరిపిన హైడ్రాలిక్ పరీక్షలు విజయవంతం అయ్యాయని, కేవలం 26 రోజుల్లో ఇంజినీర్లు దీనికి ఓవర్‌హాల్ పూర్తి చేశారన్నారు. ఆ పనులను పర్యవేక్షించడానికి థర్మల్ డైరెక్టర్ సచ్చిదానంద వచ్చారని, ఆయన పర్యవేక్షణలో పనులు జరుగుతున్నట్లు సీఈ పేర్కొన్నారు. మొదటిదశ శుక్రవారం సాయంత్రానికి ప్రారంభం అవుతుందని చెప్పారు.



పనులు పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ సచ్చిదానంద

కేయూ క్రికెట్ పురుషుల జట్టు ప్రకటన

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: ఇంటర్ జోనల్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల క్రికెట్ పోటీల్లో పాల్గొనే కేయూ జట్టును గురువారం కేయూ క్రీడామండలి కార్యదర్శి డాక్టర్ గాదెపాణి ప్రకటించారు. జట్టు సభ్యులను సాయంత్రం ఆయన తన ఛాంబర్‌లో అభినందించారు. ఈనెల 12వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరుగుతాయని వివరించారు. హన్మకొండలోని వాగ్దేవీ డిగ్రీ కళాశాల వ్యాయామ సంచాలకుడు మహ్మద్ అఫ్జల్ జట్టు కోచ్‌కమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. జట్టు వివరాలను వెల్లడించారు.



జట్టుతో పాణి, అఫ్జల్

★ పి.దీపక్, ఎం.నవరసన్, బి.సురేష్ (వాగ్దేవి డిగ్రీ కళాశాల, హన్మకొండ), పి.ఆదిత్యసాయికుమార్, కె.యుగేందర్ (మాస్టార్జీ డిగ్రీ, పీజీ కళాశాల, హన్మకొండ), కె.ప్రశాంత్, ఎం.చైతన్య (కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, వరంగల్), ఎస్.వివేక్, ఎంజి.సమద్ (ప్రభుత్వ ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఖమ్మం), కె.విజయ్, ఎస్‌కె.అక్బర్ (కేయూ వ్యాయామ కళాశాల, ఖమ్మం), ఎంఏ.మీర్జా (సీఐటీఎస్, హన్మకొండ), ఎంఏ.ఫర్దీన్ (కిట్స్ వరంగల్), బి.సతీష్‌చంద్ర (కేయూ క్యాంపస్ వ్యాయామ కళాశాల, వరంగల్), బి.శ్రవణ్ (కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల, ఖమ్మం), ఎస్.ప్రణయ్ (పుల్జీబాబా డిగ్రీ కళాశాల ఉట్నూరు)లు జట్టులో ఉన్నారు.

వాగ్దేవి కళాశాలలో విద్యార్థుల ఆందోళన



ప్రిన్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

బొల్లికుంట (సంగెం), న్యూస్‌టుడే: బొల్లికుంట లోని వాగ్దేవి ఇంజినీరింగ్ విద్యా సంస్థల్లోని ఎంబీఏ కళాశాలలో ఎంబీఏ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గురువారం జరిగే సెమిస్టర్ పరీక్షలు రాయడానికి హాల్‌టికెట్లు రాలేదు. దీంతో విద్యార్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు. హాల్‌టికెట్లు ఎందుకు రాలేదో తెలుసుకునేందుకు విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద రావు వివరణ కోరగా కళాశాలకు రాని విద్యార్థులకు మాత్రమే రాలేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. కొంత మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు వచ్చినా కొన్ని సబ్జెక్టులు మాత్రమే రాయడానికి అనుమతిచ్చినట్లు హాల్ టికెట్లు ముద్రించబడి ఉందని విద్యార్థులు తెలియజేయడంతో ఇందుకు సంబంధించి మా వద్ద సమాచారం లేదని జేఎన్‌టీయూహెచ్ అధికారులను అడగాలని చెప్పినట్లు విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు జేఎన్‌టీయూ అధికారులను సంప్రదించగా కళాశాల యాజమాన్యం పంపించిన అటెండెన్స్ అనుగుణంగానే హాల్‌టికెట్లు అందించామని కళాశాల యామాన్యం ద్వారా ఫిర్యాదు అందితే పరిశీలిస్తామని తెలిపినట్లు విద్యార్థులు తెలిపారు. బయోమెట్రిక్ యంత్రాల సాంకేతిక లోపం, జేఎన్‌టీయూహెచ్ అధికారుల సమన్వయ లోపం కారణంగా పరీక్షలు రాసే అవకాశం కోల్పోయామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం, జేఎన్‌టీయూహెచ్ అధికారులు స్పందించి విద్యా సంవత్సరం కోల్పోకుండా తమకు న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' కళాశాల పాలనాధికారి సత్యపాల్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా చరవాణిలో అందుబాటులోకి రాలేదు.

పల్లెప్రగతి పేరుతో రాజకీయ యాత్ర



మాట్లాడుతున్న శ్రీనివాస్

నర్సంపేట, న్యూస్‌టుడే: పల్లె ప్రగతి పేరుతో తెరాస నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామాల్లో రాజకీయ యాత్ర చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాడని ఐకాస రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు అంబటి శ్రీనివాస్ ఆరోపించారు. నర్సంపేట అతిథిగృహంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పల్లె ప్రగతి పేరుతో ఓట్ల కోసం గ్రామాల్లో తిరుగుతూ కొత్త వాగ్దానాలు చేస్తూ ప్రజలను వంచిస్తున్నాడని విమర్శించారు. బీసీ జనరల్ కేటగిరీకి రిజర్వు అయిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పదవికి తెరాస ప్రభుత్వం నాలుగేళ్లయినా ఇంత వరకు ఎవరినీ నియమించలేదంటే అధికార పార్టీ నాయకులకు బీసీల, రైతుల సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పట్టణాల్లో, గ్రామాల్లో ప్లాస్టిక్ వస్తువుల, కవర్ల వినియోగాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జీవో తీసుకొచ్చిందన్నారు. పల్లెప్రగతి కార్యక్రమం పేరుతో నియోజకవర్గంలో నర్సంపేట పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా పెద్దఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం జీవోను అపహాస్యం చేస్తున్నారన్నారు. రెండు విడతలుగా జరిపిన పల్లె ప్రగతి యాత్రలో భాగంగా గ్రామంలో ప్రగతి పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. సమావేశంలో ఐకాస నాయకులు బి.రవీందర్, జావిద్, కమల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఎక్కి యువకుడి నిరసన



టవర్ ఎక్కిన నిరసన తెలుపుతున్న దృశ్యం (అంతర చిత్రంలో శివ)

నెక్కొండ, న్యూస్‌టుడే: పార్టీ నుంచి సస్పెండ్ చేసినందుకు తెరాస విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు బండి శివ గురువారం మండల కేంద్రంలోని సెల్ టవర్ ఎక్కాడు. తనను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది సేపటికి జడ్పీటీసీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ నబీ న్యాయం జరిగేలా చూస్తానని చెప్పడంతో కిందికి దిగాడు. అనంతరం శివ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నానని, తెరాస ప్రభుత్వం ఏర్పడిన అనంతరం టీఆర్‌ఎస్వీ విభాగం నాయకుడిగా పనిచేస్తున్నానని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గోడ పత్రికల్లో నెక్కొండ ఎంపీపీ చిత్రం లేకపోవడంతో సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఇటీవల కాలంలో శివ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తున్నాడని, క్రమశిక్షణలో భాగంగా సస్పెండ్ చేశామని తెరాస మండల అధ్యక్షుడు గుంటుక సోమయ్య తెలిపారు. టవర్ దిగిన అనంతరం స్థానిక ఎస్సై నవీన్‌కుమార్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన శివకు కౌన్సెలింగ్ చేశారు.

కూలీల వేతనాలు విడుదల

14 మండలాలకు రూ. 6.33 కోట్లు

పరకాల, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఈజీఎస్) కింద గ్రామీణ జిల్లాలోని కూలీల వేతనాలు విడుదలయ్యాయి. పనులు చేసిన కూలీలు ఆ వేతనాల కోసం ఐదు నెలల నుంచి ఎదురుచూస్తున్నారు. ఈజీఎస్ ద్వారా జూన్ నుంచి అక్టోబరు వరకు జిల్లాలోని 14 మండలాల్లో పనులు జరిగాయి. ఐదు నెలల్లో గ్రామాల్లో పూడికతీత, కాల్వల తవ్వకం వంటి పనులు చేశారు. ఆ పనులు చేసిన 48,685 మంది కూలీలకు వేతనాలు అందాల్సి ఉంది. వేతనాల విడుదలలో జాప్యమవ్వగా కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు బుధవారం కూలీల వేతనాలు విడుదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 6.33 కోట్లను విడుదల చేయగా ఇందులో పరకాల మండలానికే 1.13 కోట్లు మంజూరయ్యాయి. ఒకటి రెండు రోజుల్లో ఆ వేతనాలను కూలీలు విడిపించుకోవచ్చు. ఐదు నెలలకు సంబంధించిన కూలీల వేతనాలు మంజూరయ్యాయని డీఆర్‌డీవో పీడీ శేఖర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



పిల్లలతో మాట్లాడుతున్న సంతోష్

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేట పట్టణంలోని మాతృభూమి ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన సంజీవని అనాథ పిల్లల ఆశ్రమాన్ని ట్రైనీ కలెక్టర్ సంతోష్ గురువారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమాన్ని ఆవరణను పరిశీలించి ఆశ్రమంలోని అన్ని గదులను కలియ తిరిగి పరిసరాలు పరిశీలించారు. బాలికలకు, బాలురకు వేర్వేరుగా ఉన్న గదులను పరిశీలించారు. భోజనశాల, వంట గదిని, సమావేశపు హాలులోకి వెళ్లి చూశారు. అనాథ పిల్లలకు మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయో కూడా అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన ప్రకారం అక్కడికి వెళ్లి చూసి నిర్ధరించుకున్నారు. ఆశ్రమంలోని పిల్లలతో కొద్ది సేపు మాట్లాడి ఏమైనా సమస్యలున్నాయా రోజూ ఎలాంటి భోజనం పెడుతున్నారు మెనూ ఏ విధంగా అమలు చేస్తున్నారో పరిశీలించారు. పిల్లలు చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందిన ఆయన జేజే యాక్టు ప్రకారం ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారో లేదో అనే అనుమానంతో ఆశ్రమంలోని రికార్డులను పరిశీలించి నిర్ధరించుకున్నారు.

మందకృష్ణ మాదిగను బేషరతుగా విడుదల చేయాలి



రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నర్సంపేట, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ నాయకుడిని ప్రభుత్వం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అతడిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కె.ప్రణయ్‌దీప్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆసంఘం నాయకులు, కార్యకర్తలు పలువురు నల్లజెండాలు చేతబూని నినాదాలు చేస్తూ నర్సంపేట బస్టాండ్ ప్రధాన ద్వారం వద్ద రహదారికి అడ్డంగా బైఠాయించి రాస్తారోకో చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేసి రాస్తారోకోను విరమింప చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులను నివారించారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి



ప్రసంగిస్తున్న సుదర్శన్‌రెడ్డి

పెద్దకొర్పోలు(నెక్కొండ), న్యూస్‌టుడే: గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో వెనుకబడిన తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి తెరాస ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం పల్లెప్రగతి రెండో విడతలో భాగంగా మండలంలోని పెద్దకొర్పోలు, చిన్నకొర్పోలు, నాగారం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెద్దకొర్పోలులో ప్రారంభించిన యాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. పెద్దకొర్పోలు, చిన్నకొర్పోలు గ్రామాల మధ్య వట్టెవాగుపై వంతెన నిర్మాణానికి కృషిచేస్తానని, గ్రామాభివృద్ధికి రూ.40 లక్షలు వెచ్చించనున్నట్లు తెలిపారు. అనంతరం నాగారం గ్రామంలో పర్యటించారు. ఇక్కడ ప్రజలతో మమేకమై గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మహిళల కోసం కమ్యునిటీ భవనాన్ని నిర్మిస్తానని హామీఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. పల్లెప్రగతి యాత్రలో ఆయన వెంట ఎంపీపీ అజయ్‌కుమార్, జడ్పీటీసీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్‌నబీ, నుస్రత్ తన్వీర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంటుక సోమయ్య, రెడ్లవాడ సొసైటీ ఛైర్మన్ చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యురాలు శాంతమ్మ, సర్పంచులు పద్మ, భిక్షం రాము, భిక్షపతి, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై ఎంపీడీవో విచారణ

మనుబోతులగడ్డ(ఖానాపురం), న్యూస్‌టుడే: గతేడాది అక్టోబరులో ఎస్టీ రుణాల కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులంతా అర్హులు కాదని, రాజకీయ నేతల అండదండలతో ఎంపికచేశారని గ్రామస్థులు అప్పటి పాలనాధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా గిరిజన సంక్షేమాధికారి (డీటీడబ్ల్యూఓ) నిర్మల బుధవారం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం గ్రామసభలో ఆరుగురిని ఎంపిక చేశారు. వీరిపై ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణ చేశారు. గతంలో ఎంపికచేసిన జాబితాను తొలగించిన మంగమ్మ, లక్ష్మి, రాజమ్మ, కిష్టు, అనిల్‌లను అందరి సమక్షంలో ఎంపిక చేశారు. గతంలో తెరాస, కాంగ్రెస్ నేతల పైరవీలతో ఎంపికైన వారిని కాదని అర్హులను ఎంపికచేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో 6 యూనిట్లకు ఐదుగురినే ఎంపిక చేయడం గమనార్హం. విచారణలో ఎంపీడీఓ శంకరి, తండావాసులు, యువకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీపై వర్మీ కంపోస్టు యూనిట్లు

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : ఉద్యాన పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడేందుకు ప్రభుత్వం రాయితీపై వర్మీకంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తోంది. ప్రధానంగా ఆకు కూరలు, పండ్లు, కూరగాయల పంటలలో రసాయనాల వాడకం పెరిగి మందుల అవశేషాలు కనిపిస్తున్నాయి. వాటిని తినేవారు అనారోగ్య పాలవుతున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగులో కంపోస్టు ఎరువుల వాడకాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముందుగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన రైతులకు రాయితీపై వర్మీకంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల ఉద్యానశాఖ అధికారి సునీత తెలిపారు. గురువారం రాయితీ వివరాలను ఆమె వెల్లడించారు. అర్బన్ జిల్లాకు 300 వర్మీకంపోస్టు యూనిట్లు, వరంగల్ రూరల్ జిల్లాకు 150 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ యూనిట్లకు రూ.20 లక్షల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఒక్క యూనిట్‌కు పూర్తి ధర రూ.9 వేలు కాగా ఇందులో 50 శాతం రాయితీ అంటే రూ.4,500లు రైతు వాటా కింద చెల్లిస్తే మిగతా 50 శాతం ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. వర్మీకంపోస్టు యూనిట్లు కావల్సిన రైతులు ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం నకల్ పత్రాలపాటు రూ.4,500ల డీడీని జత చేసి ఇవ్వాలని సునీత తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

వెలుగులోకి వస్తున్న యువ రచయితలు




సాహితీవనంలో అక్షర సేద్యం

పాలకుర్తి, న్యూస్‌టుడే

కవులు, కళాకారులు, పోరాటయోధులకు పుట్టినిల్లు పాలకుర్తి. ఈ గడ్డకు తరతరాల చరిత్ర ఉంది. బమ్మెర పోతన, పాల్కుర్కి సోమనాథుడు వంటి ఎందరో మహానుభావులు నడిచిన నేల ఇది. చాకలి ఐలమ్మ పోరాట పటిమ, అంపశయ్య నవీన్, వీరమల్లు సోమదేవరాజు, చుక్కా రామయ్య లాంటి రచయితలు తమ రచనలతో ఈ ప్రాంతానికి కీర్తిని తీసుకొచ్చారు. రెండోతరం కవులు శంకరమంచి శ్యాంప్రసాద్, రాపాక సత్యనారాయణ, ప్రభంజన్‌యాదవ్, చక్రవర్తుల రాఘవాచార్యులు, పెనుగొండ బసవేశ్వర్ తమ మేధస్సుకు పదును పెట్టారు. ప్రస్తుతం మూడో తరం యువకులు వీరి బాటలోనే పయనిస్తున్నారు. మూడు పదుల వయస్సులోనే పలు పుస్తకాలు రచించి పాలకుర్తి గడ్డ ప్రతిష్ఠను ఇనుమడింపజేస్తున్నారు. తమ రచనలతో సాహితీరంగంతో రాణిస్తున్న వర్ధమాన రచయితలపై స్ఫూర్తిదాయక కథనమిది.

జిలుకర శ్రీనివాస్





పాలకుర్తి మండలం మల్లంపల్లికి చెందిన చిలుకమ్మ, చిన్నవెంకటయ్య దంపతులు జిలుకర శ్రీనివాస్ తల్లిదండ్రులు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పూర్తి చేశారు. చిన్ననాటి నుంచే చదువులో ముందుండే శ్రీనివాస్ ఇప్పటి వరకు నాలుగు పుస్తకాలు, 10 వ్యాసాలు రచించారు. కలల గొలుసు, గవాయి, పొతం, తత్వం తదితర రచనలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. గవాయి పుస్తకాన్ని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ మేధావులు 2015లో ఇతర భాషల్లోకి అనువదించారు. 2004లో సోమనాథ కళాపీఠం ప్రతిభా పురస్కారం, 2016లో ప్రముఖ కవి శంబుక పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ప్రస్తుతం బహుజన రచయితల సంఘం జాతీయ సమన్వయకర్తగా ఉన్న ఆయన పలు సామాజిక ఉద్యమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు. శ్రీనివాస్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నేటి యువకులు ఎక్కువగా చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేటి కవులు అనుభవాలను మాత్రమే రాస్తున్నారని, ఇది మాని సామాజికాంశాలపై రచనలు చేయాలన్నారు

ఆరూరి సుధాకర్



పాలకుర్తి మండలం విస్నూరు గ్రామం ఆరూరి సుధాకర్ స్వస్థలం. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఈయన చిన్నతనం నుంచే సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. నాటకాలు, రచనలపై ఆసక్తి కనబరిచేవారు. 'రంగస్థల కళలు' అనే అంశంపై పీహెచ్‌డీ చేసిన సుధాకర్ పడమటి గాలి(నాటక ప్రదర్శన), 'ప్రాచీన ఆధునిక నాటక సిద్ధాంతాలు', 'జ్ఞానవేద' అనే పుస్తకాలను రాశారు. పలు సన్మానాలు అందుకున్న ఆయన రెండు సినిమాల్లోనూ నటించారు. 2012లో ప్రతిష్ఠాత్మక 'సోమనాథ కళాపీఠం పురస్కారం' పురస్కారం పొందారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నేటి రచనలు రానున్న తరాలకు మార్గనిర్దేశం చేసేలా ఉండాలన్నారు.

మామిండ్ల రమేశ్‌రాజా



ఈయన స్వస్థలం పాలకుర్తి. ఉద్యమ కుటుంబంలో పుట్టిన ఈయన 'వికసించని మందారాలు', 'విప్లవమూర్తి ఐలమ్మ జీవితచరిత్ర', 'సామాజిక కిరణాలు' అనే పుస్తకాలు రాశారు. ఈయన రచనల్లో కమ్యూనిస్టు భావాలు వ్యక్తమవుతాయి. సోమనాథ కళాపీఠం, స్థానికుల నుంచి సన్మానాలు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పత్రికారంగంలో బిజీగా ఉండటం వల్ల కొన్ని రచనలను పూర్తి చేయలేకపోతున్నానన్నారు.


అన్నవజ్జుల మల్లికార్జునశర్మ




జానపద విజ్ఞానంలో డాక్టరేట్ పొందిన మల్లికార్జునశర్మ స్వస్థలం పాలకుర్తి మండలం దర్దేపల్లి. ఈయన తల్లిదండ్రులు అన్నపూర్ణ, కోదండరామశర్మ. ఈయన మూడు పుస్తకాలు, పలు సంపుటాలు రచించారు. 'మధ్యయుగ ఆంధ్రదేశ చరిత్రలో కోట సామంతరాజులు', 'విస్నూరు జానపద విజ్ఞాన అధ్యయనం', 'అమ్మాపురం పల్లెటూళ్ల పాటలు' ఈయన రచనలు. వాటిలో పల్లెటూళ్ల పాటలకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పటికీ గ్రామాల్లో ఆయన రాసిన పాటలు వినిపిస్తుంటాయి. వీటితో పాటు బంజారాల తీజ్ పండుగ, కోర్రాజుల పటం కథ, సంప్రదాయ కళారూపాలు తదితర రచనలు చేశారు. 2007లో విస్నూరు పరిసరాలు, రాచరికపాలన, దేశ్‌ముఖ్ దొరల అరాచకాలపై సంపూర్ణ అధ్యయనం చేసి పీహెచ్‌డీ పూర్తి చేశారు. సోమనాథ కళాపీఠం నుంచి స్మారక పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ఉత్తమ పరిశోధన గ్రంథం అవార్డును సొంతం చేసుకున్నారు. పలు సందర్భాల్లో మేధావులు ఆయనను సన్మానించారు. సామాజిక నేపథ్యంతో కూడిన అంశాలు రచయితలకు పేరు తీసుకొస్తాయని మల్లికార్జునశర్మ పేర్కొన్నారు.



జిలుకర వెంకన్న



పాలకుర్తి మండలం మల్లంపల్లి జిలుకర వెంకన్న స్వస్థలం. పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న ఆయన ఎంఏ, ఎంసీజే చదివారు. 2017లో ఈయన రాసిన బంజారా భీందర్యానాయక్ అనే పుస్తకం కేవలం నెల రోజుల్లో వెయ్యి కాపీల వరకు అమ్ముడైపోయింది. బంజార నేతల పోరాట స్ఫూర్తి, త్యాగాలు, వీర చరిత్రను ఆయన రచనలో పొందుపరిచారు. రెండు నెలల క్రితం ఈ పుస్తకాన్ని ప్రముఖ సమరయోధురాలు మల్లుస్వరాజ్యం, ప్రజాగాయని విమలక్క హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. పేద రైతు కుటుంబంలో జన్మించిన వెంకన్న చిన్నతనం నుంచే చదువులో ముందుండేవారు. ఒంగోలులో 2015లో జరిగిన కవి సమ్మేళనంలో ఆయనను ప్రముఖ కవి గరికపాటి నరసింహారావు సన్మానించారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర ఎంతో గొప్పదన్నారు. మల్లు స్వరాజ్యం, నల్ల నరసింహులుపై పుస్తకాలు రచిస్తున్నానన్నారు. అవి త్వరలోనే విడుదలవుతాయన్నారు.





ఎడారిలో పెరిగే ముళ్ల చెట్లు



జాజి పూల చెట్టు

ఆశ్చర్యం.. ఆహ్లాదం.. ఆరోగ్యం


క్రీస్తుజ్యోతి మందిరంలో ఆకట్టుకుంటున్న ఉద్యానవనం

ధర్మసాగర్, న్యూస్‌టుడే

దేవాలయాల్లో మానసిక ప్రశాంతత దొరుకుందంటారు. ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని క్రీస్తు జ్యోతి మందిరాన్ని ఓ సారి సందర్శిస్తే ఇది నిజమే అనిపిస్తుంది. ఈ మందిరం ఆవరణలో ఉన్న ఉద్యానవనం సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతుంది. ఒకటి, రెండు.. పదులు, వందలు కాదు విశాలమైన ఆవరణలో ఉన్న రెండు వేల మొక్కలు, చెట్లు మనస్సును దోచుకుంటాయి. ఈ వనానికో ప్రత్యేకత ఉంది. ఎక్కడా కనిపించని పలు రకాల జాతులకు చెందిన మొక్కలను తీసుకొచ్చి ఇక్కడ పెంచుతున్నారు. వీటిలో 200 వరకు ఔషధ మొక్కలు ఉన్నాయి. గతంలో కరుణాపురంలోని హోలీల్యాండ్ ప్రదేశంలో ఉన్న క్రీస్తుజ్యోతి మందిరాన్ని పదేళ్ల క్రితం ఇక్కడికి మార్చారు. వివిధ దేశాల నుంచి తెప్పించిన అరుదైన మొక్కలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటాయి. ఇక్కడున్న చెట్లలో ఇజ్రాయిల్‌కు చెందిన ఒలివా చెట్టు, అర్జెంటినాకు చెందిన సైకస్ చెట్టు, మలేషియాకు చెందిన పెన్సిల్ కాక్టస్, యుక, స్నేక్ ప్లాంట్స్ తదితర వేర్వేరు జాతులకు చెందిన మొక్కలు ఉన్నాయి.

మొక్కలతోనే ఆరోగ్యం: బ్రదర్స్ పాల్సన్‌రాజ్, జయప్రకాశ్

చెట్లు ఎన్ని ఉంటే అంత స్వచ్ఛమైన గాలి వస్తుంది. ఎంత స్వచ్ఛమైన గాలిని పీల్చితే మనిషి అంత ఆరోగ్యంగా ఉంటాడు. అందుకే ఇక్కడ అన్ని రకాల మొక్కలను పెంచుతున్నాం. వీటిలో గాలిని శుభ్రం చేసేవి, తక్కువ నీటిని తీసుకొని ఎక్కువ రోజులు జీవించేవి, పురుగులను ఆహారంగా తీసుకునే మొక్కలు సందర్శకులను ఆకర్షిస్తాయి. ఔషధాలకు సంబంధించిన అద్భుతమైన మొక్కలు, ఎడారి మొక్కలు ఉన్నాయి.



అర్జెంటీనా నుంచి తెప్పించిన సైకస్ చెట్టు



చర్చి ప్రధాన ద్వారం వద్ద స్వాగతం పలుకుతున్న మొక్కలు

స్లగ్గర్ పడితే పతకాల పంటే



సాఫ్ట్‌బాల్‌లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతున్న విద్యార్థులు

చిల్పూర్, న్యూస్‌టుడే

పేద కుటుంబాలకు చెందిన ఈ విద్యార్థులు సాఫ్ట్‌బాల్‌లో రాష్ట్రస్థాయిలో సత్తా చాటుతున్నారు. ప్రతిభా పాటవాలకు పేదరికం అడ్డు కాదని నిరూపిస్తున్నారు. ఒక వైపు చదువులో ప్రతిభ కనబర్చుతూనే మరో వైపు ఈ క్రీడలో నిత్యం సాధన చేస్తున్నారు జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్టలోని ఉన్నతపాఠశాల విద్యార్థులు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. లక్ష్మయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ రవిల ప్రోత్సాహంతో వీరు పలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. పలు పతకాలు, బహుమతులు, ప్రశంసలు అందుకుంటూ పాఠశాలకు కీర్తిని తీసుకొస్తున్నారు. ఈ క్రీడలో ఉపయోగించే బ్యాట్‌ను స్లగ్గర్ అంటారు.

ఎలకంటి రవళి



చిల్పూర్ మండలం కృష్ణాజీగూడేనికి చెందిన ఎలకంటి రవళి 9వ తరగతి చదువుతోంది. ఈమె తండ్రి శ్రీనివాస్ కులవృత్తి, తల్లి లలిత వ్యవసాయ కూలీగా పనులు చేస్తుంటారు. రవళి 7వ తరగతి నుంచే సాఫ్ట్‌బాల్ క్రీడపై మక్కువ పెంచుకుంది. గతేడాది డిసెంబరులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచింది. జనవరిలో దిల్లీలో జరిగిన జాతీయ స్థాయి (14 ఏళ్ల విభాగం) పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచింది. పోలీసు అధికారిణి కావడం తన లక్ష్యమని రవళి చెప్పింది.



సాఫ్ట్‌బాల్ సాధన చేస్తు న్న బాలికలు

కన్నబోయిన స్రవంతి



చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన కన్నెబోయిన స్రవంతి 10వ తరగతి చదువుతోంది. ఈమె తల్లిదండ్రులు రాజు, రజిత వ్యవసాయ కూలీలు. స్రవంతి 6వ తరగతి నుంచే సాఫ్ట్‌బాల్ క్రీడలో సాధన చేస్తోంది. నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచింది. గతేడాది నల్గొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రథమ స్థానం పొందింది. వ్యాయామ ఉపాధ్యాయురాలిని కావడమే తన లక్ష్యమని స్రవంతి వెల్లడించింది.



నిజామాబాద్‌లో రాష్ట్ర స్థాయి విజేతగా బహుమతి అందుకుంటూ...

పోలు చైతన్య



చిల్పూర్ మండలం కృష్ణాజీగూడేనికి చెందిన పోలు చైతన్య 10వ తరగతి చదువుతోంది. ఈమె తల్లిదండ్రులు రాజు, కవిత వ్యవసాయ కూలీలు. చైతన్య 8వ తరగతి చదువుతున్నప్పటి నుంచే సాఫ్ట్‌బాల్‌పై ఆసక్తి కనబరిచేది. వీటితో పాటు ఖోఖో, షాట్‌పుట్, లాంగ్‌జంప్, కబడ్డీ క్రీడల్లో నైపుణ్యం సంపాదించింది. వర్ధన్నపేటలో గతేడాది నవంబర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచింది. 17 ఏళ్లలోపు బాలికల విభాగంలో నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం పొందింది. తన తోటి విద్యార్థినులు ఆడుతుండడాన్ని చూసి తాను కూడా ఈ ఆటపై మక్కువ పెంచుకున్నానని, భవిష్యత్తులో పోలీసు అధికారిణి కావడమే తన కోరిక అని పేర్కొంది.

జీడి రాకేశ్



చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన జీడి రాకేశ్ 9వ తరగతి చదువుతున్నాడు. ఈయన తండ్రి ఎల్లస్వామి తాపీమేస్త్రిగా పని చేస్తుండగా తల్లి సూరమ్మ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పని చేస్తోంది. 6వ తరగతి చదువుతున్నప్పటి నుంచే రాకేశ్ సాఫ్ట్‌బాల్ క్రీడలో సాధన చేస్తున్నాడు. దీంతో పాటు ఖోఖో, బేస్‌బాల్ ఆటల్లో నైపుణ్యం సాధించాడు. గతేడాది వర్ధన్నపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించాడు. గతేడాది డిసెంబరులో నల్గొండ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రథమస్థానం సాధించాడు. సివిల్ ఇంజినీరు కావడం తన కోరిక అని రాకేశ్ తెలిపాడు.

దాతలు చేయూతనివ్వాలి : కొండ రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు, పల్లగుట్ట ఉన్నతపాఠశాల



పల్లగుట్టకు చెందిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్, ఖోఖో, బేస్‌బాల్, కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబర్చుతున్నారు. ఈ విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ఆర్థిక సాయమందించాలి. పాఠశాలలో సరైన క్రీడా మైదానం లేకపోవడంతో విద్యార్థులు అభ్యాసం చేసేందుకు ఇబ్బంది కలుగుతోంది. అధికారులు స్పందించి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలి. దీంతో కొత్త క్రీడాకారులు తయారయ్యే అవకాశం ఉంటుంది.

ఒకే ఒక్కడు

- అంధుల కోసం బ్లైండ్ రోబోట్ ఆవిష్కరణ
- జాతీయస్థాయి బాలల సైన్సు కాంగ్రెస్‌లో బీ గ్రేడ్ పొందిన ఆశ్రిత్

దేవరుప్పుల, న్యూస్‌టుడే



పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లు 13 ఏళ్ల వయస్సులోనే ఈ చిన్నారి తన సృజనకు పదును పెట్టి అంధుల కోసం ఓ పరికరాన్ని రూపొందించాడు. అందరి నోటా ఔరా అనిపించి.. పలు బహుమతులు, ప్రశంసలు అందుకుంటున్నాడు. ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి బాలల సైన్సు కాంగ్రెస్‌లో ఈ పరికరాన్ని ప్రదర్శించి బీ గ్రేడ్ సాధించాడు. జనగామ జిల్లా దేవరుప్పులలో 8వ తరగతి చదువుతున్న ఈటూరి సాయి ఆశ్రిత్ ఈ ఘనత సాధించాడు.



ఆశ్రిత్ తయారుచేసిన బ్లైండ్ రోబోట్

ఆశ్రిత్‌కు అభిలాష్ అనే స్నేహితుడున్నాడు. అతనికి దృష్టి మాంద్యం ఉంది. ఇంట్లో తిరిగినా.. పాఠశాలకు వస్తున్నా.. తనపని చేసుకుంటున్నా తరచూ ప్రమాదాల బారిన పడేవాడు. పాఠశాలలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాలంటే ఎవరో ఒకరు తోడుండాల్సిన పరిస్థితి. ఎదురుగా ఉన్నది స్పష్టంగా కనిపించక కాళ్లు, చేతులు, ముఖానికి దెబ్బలు తగిలి గాయాల పాలయ్యేవాడు. అతని దీనావస్థను గుర్తించిన సాయి ఆశ్రిత్‌కు.. ఇలాంటి వారికోసం ఏదైనా ఉపకరణాన్ని తయారు చేయాలన్న ఆలోచన వచ్చింది. దీంతో అంధులకు ఉపయోగపడే బ్లైండ్ రోబొట్ అన్న పరికరాన్ని తయారు చేశాడు. గతేడాది డిసెంబర్ చివరి వారంలో అహ్మదాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి బాలల సైన్సు కాంగ్రెస్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది వందల మంది ఔత్సాహిక బాల శాస్త్రవేత్తలు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. పలు రకాల అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశ్రిత్ తాను ఆవిష్కరించిన అంశాన్ని సూటిగా, స్పష్టంగా వివరించడంలో కృతకృత్యుడయ్యాడు. బీ గ్రేడు సాధించాడు. మంచి ప్రతిభ కనబరిచిన 32 అంశాలకు 'ఏ' గ్రేడు, మరో 25 అంశాలకు 'బీ' గ్రేడు ప్రదానం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఒకే ఒక్కడిగా పాల్గొన్న ఆశ్రిత్.. తాను రూపొందించిన బ్లైండ్ రోబొట్‌ను ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నాడు.

రోబోట్ తయారీ ఇలా..

సైన్స్ టీచర్ యాకూబ్ సహకారంతో ఆశ్రిత్ ఈ రోబోట్‌ను రూపొందించాడు. రూ.2500 ఖర్చుతో స్థానికంగా దొరికే వస్తువులతో రోబోట్‌ను తయారు చేసినట్లు ఆశ్రిత్ పేర్కొన్నాడు. చరవాణిలో ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రోబోట్‌కు అనుసంధానం చేస్తే.. మనకు కావాల్సిన చోటుకు ఈ యంత్రం తీసుకెళ్తుందని వివరించాడు. బంధువుల ముఖాలు, మరుగుదొడ్లు, స్నానాల గది, పడక గది తదితరాల చిత్రాలను రోబోట్‌కు అనుసంధానిస్తే.. అంధులు ఎక్కడికైనా వెళ్లవచ్చన్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే జాతీయ సైన్సు కాంగ్రెస్‌లో తన ప్రదర్శన గురించి వివరించడం మరొక ఎత్తని పేర్కొన్నాడు. తన ఆవిష్కరణ అంశాన్ని ముగ్గురు న్యాయనిర్ణేతల సమక్షంలో 8 నిమిషాల వ్యవధిలో సూటిగా, స్పష్టంగా, నిబ్బరంగా వివరించానని చెప్పాడు. మలి దశలో ఎనిమిది నిమిషాల సమయంలో.. ఈ ప్రాజెక్టును ఎందుకు తయారు చేయాల్సి వచ్చింది, దీని వల్ల ఉపయోగాలు, ఎలా తయారు చేసింది సంక్షిప్తంగా చెప్పానని పేర్కొన్నాడు.



ఆశ్రిత్‌కు బీ గ్రేడు పత్రం అందజేస్తున్న ఇంధనశాఖ కార్యదర్శి కృష్ణవేణి

ప్రథమస్థానంలో నిలవాలంటే...

ఈ పోటీలో విద్యార్థులు చదువుతున్న తరగతి స్థాయికి తగిన అంశాలనే ప్రదర్శించాలి. తక్కువ ఖర్చయ్యే (లో కాస్ట్ నో కాస్ట్) వస్తువులతో తయారు చేసిన అంశాలకు ప్రథమ ప్రాధాన్యమిస్తారు. అంతర్జాలం లేదా కొనుగోలు చేసిన యంత్రాలను ప్రదర్శనకు పెడితే క్షణాల్లో గుర్తుపట్టి పక్కన పెడతారు. ప్రదర్శనాంశం.. సహజత్వానికి దగ్గరగా, సమాజ ఆదరణ పొందే విధంగా ఉండాలి. వీటన్నిటికి మించి ప్రదర్శన అంశం గురించి ఎనిమిది నిమిషాల్లో సూటిగా చెప్పగలగాలి. విద్యార్థి తాను స్వయంగా తయారు చేస్తే తప్ప ఈ పోటీలో నెగ్గుకురాలేడు. భాష, ముఖ కవళికలు, సభా కంపం లేకుండా సూటిగా మాట్లాడి న్యాయనిర్ణేతలను ఒప్పించాలి. సాధారణంగా మనకు నిత్యం కనిపించే వ్యర్థాల నుంచి అవసరాలు తీర్చే ఉపకరణాల ప్రదర్శనకు ప్రథమ బహుమతి లభించింది. ఇలా విద్యార్థుల ప్రదర్శన వారి తరగతి స్థాయికి తగినదిగానే ఉండాలి. రెండంచెల వడపోతలో నెగ్గి అక్కడ జయపత్రం పొందడం గర్వంగా ఉందని ఈటూరి సాయి ఆశ్రిత్ పేర్కొన్నాడు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

పనికర(నెక్కొండ), న్యూస్‌టుడే: ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ద్విచక్రవాహనంతో ఢీకొనడంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పనికర గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన కాసుల రాము(25) వరంగల్ హంటర్‌రోడ్డులో ఉన్న పెట్రోల్ పంపులో గత కొంత కాలంగా పనిచేస్తున్నాడు. బుధవారం వరంగల్‌లో పని ముగిసిన అనంతరం తన ద్విచక్రవాహనంపై రాత్రి ఇంటికి బయలుదేరాడు. పనికర గ్రామానికి రాగానే అక్కడ రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎంను వేగంగా వెనుక నుంచి ఢీకొన్నాడు. గమనించిన గ్రామస్థులు 108కు సమాచారం ఇచ్చారు. గాయపడిన రామును నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి సారయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.



రాము (దాచిన చిత్రం)

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నర్సంపేట, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన మౌనికను నర్సంపేట ఏసీపీ సునీతామోహన్ గురువారం అభినందించారు. మౌనిక హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రైవేటు కళాశాల అధ్యాపకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 నుంచి గుజరాత్‌లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన మౌనికకు సునీతామోహన్ పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో పాటు ఖర్చుల నిమిత్తం రూ.2వేల నగదును అందించినట్లు పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 ఢీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మెనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్‌డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్‌డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్ఫూక్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.


బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



సమ్మక్క గద్దె వద్ద భక్తులు



భార్యకు టెంకాయ నీరు తాగిస్తూ..



ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహలం

ముందస్తు మొక్కులు



వడిబియ్యంతో అమ్మల దర్శనానికి తరలివస్తూ..

అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు

మేడారం గురువారం భక్తుల రాకతో పులకరించిపోయింది. సమ్మక్కదేవతను గద్దెకు వచ్చే రోజును పురస్కరించుకొని రాష్ట్రం నలు మూలల నుంచి భక్తజనులు అధికసంఖ్యలో తరలివచ్చారు. హైదరాబాద్, నల్గొండ, సూర్యపేట, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, మణుగూరు, ఏటూరునాగారం, భూపాలపల్లి, కరీంనగర్, గోదావరిఖని తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు కుటుంబాల సమేతంగా వచ్చి అమ్మవార్లకు ముందస్తు మొక్కులు చెల్లించారు. వచ్చిన వారంతా జంపన్నవాగులో, షవర్లకింద పుణ్యస్నానాలు చేశారు. కోరిన కోర్కెలు నెరవేరాలని జంపన్నకు ముడుపులు కట్టారు. ఎత్తుబెల్లం, ఒడిబియ్యం, పసుపు కుంకుమ, పూలు పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించారు.

–న్యూస్‌టుడే, మేడారం





అమ్మల సన్నిధికి వస్తున్న భక్తజనం





తన కుమారుడికి ఎత్తుబెల్లం జోకుతున్న దృశ్యం



పగిడిద్దరాజుకు పూజలు చేస్తూ..



కొబ్బరికాయలు కొడుతున్న భక్తులు



సమ్మక్క-సారలమ్మ ఆలయం ముందు సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్న దృశ్యం



తల్లుల సన్నిధిలో సెల్ఫీ

నిఘా నేత్రాల బిగింపు షురూ

60 కిలోమీటర్ల మేర 250 సీసీ కెమెరాల ఏర్పాటుకు సన్నద్ధం

ఈనాడు డిజిటల్, జయశంకర్ భూపాలపల్లి: మహాజాతరను నిఘానేత్రాల మధ్య నిర్వహించనున్నారు. భద్రత, ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 60 కిలోమీటర్ల మేర వీటిని అమర్చుతున్నారు. తాడ్వాయి-మేడారం, పస్రా-మేడారం, బయ్యక్కపేట-నార్లాపూర్, కాల్వపల్లి-నార్లాపూర్ మార్గాల్లో మేడారంలోని చిలకల గుట్ట, గద్దెల పరిసరాలు, జంపన్నవాగు ఇలా ప్రధాన ప్రదేశాల్లో సుమారు 250 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. అవసరాన్ని బట్టి వీటి సంఖ్యను 400 దాకా పెంచే అవకాశాలున్నాయి. సీసీ కెమెరాల బిగింపు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను ఫ్లై క్లౌడ్ సొల్యూషన్ సంస్థకు అప్పగించారు. పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే బయ్యక్కపేట-పస్రా మధ్యలో పనులు పూర్తయ్యాయి. చిలకలగుట్ట, గద్దెల ప్రాంతాల వద్ద కూడా సీసీ కెమెరాలను బిగించారు. జాతరలో ఎక్కడ ఏమైనా వెంటనే తెలుసుకునేవిధంగా నిఘా నేత్రాలు ఉపకరించనున్నాయి. కంట్రోల్‌రూం నుంచి సీసీ కెమెరాల దృశ్యాలను పర్యవేక్షించనున్నారు.

దుకాణాల కేటాయింపునకు కమిటీ

ఏటూరునాగారం రూరల్,న్యూస్‌టుడే: మేడారం జాతరలో వివిధ దుకాణాల ఏర్పాటులో ఆదివాసీ సంఘాలకు ప్రాతినిధ్యం ఉండేలా పారదర్శకతతో కార్యాచరణ చేపడతామని ఐటీడీఏ పీవో చక్రధర్‌రావు పేర్కొన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆదివాసీ సంఘాల నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పీవో పాల్గొన్నారు. మేడారం జాతరలో మద్యం, బెల్లం, కొబ్బరికాయల దుకాణాలను ఆదివాసీలకు కేటాయించే అంశంపై చర్చించారు. గత జాతరలో 14 బెల్లం, 14 కొబ్బరికాయలు, 22 మద్యం దుకాణాలను ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసారి మద్యం దుకాణాలను 36 ఏర్పాటు చేయనున్నారు. మిగతా దుకాణాలు మాత్రం గత జాతర మాదిరిగానే కేటాయించారు. దుకాణాల కేటాయింపునకు ఆరుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా సిద్దబోయిన.జగ్గారావు, కన్వీనర్‌గా కాక లింగయ్య, సభ్యులుగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిసె.బాలకృష్ణ, అడ్వైజర్‌గా పొడెం రత్నం, ఆదివాసీ సేన అధ్యక్షుడు సాయిబాబు, కోడి.సతీష్‌ను నియమించారు. సమావేశంలో మేడారం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కాక.లింగయ్య, డీఎస్పీ రాఘవేంద్రరెడ్డి, డీటీడీవో ఎర్రయ్య, ఈఈ కోటిరెడ్డి, జాతర పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల పర్యటన

మేడారం, న్యూస్‌టుడే: మేడారం జాతర పరిసరాలను గురువారం రాష్ట్ర మున్సిపాలిటీ అధికారులు పరిశీలించారు. ఏడీలు వందన్‌కుమార్, అనూరాధ, భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రవీంద్రయాదవ్, టౌన్‌ప్లానింగ్ అధికారి జాన్సన్ తదితరులు మేడారం వచ్చారు. మరుగుదొడ్లు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల తీరు, రాబోయే రోజుల్లో తీసుకురావాల్సిన మార్పులపై అధ్యయనం చేసినట్లు రవీంద్రయాదవ్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

హాయ్! బుజ్జీ!!


నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.


✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?





పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి



మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌వీఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

మానవత్వం మాయమవుతుందా?

☛ ఆస్తుల కోసం హత్యలు ☛ సొంత వారినీ వదలడంలేదు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే

ప్రపంచంలోనే భారతీయ సంస్కృతికి మంచి పేరుంది. ఇక్కడి సంప్రదాయలు మానవత విలువలకు అద్దం పడుతుంటాయి. నేడు ఆ విలువలను కొంతమంది ఆస్తుల కోసం కాలరాస్తున్నారు... మనుషులలో మానవత్వం ఎక్కడ ఉంది? అని వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. డబ్బుల కోసం కన్నవారినే దారుణంగా హత్య చేస్తున్నారు. తోబుట్టువులను సైతం వదలడంలేదు. ఉమ్మడి జిల్లాలో ఈమధ్య కాలంలో ఆస్తుల కోసం హత్య ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. హత్యలకు కారణమవుతున్న అంశాలు.. ఈ దుష్పరిణామాల నుంచి బయటపడాలంటే ఏం చేయాలి.. తదితర అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం



ఒక్కప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేది. అందులో కుటుంబ పెద్దతో పాటు పెద్ద నాన్న, పెద్దమ్మలు, అన్నలు, అక్కలు కలిసి మెలిసి ఉండే వారు. కుటుంబంలో పెద్ద వీరికి మార్గదర్శకుడిగా ఉండే వారు. ఏదైన సమస్య వస్తే ఆయన చెప్పినట్లుగా నడుచుకునే వారు. అందరి కోసం అందరూ అన్నట్లుగా జీవించే వారు. స్వార్థం తక్కువగా ఉండేది. దీంతో కుటుంబం సంతోషంగా ఉండేది. ప్రేమ, అప్యాయత, అనురాగం ఒకరి నొకరు పంచుకునేవారు. రానురాను చిన్న కుటుంబాలు ఎక్కువయ్యాయి. సాధారణంగా వీరు చింతలేకుండా జీవించవచ్చు. తన కుటుంబం బాగా బతకడానికి, సంతతి వృద్ధి కోసం సంపాదనపై దృష్టి పెట్టవచ్చు. త్వరగా అభివృద్ధి చెందవచ్చు. కానీ ఈక్రమంలో కొంత మంది స్వార్థం పెంచుకుంటున్నారు. తోటి వాళ్లు అలా అభివృద్ధి చెందుతున్నారనే ఈర్ష్య పెంచుకుంటున్నారు. ఆస్తి పంపకాల సమయంలో తమకే ఎక్కువ వాటా దక్కాలని భావిస్తున్నారు. ఈక్రమంలో వారిలో దుర్బిద్ధి బయట పడుతుంది. విచక్షణ కోల్పోతున్నారు. సొంత వారు, బంధువులు అని మరిచి హత్యలకు పాల్పడుతున్నారు.

మారుతున్న సమాజం..

మారుతున్న సమాజంలో మానవత విలువలు పడిపోతున్నాయి. ప్రేమ, అప్యాయతలు కనుమరుగవుతున్నాయి. పలకరింపు బంగారంలా మారిపోతుంది. డబ్బే ప్రధానం అన్నట్లుగా తయారైంది. ఒకరు అభివృద్ధి చెందుతుంటే మరొకరు తట్టుకోలేకపోతున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఎవరు ఎంత సంపాదించారని లెక్కలు వేసుకునే దుస్థితి ఉంది. కాలంతోపాటు మనుషులు పరుగెడుతూ డబ్బుల కోసం పాకులాడుతున్నారు. వీటి కోసం దేనికైనా తెగిస్తున్నారు. ఇటీవల కాలంలో భూవివాదాలు, ఆస్తి తగాదాలు పెరుగుతున్నాయి. తమకే ప్రయోజనం కలగాలని ఆశిస్తున్నారు. ఏదైన తేడా వస్తే క్షణికావేశంలో హత్యలకు పాల్పడుతున్నారు. వీటిని నివారించకుంటే మానవ సమాజం మనుగడ ప్రశ్నర్థకంగా మారుతుంది.

జైలు జీవితం..

హత్యకు పాల్పడిన నిందితులు పోలీసుల నుంచి తప్పించుకోలేరు. వారు అనుమానుతులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తారు. తప్పుడు మాటలు చెబితే గుర్తుపట్టి శిక్షించైనా నిజాన్ని బయటకు చెప్పిస్తారు. నేరం చేశానని ఒప్పుకున్న తర్వాత వారు కేసును కోర్టుకు తరలిస్తారు. కోర్టు పూర్తి స్థాయిలో విచారణ తర్వాత వారికి శిక్ష విధిస్తుంది. సంఘటన, అప్పటి పరిస్థితులు, సాక్షులు తెలిపిన ప్రకారం నిందితుడిని నేరస్థుడిగా పరిగణించి కోర్టు శిక్షిస్తుంది. కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం శిక్ష అమలవుతుంది. కొన్ని సార్లు జీవిత ఖైదు కూడా పడుతుంది. సమాజంలో నేరస్థులుగా ముద్ర పడుతుంది. తలెత్తుకొని జీవించలేరు. అనుమాన భారంతో కుమిలిపోవలసిందే.

పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి

– డాక్టర్ పీవీ కమల్‌కిషోర్, మానసిక వైద్యుడు

ఒకప్పుడు పిల్లలకు చిన్ననాటి నుంచే నీతి కథలు చెప్పడంతో వారు ఏది మంచి, ఏది చెడు తెలుసుకునేవారు. తల్లిదండ్రులు తమ పిల్లలు పక్కదారి పట్టకుండా మందలించే వారు. రామాయణం, మహాభారతం చదివి వినిపించేవారు. పాఠశాలలో సైతం ఉపాధ్యాయులు పాఠాలతోపాటు క్రమశిక్షణ నేర్పే వారు. జీవితంలో ఎలా బతకాలో తెలుసుకోవడానికి చదువు ఉపయోగపడేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఆధునిక పోటీ ప్రపంచంలో డబ్బే ప్రధానమైంది. ఒక పిల్లవాడిని పిలిచి ఎందుకు చదువుతున్నావంటే పెద్దయ్యాక బాగా డబ్బు సంపాదించడానికని చెబుతున్నాడు. నేటి ప్రజలు సుఖవంతమైన జీవితం కోసం ఆరాటపడుతున్నారు. చాలా మంది పిల్లలకు కుటుంబ వ్యవహారాలు, సంబంధాలు తెలియడంలేదు. కొంతమంది పిల్లలు మంచి విషయాలను స్వయంగా నేర్చుకొని భావి భారత పౌరులుగా తయారవుతున్నారు. కొంతమంది చెడు దారిన పయనించి తమ భవితను నాశనం చేసుకుంటున్నారు. పిల్లలు మంచి పౌరులుగా తయారు కావాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు కీలక పాత్ర పోషించాలి. వారు మంచి వాతావరణంలో పెరిగేలా చూసుకోవాలి.

ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు..

● వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట మండలం సోమిడికి చెందిన ఎల్లయ్య రైల్వే శాఖలో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందారు. ఈయనకు ముగ్గరు కుమారులు. ఎల్లయ్య వీరందరికీ ఇల్లు కట్టించి పంపకాలు చేశారు. ఇటీవల ఎల్లయ్యకు భూమికి సంబంధించిన డబ్బులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యుల మధ్య డబ్బుల విషయంలో వివాదం మొదలైంది. ఈక్రమంలో ఎల్లయ్య దంపతుల హత్య జరిగింది. నిందితులు ఎవరనేది పోలీసులు విచారణ చేస్తున్నారు.

● కొన్ని రోజుల కిందట జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూమి కోసం సోదరుడు సోదరిని హత్య చేసి అడవిలో కాల్చివేశాడు. ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మహిళ తెలంగాణ జాగృతిలో చురుకైన కార్యకర్త. ఆస్తి గొడవల కారణంగా సోదరుడే హత్య చేశాడని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు.

హసన్‌పర్తిలో ఒకరి హత్య



ఘటనాస్థలం వద్ద వివరాలు సేకరిస్తున్న క్లూస్‌టీమ్

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తిలో దారుణ హత్య చోటు చేసుకుంది. సినిమా థియేటర్ పక్కనే ఉన్న కాలనీ నడిరోడ్డుపై బుధవారం అర్ధరాత్రి ఓ వ్యక్తిని కొట్టిచంపారు. వరుసకు సోదరడయ్యే వ్యక్తి, మరికొంతమందితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు. కాజీపేట ఏసీపీ సత్యనారాయణ, హసన్‌పర్తి సీఐ కిషన్, స్థానికుల కథనం ప్రకారం హసన్‌పర్తి విద్యానగర్ కాలనీ(బుడిగ జంగాల కాలనీ)కి చెందిన చిత్తారి వెంకటేశ్, మండల కార్యాలయ సమీపంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న చిత్తారి కుమారస్వామి అలియాస్ కుమార్(32) వరుసకు సోదరులవుతారు. వీరిది భీమదేవరపల్లి మండలం ముల్కనూరు కాగా, కొంతకాలంగా హసన్‌పర్తిలోనే ఉంటున్నారు. కుమార్, వెంకటేశ్‌లు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వేరే ప్రాంతాలకు అమ్ముతుంటారు. ఈ వ్యాపారానికి సంబంధించిన లావాదేవీల లెక్కలను చెప్పాలని వెంకటేశ్‌ను కుమార్ గత కొన్నిరోజులుగా నిలదీస్తున్నాడు. ఇదిలా ఉండగా ముల్కనూరుకు చెందిన ఓ మహిళతో వెంకటేశ్‌కు వివాహేతర సంబంధం ఏర్పడడంతో నెల రోజుల కిందట కులపెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి రూ.4 లక్షల జరిమానా విధించారు. వ్యాపార లావాదేవీల లెక్కలు అడగడంతో పాటు తనకు జరిమానా పడడానికి కుమార్ కారకుడని భావించి వెంకటేశ్ కక్షను పెంచుకున్నాడు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి కాలనీ సమీపంలోని మద్యం దుకాణం వద్ద కుమార్, మరికొంతమంది మద్యం సేవిస్తుండగా చిత్తారి వెంకటేశ్, హసన్‌పర్తికి చెందిన స్నేహితులు బందెల అవినాశ్, పోతరాజు మధుకర్, మరొక వ్యక్తితో కలిసి వచ్చారు. లావాదేవీల విషయాలు మాట్లాడుకుందాం రమ్మంటూ కుమార్‌ను సినిమా థియేటర్ వైపు తీసుకెళ్లారు. అక్కడే వెంకటేశ్, అతని స్నేహితులు కుమార్‌ను తీవ్రంగా కొట్టారు. దీంతో కుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. అనంతరం వారంతా అక్కడి నుంచి పరారయ్యారు. మృతుడికి భార్య స్వప్న, ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉదయం 5 గంటలకు హత్య విషయం వెలుగు చూసింది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఏసీపీ సత్యనారాయణ, సీఐ కిషన్, ఎస్సై రవీందర్, తదితరులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ఎల్కతుర్తి, కమలాపూర్ ఎస్సైలు వీఆర్ సూరి, నాగబాబు సైతం ఘటనాస్థలికి వచ్చారు. క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌ను రప్పించి ఆధారాలు సేకరించారు. ఘటనా స్థలానికి కొద్దిదూరంలోనే ఉన్న దుండగుల ఇళ్లల్లోకి పోలీసు జాగిలం వచ్చి ఆగింది. మృతుడు కుమార్ భార్య ఫిర్యాదు మేరకు చిత్తారి వెంకటేశ్, బందెల అవినాశ్, పోతరాజు మధుకర్, మరొక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ కిషన్ తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు.

పేలిన సెల్‌ఫోన్ బ్యాటరీ

ఐదుగురికి గాయాలు

అన్నారం (కేసముద్రం), న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ పేలిన ఘటనలో ఐదుగురికి గాయాలైన సంఘటన గురువారం మండలంలోని అన్నారం గ్రామ శివారు ధర్మారం తండాలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ధర్మారంలో తండా వాసులు ఉదయం చలిమంట దగ్గర కూర్చున్నారు. సమీపంలోని చెత్తాచెదారం తీసుకొచ్చి మంటలో వేశారు. చెత్తలో ఉన్న సెల్‌ఫోన్ బ్యాటరీ పేలడంతో తండాకు చెందిన గుగులోతు రమేశ్, గుగులోతు అచ్చమ్మ, భద్రు, చరణ్, దీపికలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను చికిత్స నిమిత్తం 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు.

నకిలీ నోట్ల తయారీ ముఠా సభ్యుల అరెస్టు



నకిలీ నోట్ల తయారీ ముఠా సభ్యుల అరెస్టు చూపిస్తున్న పోలీసులు

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ పట్టణంలో డిసెంబరు 28న ఓ దుకాణంలో రూ.2 వేల నకిలీ నోటు ఇచ్చి ఓ మహిళ కొనుగోలు చేసిన విషయమై వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ కేసును పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించి నిందితులను అరెస్టు చేశారు. స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ మల్లారెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. డిసెంబర్ 28న పోస్టాఫీస్ సెంటర్ వద్ద ఓ గాజుల దుకాణానికి కారులో వచ్చిన మహిళ రూ.2వేల నోటు ఇచ్చి రూ.270 విలుగల వస్తువులను కొనుగోలు చేసింది. అయితే సంబంధిత నోటును వ్యాపారి పరిశీలించగా నకిలీ నోటుగా తేలింది. దీంతో ఆయన పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. డిసెంబరు 29న కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో నమోదైన పుటేజిని పరిశీలించి మహిళ వచ్చిన కారు ఏపీ30హెచ్ 0405 గుర్తించారు. కారు హన్మకొండకు చెందినదిగా తేలింది. దీంతో పట్టణ ఎస్సై సంతోశం రవీందర్ ఆధ్వర్యంలో క్రైం పార్టీ పోలీసులతో ప్రత్యేక బృందాన్ని ఈ కేసు విచారణకు నియమించి దర్యాప్తు చేశారు. సంబంధిత కారును కొనుగోలు చేసిన గ్యారేజీకి వెళ్లిన పోలీసులకు గ్యారేజీ నిర్వాహకుల ద్వారా నిందితుల చరవాణి నెంబర్లను సంపాదించారు. మూడు రోజుల గాలింపు తర్వాత హన్మకొండలోని వినాయకనగర్‌లో బెజవాడ రాజీవ్, ఎండీ చాందిని, ఎండీ షఫీలను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. రాజీవ్‌కు తొర్రూరులో చాందినీ పరిచయం కావడం, ఆమె భర్త అప్పటికే ఆమెను వదిలివేయడంతో ఒంటిరిగా ఉంటోంది. ఈమెకు ఇద్దరు కుమారులు రఫీ, షఫీలు ఉన్నారు. కాగా రాజీవ్ చాందినితో కొన్నాళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం హన్మకొండలోని కొత్తూరుకు వీరు మకాం మార్చి ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నారు. వ్యాపారంలో నష్టం రావడంతో ఐదు నెలల క్రితం కలర్ ప్రింటర్, స్కానర్‌లను కొనుగోలు చేసి రూ.2వేల నకిలీ నోట్లను ముద్రిస్తున్నారు. ముద్రించిన నోట్లను హుజూరాబాద్, నర్సంపేట, హుస్నాబాద్, జమ్మికుంట, సిద్దిపేట, పెద్దపల్లి, పరకాలలో చెలామణి చేస్తున్నారు. ఇప్పటి వరకు వారు రూ.7 లక్షల విలువ గల కరెన్సీని చెలామణి చేశారు. వీరు రెండు కార్లను సైతం కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కాగా నిందితుల నుంచి రూ.2 వేల నోట్లతో కూడిన లక్ష నగదు, రెండు కార్లు, నకిలీ నోట్లు ముద్రించడానికి ఉపయోగించే అసలైన రెండు రూ.2 వేల నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వారి ముగ్గరిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారం రోజుల వ్యవధిలోనే నిందితులను పట్టుకున్న పట్టణ ఎస్సై సంతోశం రవీందర్, ఇతర క్రైం పార్టీ కానిస్టేబుళ్లను ఆయన అభినందించారు. ఏసీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, పట్టణ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు సంతోశం రవీందర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష నకిలీ నగదు, స్కానర్, ప్రింటర్, రెండు కార్లు స్వాధీనం

BANK EXAMS
REASONING

ప్రతిభ

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

ప్రతిభ

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ.1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశ పెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బీన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిస్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాభాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్టించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్

34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?



1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యుమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హాల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరూ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసినవారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

పాఠం చెప్పారు.. కలం పట్టారు!

డీజీపీ పాఠాలు చెప్పారు. పోలీసు అధికారులు నోట్స్‌ను శ్రద్ధగా రాసుకున్నారు. ఈ దృశ్యం గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. గురువారం ఇక్కడకు అకస్మిక పర్యటనకు వచ్చిన డీజీపీ మహేందర్‌రెడ్డి ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లాకు చెందిన అదనపు ఎస్పీ, డీఎస్పీలు, వివిధ స్టేషన్లకు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లందరినీ ఇలా కూర్చోపెట్టారు. రాష్ట్రంలో చేపట్టిన నూతన పోలీసింగ్ విధానంపై వారికి వివరంగా చెబుతూ అధికారుల సందేహాలను తీర్చారు. డీజీపీ చెప్పిన అంశాలన్నిటినీ పుస్తకంలోకి ఎక్కించుకున్నారు. ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' ఛాయాగ్రాహకుడు తన కెమెరాలో బంధించాడు.





న్యూస్‌టుడే, మహబూబాబాద్

8 నుంచి రవాణా వాహనాల సేవలు నిలిపివేత

కార్మిక శాఖలో నమోదు తప్పనిసరి

రంగశాయిపేట, న్యూస్‌టుడే: కార్మిక శాఖలో రవాణా వాహనాలపై పని చేసే కార్మికుల వివరాలను నమోదు చేయించేందుకు రవాణాశాఖ పకడ్బందీ చర్యలకు శ్రీకారం చుట్టింది. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన చట్టాన్ని తీసుకొచ్చాయి. ఇకపై మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేసేందుకు రంగం సిద్ధం చేశాయి. ఇందు కోసం ఇకపై రాష్ట్రంలోని రవాణా వాహనాలపై పని చేసే డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర కార్మికుల వివరాలను యజమాని సంబంధిత కార్మికశాఖలో తగిన రుసుం చెల్లించి నమోదు చేసుకోవాలి. అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి. నమోదు ప్రక్రియను పూర్తి స్థాయిలో అమలు చేయడంతోపాటు వేగవంతం చేసేందుకు గాను ఈనెల 8 నుంచి రవాణా శాఖ కార్యాలయాల్లో రవాణా వాహనాల పర్మిట్(అనుమతి) క్రమబద్ధీకరణ, ఇతర సంబంధిత పనులను నిలిపివేస్తున్నట్లు రవాణా శాఖ ఉప కమిషనర్ శివలింగయ్య తెలిపారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రవాణా వాహన యజమానులకు నోటీసులు జారీ చేశారు. వరంగల్ అర్బన్, రూరల్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, మహబూబాబాద్ జిల్లా ఆర్టీఏ కార్యాలయాల్లోని గోడలకు ఈనెల 8 నుంచి సేవలను నిలిపివేస్తున్నట్లు నోటీసులు అతికించారు.

ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇప్పించాలి

వడ్డేపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్) రాష్ట్ర కార్యవర్గం విద్యుత్తు శాఖా మంత్రి జి.జగదీశ్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.జాన్సన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పినట్లు వివరించారు. 2018 లో విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ ఇప్పించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరిప్రకాశ్, నాయకులు రమేశ్, కరంటురావు, భాస్కరన్న, బి.రామకృష్ణ, రాజ్‌పాల్, మోసిన్, గిరి, చందు, రజనీకాంత్, రాములు తెలిపారు.

వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం డైరీని, వ్యవసాయ సమాచార దర్శినిని గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రైతు ఒక ఎకరానికి రెండు పంటలకుగాను కనీసం రూ.లక్ష నికర ఆదాయం పొందేలా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి, వ్యవసాయశాఖ రాష్ట్ర కమిషనర్ జగన్మోహన్, సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.జగదీశ్వర్, కె.నర్సింగరావు, జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్, కార్యదర్శి పంజాల రాజు, నేతలు వేణు, శ్రీకాంత్‌రెడ్డి, ఆషాదీప్, వినయ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంతకీ రైలు రాదే.. శబరిమలై వెళ్లేదెట్లా?

గంటల కొద్దీ అయ్యప్ప స్వాముల నిరీక్షణ

రైల్వేస్టేషన్(శివనగర్), న్యూస్‌టుడే: దిల్లీ- చెన్నై మధ్య నడిచే పలు రైళ్లు గంటల కొద్దీ ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఈ సీజనులో అయ్యప్ప స్వామి దర్శనానికి ఇరుముళ్లతో వెళ్లు అయ్యప్పస్వాముల ఇబ్బందులు చెప్పనలవికాకున్నాయి. కేరళ ఎక్స్‌ప్రెస్ ఉదయం 11గంటలకు వరంగల్ స్టేషన్‌కు రావాలి. ఐదు గంటలు ఆలస్యంగా నడుస్తుండటంతో అయ్యప్పలు ఎదురుచూస్తూ ప్లాట్‌ఫాంపైనే ఉండిపోతున్నారు. స్వాములను రైలు ఎక్కించడానికి వచ్చిన కుటుంబ సభ్యులు కూడా వారితోనే నిరీక్షించాల్సి వస్తోంది. రైలు ఆలస్యంతో ప్లాట్‌ఫాంపైనే మధ్యాహ్నం పూజతో పాటు అల్పాహారం తీసుకుంటున్నారు. సాధారణ ప్రయాణికుల విశ్రాంతి గది అయ్యప్పలతో నిండిపోవడంతో ప్లాట్‌ఫాంపై ఉంటున్నారు. నగరంలోని దగ్గరి ప్రాంతం వారు చరవాణి ద్వారా రైలు గమ్యాన్ని తెలుసుకొని రైలు వచ్చే సమయానికి స్టేషన్‌కు వస్తుండగా నర్సంపేట, పరకాల, ఇతర దూరప్రాంతాల నుంచి వచ్చే స్వాములు ఉదయాన్నే రావడం వల్ల వారికి ఇబ్బందులు తప్పడంలేదు. ఒక కేరళ ఎక్స్‌ప్రెస్ రైలే కాదు.. ఉదయం 8.30 గంటలకు రావాల్సిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ 10గంటలకు వచ్చింది. బుధవారం రాత్రి 7.30 గంటలకు రావాల్సిన తమిళనాడు ఎక్స్‌ప్రెస్ గురువారం ఉదయం 9 గంటలకు వచ్చింది. జీటీ, ఏపీ ఏసీ ఎక్స్‌ప్రెస్ ఇలా చాలా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పొగమంచు కారణంగానే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని అధికారులు తెలిపారు.



కేరళ ఎక్స్‌ప్రెస్ రాకకోసం వేచిచూస్తున్న అయ్యప్పస్వాములు

రూ.10 లక్షల బ్యాంకు గ్యారంటీ తప్పని సరి

వరంగల్ మార్కెట్, న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనం కోసమే రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ లైసెన్సు తీసుకునే అడ్తీ వ్యాపారులకు రూ.10 లక్షల బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని జీవో తీసిందని మార్కెట్ ఛైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి పొలెపాక నిర్మల ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జీవో నెంబర్ 58 ప్రకారం కొత్తగా లైసెన్సు తీసుకునే వారితోపాటు ఇప్పటికే లైసెన్సులు కలిగి రెన్యూవల్ చేసుకునే వారు సైతం రూ.10 లక్షలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సిందేనన్నారు. గతంలో లెసెన్సులు తీసుకుని మధ్యలో వ్యాపారం మానేస్తున్న వారున్న నేపథ్యంలో సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. వ్యాపారులు సైతం అర్థం చేసుకోవాలని కోరారు. ఈ నిర్ణయం వల్ల రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఛాంబర్ ప్రతినిధులు

రాష్ట్రంలో అడ్తీవ్యాపారం నిర్వహించాలంటే రూ.10 లక్షల బ్యాంకు గ్యారంటీ చూపించాలన్న నిబంధనను ఉపసంహరించుకోవాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో మార్కెటింగ్ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి విన్నవించినట్లు ఛాంబర్ గౌరవ కార్యదర్శి గోరంట్ల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కటకం పెంటయ్య సారధ్యంలో హైదరాబాద్‌లో తొలుత మంత్రిని కలిశామని వివరించారు. గత నెల 27న జీవో నెంబర్ 58 ద్వారా బ్యాంకు గ్యారంటీ అంశాన్ని తెర మీదకు తెచ్చారని దాని వల్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడతారని వినతి పత్రం సమర్పించామని చెప్పారు. మార్కెటింగ్ శాఖ సంచాలకురాలు లక్ష్మీబాయి, ఎమ్మెల్సీ కొండా మురళీ, ఎమ్మెల్యే కొండా సురేఖ దంపతులను కలిసి సమస్య గురించి వివరించామన్నారు. మంత్రిని కలిసిన వారిలో వరంగల్ జిల్లాతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఛాంబర్ ప్రతినిధులున్నారని చెప్పారు.

హరీశ్‌రావు దృష్టికి సమస్యలు

వరంగల్ వ్యవసాయం, న్యూస్‌టుడే : హైదరాబాద్‌లో గురువారం భారీ నీటి పారుదలశాఖ మంత్రి టి.హరీశ్‌రావును జిల్లా నీటి పారుదలశాఖ అధికారులు కలిశారు. నీటి పారుదలశాఖ అధికారుల సంఘం నేత విశ్వంభరచారి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఉద్యోగుల సమస్యలు వివరించారు. ప్రస్తుతం నీటి పారుదలశాఖలో నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్‌గా ఉన్న పోస్టును డిప్యూటీ డైరెక్టర్‌గా మార్చాలని మంత్రి హరీశ్‌రావును అధికారులు కోరారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పినట్లు విశ్వంభరచారి ప్రకటనలో తెలిపారు.

పంటకు పరదాలే కాపలా!

పంట పొలాల్లో అడవి జంతువుల బెడద పెరిగిపోయింది. నిత్యం పంటల్లో సంచరిస్తూ ఉత్పత్తులను నాశనం చేస్తున్నాయి. ప్రధానంగా కూరగాయల పంటలకు ఎక్కువగా నష్టం కలిగిస్తున్నాయి.. పండ్లు, కూరగాయల పంటలను కోతులు, అడవి పందులు, కుందేల్లు, నెమళ్లు కొరికేస్తున్నాయి. దీంతో రైతులు పంటలను రక్షించుకోవడం కష్టంగా మారింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అడవి జంతువులు నష్టం చేస్తుండటంతో నగర సమీపంలోని ఐనవోలు మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన రైతు తాను సాగు చేసిన కూరగాయలు, పండ్ల తోటల చుట్టూ తీగలతో కంచె ఏర్పాటుచేసుకోవటంతోపాటు పచ్చరంగు పరదాలను పంట చుట్టూ ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో కోతులు, కుందేళ్లు, అడవి పందుల బెడద నుంచి పంటలను కాపాడుకుంటున్నట్లు రైతు సారయ్య తెలిపారు.

న్యూస్‌టుడే, వరంగల్ వ్యవసాయం



కొత్తకొండ జాతరకు 250 బస్సు సర్వీసులు

కొత్తకొండ, (భీమదేవరపల్లి), న్యూస్‌టుడే: కొత్తకొండ వీరభద్రస్వామి జాతర ఉత్సవాలకు హుజూరాబాద్ డిపోకు చెందిన 250 బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు డిపో మేనేజర్ ధరంసింగ్ తెలిపారు. గురువారం కొత్తకొండ జాతరలో తాత్కాలిక కంట్రోల్ రూం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది జాతరకు అత్యధిక మంది భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతామన్నారు. 14, 15, 16 తేదీల్లో బస్సుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున హుజూరాబాద్ వయా గోపాల్‌పూర్, హుజూరాబాద్ వయా జగన్నాథపూర్, వయా మాణిక్యాపూర్ ప్రాంతాల మీదుగా బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. హుజూరాబాద్ నుంచి పెద్దలకు బస్సు టికెట్ ధర రూ.44, పిల్లలకు రూ. 21గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఆలయ ఛైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి, ఈవో హరి ప్రకాష్, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నల్లబెల్లి, న్యూస్‌టుడే: బోళ్లోనిపల్లి గ్రామానికి చెందిన పలువురు తెదేపా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మండల యువజన సంఘం అధ్యక్షుడు వైనాల అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో విఫలం

నర్సంపేట, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి కారణంగా సమస్యలు ఎలాంటి పరిష్కారానికి నోచుకోక మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి యాకయ్య అన్నారు. నర్సంపేటలోని అతిథిగృహంలో జరిగిన ఆసంఘం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మంద ప్రకాశ్, చిలపాక బాబు, వెఉంకన్న, ఐలయ్య, సమ్మయ్య, దేవేందర్, రాజు, యాకుబ్‌లు పాల్గొన్నారు.

ఆదాయం ఘనం.. వసతులు మృగ్యం..!

వార్డు సంఖ్య : 19
జనాభా: 1747
ఓటర్లు : 1149

వార్డు వెతలు

నర్సంపేట, న్యూస్‌టుడే

ప్రధాన వీధులు: జీఆర్ గార్డెన్, జయశ్రీ థియేటర్ నుంచి పోలీసుస్టేషన్ ఎదుట ఉన్న సిటిజన్స్ క్లబ్ ప్రాంతం, శివనగర్, అంగడి రోడ్డు, ఎన్టీఆర్‌నగర్, ఇందిరానగర్

ప్రత్యేకతలు: వ్యాపార, వర్తక సముదాయాలు, సినిమా థియేటర్, రైతుబజారు, జీసీసీ కార్యాలయం, ప్రైవేటు పాఠశాల, ప్రభుత్వ బీసీ కళాశాల వసతిగృహం, డీసీసీబీ బ్యాంకు, బేకరీలు, ఎరువుల, విత్తన విక్రయాల దుకాణాలు, రెండు వేడుకల మందిరాలు, వెల్డింగ్ దుకాణాలు, ఉర్దూ పాఠశాల, షాదిఖానా, సిటిజన్స్ క్లబ్, కమేలా సంజీవని అనాథ ఆశ్రమం వార్డు పరిధిలో ఉన్నాయి

నగర పంచాయతీకి అధిక ఆదాయం సమకూర్చే వార్డుల్లో 19వ వార్డు ప్రథమ స్థానంలో నిలుస్తోంది. ఎందుకంటే ఈవార్డు నిత్యం నడిచే రైతుబజారుతో పాటు వారాంతపు పశువుల, మేకల, గొర్రెల సంత, తైబజారు వార్డు పరిధిలో ఉన్నాయి. ఇవేగాక ప్రధాన రహదారిలోని వర్తక, వ్యాపార దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. నగర పంచాయతీకి ఏటా జమ అయ్యే ఆదాయంలో అత్యధిక మొత్తంలో వార్డు నుంచి సమకూరుతున్నా అధికారులు, పాలకవర్గం పెద్దలు పురోగతిపై అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలున్నాయి. వార్డులో కొన్ని వీధుల్లో, కాలనీల్లో కొంత అభివృద్ధి జరిగినా ఇప్పటికీ చాలా కాలనీలు, వీధులు ప్రగతికి నోచుకోక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా కొన్ని కాలనీల్లోని ప్రజలు చాలా సమస్యల బారినపడి ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే వారే లేరు.

అధ్వానంగా అంతర్గత రహదారులు

19వ వార్డులో కొన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు వేసినా రెండు వైపులా మురుగు కాలువల నిర్మాణం చేయనందున మురుగు కాలువల వ్యవస్థ అధ్వానంగా ఉంది. కొన్ని వీధుల్లో, గల్లీల్లో కొన్నేళ్ల క్రితం నిర్మించిన సిమెంట్, తారు రోడ్లు శిథిలమై గుంతలు పడటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వార్డులో చాలా మంది భవన, ఇళ్ల నిర్మాణాలు చేసే వారు సెట్‌బ్యాక్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేయడంతో పాటు కొందరు వాహనాల కోసం ర్యాంపులు, ఇంకొందరు గద్దెలు, మెట్లు నిర్మించడంతో అంతర్గతర రహదారులు రోజురోజుకు కుచించుకు పోతున్నాయి. వార్డులో కొత్తగా జరుగుతున్న నిర్మాణాలపై సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించడం లేదు. చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు మాముళ్లు తీసుకొని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జనవాసాల మధ్య పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడంతో పందుల సంచారం, దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఎన్టీఆర్ నగర్ రోడ్డు అధ్వానంగా ఉన్న దృశ్యం

జయశ్రీ థియేటర్ వెనుక, శివనగర్ కాలనీ, ఇందిరానగర్ ప్రజలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారు. వార్డులోని ఎన్టీఆర్‌నగర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. అంతర్గత రహదారులు గుంతలమయంగా, మంచినీటి కొళాయిలు, పైపులైన్లు, మురుగు కాలువలు వంటి మౌలిక సౌకరాలు లేక కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇక్కట్లు తీవ్రంగా ఉన్నాయి. లక్షల రూపాయల ఆదాయం నగర పంచాయతీకి వస్తున్నా కూరగాయలు విక్రయించే వ్యాపారులకు కూర్చునేందుకు గద్దెలు నిర్మించలేదు. నాలుగు చినుకులు పడితే రైతు బజారంతా బురదతో రొచ్చు రొచ్చుగా మారుతోంది. మరుగు దొడ్లు, మూత్రశాలలు, మంచినీటి వసతిలేక చిరు వ్యాపారులు, ముఖ్యంగా మహిళా వ్యాపారులు పడే కష్టాలు ఎవరికీ చెప్పుకోలేక అవసరాలు



శివనగర్‌లో మురుగు కాలువ దుస్థితి ఇలా..

తీర్చుకోలేక హైరానా పడుతున్నా వాటిని పరిష్కరించడం లేదనే ఆరోపణలున్నాయి.

సత్వరం చేపట్టాల్సిన పనులు

★ వార్డులో 7994 మీటర్ల నిడివితో మురుగు కాలువలు నిర్మించాల్సి ఉండగా ఇంత వరకు 6499 మీటర్ల మురుగు కాలువలు నిర్మించారు. ఇంకా 1495 మీటర్ల దాకా కాలువలు నిర్మించాల్సి ఉంది.

★ 3997మీటర్ల నిడివితో రహదారులుండగా అందులో 567 మీటర్లు తారు రోడ్డు, 2702 మీటర్ల సీసీ రోడ్డు, 295 మీటర్లలో కంకర రహదారులు, 2506 మీటర్ల మట్టి రోడ్లు, 541 మీటర్ల ఫార్మేషన్ రోడ్లున్నాయి.

★ వార్డులో జనవాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను తొలగించి వాటిల్లో నీరు నిలవకుండా ఆ స్థలాల యాజమానులతో చర్యలు తీసుకోవాలి.

★ ఎన్టీఆర్ నగర్‌లో అంతర్గత రహదారులు నిర్మించాలి. రోడ్డు డ్యామ్ వద్ద పైపులతో కూడిన వంతెన నిర్మించాలి. లోతట్టుగా ఉండటంతో వర్షాకాలంలో మాధన్నపేట చెరువు మత్తడి పోస్తే మిగులు నీళ్లన్నీ ఇళ్లలోకి వస్తున్నాయి.

★ పలు వీధుల్లో చెదిరిపోయిన సీసీ రోడ్లను మరమ్మతులు చేయాలి.

★ పలు చోట్ల పైపులైన్ల లీకేజీలతో తాగునీరు వృథాగా పోతోంది. వాటిని నియంత్రించాలి.

★ వార్డులో పైపులైన్ లీకేజీలను అరికట్టి నీటి వృథాను నియంత్రించి బజార్లు బురద కాకుండా చూడాలి

★ పందుల సంచారాన్ని తక్షణమే నియంత్రించాలి.

పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి

కె.వీరస్వామి



తమ కాలనీలో పారిశుద్ధ్యం పనులు సరిగా చేయడం లేదు. వారానికోసారి బజార్లు ఊడుస్తారు. కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కార్మికులు మట్టిని, చెత్తచెదారాన్ని శుభ్రం చేసి రోడ్ల పక్కన పోసిన కుప్పలను వెంటనే ఎత్తిపోయక పోవడంతో ఆ చెత్తంతా చెల్లాచెదురుగా మారి మళ్లీ కాలువల్లో పడుతోంది. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

దోమలతో సతమతమవుతున్నాం

వడ్డె వీరస్వామి, శివనగర్



కాలువలు సరిగా శుభ్రం చేయక పోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. స్థానికంగా పలువురు అనారోగ్యానికి గురయ్యారు. ఇళ్ల మధ్య స్థలాల్లో పిచ్చిమొక్కలు బాగా పెరిగి పోవడంతో వాటి నుంచి పాములు, తేళ్లు ఇళ్లల్లోకి వస్తున్నాయి. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి ఆ మొక్కలను తొలగించి శుభ్రం చేయించడంతో పాటు వర్షాకాలంలో నీళ్లు నిలవకుండా చూడాలి.

సీసీ రోడ్లు వేయించాను

మండల శ్రీనివాస్, 19వ వార్డు కౌన్సిలర్

వార్డులో ఎక్కువగా సిమెంటు రోడ్లు వేయించాం. వాసవి కల్యాణ మండం సందులో రూ.2.5లక్షలతో సీసీ రోడ్డు, కమేలా వద్ద రూ.3 లక్షలతో మురుగు కాలువ, అఖిల్ ఇంటి నుంచి రూ.2.5లక్షలతో సీసీ రోడ్డు, మురుగు కాలువ నిర్మాణం, ఈశ్వరమూర్తి ఇంటి నుంచి సీసీ రహదారికి రూ.4లక్షలు, అంగడి రోడ్డులో రూ.47 లక్షలతో సీసీ రోడ్డు వేయించాం. ఎన్టీఆర్‌నగర్ కాలనీలో పలు చోట్ల మొరం పోయించాను. అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైతే పలు అభివృద్ధి పనులు చేపడతాం.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం



బందంపల్లిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బందంపల్లి(దుగ్గొండి), న్యూస్‌టుడే: నియోజకవర్గ నిధుల కేటాయింపులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం బందంపల్లిలో గురువారం స్మశాన వాటిక నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా సర్పంచి పోరెడ్డి సుభద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బందంపల్లిలో ఉపాధిహామీ పథకంలో శ్మశాన వాటిక నిర్మాణ పనులకు రూ.10 లక్షలు కేటాయించగా పనులకు ప్రారంభోత్సవం చేశారు.

సమస్యలు అధికారులకు వివరించాలి



మాట్లాడుతున్న సంతోష్

మగ్ధుంపురం(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: చెన్నారావుపేట మండల పరిధిలోని మగ్ధుంపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం శిక్షణ కలెక్టర్ సంతోష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లల సామార్థ్యాలను పరిశీలించారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగితెలుసుకున్నారు. స్థానికంగా రికార్డులు తనిఖీ చేశారు. పిల్లలతో పాటలు పాడించి వారితో సరదాగా గడిపారు. అనంతరం స్థానికంగా సిద్దార్థ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయసేవా పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ధ్రువీకరణ పత్రాలు నిలిపివేయాలని వినతి

గూడూరు, న్యూస్‌టుడే: లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. గూడూరులో 144 సెక్షన్ అమలు ఉండడంతో ఆదివాసీ నాయకులు, మహిళలు రహస్యంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై యాసిన్ సంఘటనా స్థలానికి చేరుకుని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పడిగేనాగేశ్వర్‌రావు, మండల బాధ్యులు బాలయ్య సుధాకర్, సారయ్య, ఎర్రమ్మ, నీల, లక్ష్మి, పద్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

చదువుతో పాటు పరిశుభ్రత అలవరచుకోవాలి

గురిజాల(చెన్నారావుపేట), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు పరిశుభ్రత అలవరచుకోవాలని ఎంపీపీ అశోక్ అన్నారు. గురిజాల గ్రామంలో జడ్పీఎస్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంట గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి ఎల్లయ్య, వైస్ ఎంపీపీ భరత్, సొసైటీ అధ్యక్షుడు బండారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. గురిజాల గ్రామంలో శ్మశానవాటిక నిర్మాణ పనులు ఎంపీపీ అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

శివాజీ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

నల్లబెల్లి, న్యూస్‌టుడే: ఛత్రపతి శివాజీ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆరె యువసేన రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ రఘుపతి డిమాండ్ చేశారు. నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం సంఘం ముఖ్య సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో శివాజీ విగ్రహాలు ప్రతిష్ఠించాలని కోరారు.

నర్సంపేట

తెరపై ఈనాడు

నర్సంపేట, న్యూస్‌టుడే: రామ్‌రాజ్ **2 కంట్రీస్**
జయశ్రీ **MCA (మిడిల్ క్లాస్ అబ్బాయి)**
అరవింద **ఒక్క క్షణం**

మేడారం జాతరకు 170 బస్సుల ఏర్పాటు..!

'న్యూస్‌టుడే'తో నర్సంపేట ఆర్టీసీ డీఎం విజయరావు



నర్సంపేట, న్యూస్‌టుడే: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి గడించిన మేడారం జాతరకు నర్సంపేట డిపో నుంచి భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 170 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ విజయరావు తెలిపారు. రెండేళ్లకోసారి సాగే మేడారం జాతరకు ప్రతిసారి నర్సంపేట నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లే భక్తుల శ్రేయస్సు కోరి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు సమకూరుస్తోంది. ఐతే ప్రతిసారి జరిగే జాతరకు రద్దీ పెరుగుతుండటంతో జాతరకు బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అదే రీతిలో ఆర్టీసీకి ఆదాయం పెద్ద మొత్తంలో సమకూరుతోంది. నెలాఖరులో జరిగే మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ పరంగా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు... గత జాతర కంటే బస్సు సర్వీసుల సంఖ్యను పెంచుతున్నారా..? గ్రామీణ ప్రాంతాల నుంచి తల్లుల దర్శనానికి వెళ్లే వారి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారనే వివిధ అంశాలపై నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ విజయరావు 'న్యూస్‌టుడే'కు పలు విషయాలు వెల్లడించారు.

ఇతర డిపోల నుంచి 140 బస్సులు

మేడారం జాతరకు అత్యధిక సంఖ్యలో ప్రయాణికులను తరలించే ఆర్టీసీ డిపోల్లో నర్సంపేట డిపో ఒకటి. గత(పాత) రికార్డులను పరిశీలిస్తే ప్రతి జాతరకు ఈ ప్రాంతం నుంచి మేడారం వెళ్లే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఆర్టీసీ ఆదాయం పెరిగింది. 2016 జాతర కంటే ఈసారి జాతరకు అదనంగా ఐదు వేలకు పైగా ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. ఆ సంఖ్యకు అనుగుణంగా మొత్తం డిపో నుంచి ఈసారి మొత్తం 170 బస్సు సర్వీసులను నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రెండేళ్ల క్రితం జరిగిన జాతరకు డిపో నుంచి 156 బస్సులను నడిపి 36,378 మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాం. ఈసారి జాతరకు ప్రయాణికులను తరలించేందుకు మొత్తం 170 బస్సులు ఏర్పాటు చేస్తున్నాం. వాటిలో 30 బస్సు సర్వీసులు నర్సంపేట డిపోకు చెందినవి కాగా మిగిలిన 140 బస్సులను వివిధ డిపోల నుంచి తీసుకొస్తున్నాం.

ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు

డిపోలో మరో 79 బస్సు సర్వీసులున్నాయి జాతర సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా హైదరాబాద్, నిజామాబాద్, హన్మకొండ, వరంగల్, ములుగు మార్గాల్లో రోజు మాదిరిగానే తిప్పుతాం. గత జాతర కంటే ఈసారి ప్రయాణికుల సంఖ్య పెంపుతో పాటు అదనంగా రూ.5 లక్షల ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. మేడారం జాతర సందర్భంగా ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించాం. షెడ్యూలు ప్రకారం అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

జాతర ప్రయాణికులకు ప్రత్యేక ఏర్పాట్లు

వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లే ప్రయాణికులంతా నర్సంపేట బస్టాండ్‌కు వస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్టాండ్ ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. బస్టాండ్ ఆవరణలో షామియానా ఏర్పాటుతో పాటు శుద్ధి చేసిన తాగునీరు, ప్రస్తుతం ఉన్న మరుగు దొడ్లతో పాటు తాత్కాలిక మరుగు దొడ్లు ముఖ్యంగా మహిళా ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన వసతులు ఏర్పాటు చేస్తాం. మేడారం జాతరకు వెళ్లే ప్రయాణికుల కోసం రెండు టికెట్ కౌంటర్లు ఏర్పాటుచేస్తాం. గత జాతర సమయాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా కార్యాచరణను రూపొందించుకుంటున్నాం. మేడారం జాతర సందర్భంగా బస్సుల కండిషన్ బాగా ఉండేలా నెల రోజుల నుంచి మెకానిక్ విభాగానికి సంబంధించిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాం. జాతర జరిగే నాలుగు రోజుల్లో అవసరమైతే నర్సంపేట-ములుగు మార్గంలో సంచార మెకానిక్ వాహనాలు ఏర్పాటు చేస్తాం.

కొత్తగూడలో కౌంటర్ ఎత్తివేత

మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం అటవీ ప్రాంతమైన కొత్తగూడ మండల కేంద్రంలో గత రెండు జాతర సమయాల్లో మేడారం కౌంటర్‌ను ఏర్పాటు చేసి ఆ మండల గ్రామాల ప్రజలు అక్కడే బస్సుల్లో ఎక్కి జాతరకు తరలించారు. దాని వల్ల ప్రయాణికులపై ఛార్జీల భారం పడుతున్నందున ఈసారి కొత్తగూడలో మేడారం జాతర కౌంటర్‌ను ఎత్తి వేస్తున్నాం. అక్కడ కౌంటర్ ఏర్పాటుతో ప్రయాణికులకు, సంస్థకు పెద్దగా ప్రయోజనం లేకపోగా భారమవుతోంది. ఈసారి జాతరకు కొత్తగూడ మండల గ్రామాల భక్తులు నర్సంపేటకు వచ్చి బస్సులు ఎక్కాలి. మేడారం వెళ్లే అటవీ గ్రామాల ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా నర్సంపేట, కొత్తగూడ మార్గంలో బస్సులను ఏర్పాటు చేస్తాం. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతాం. నెక్కొండ మార్గంలో వచ్చే ప్రయాణికుల కోసం నర్సంపేట-నెక్కొండ మార్గంలో బస్సులను నడుపుతాం. నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులోని నాగరాజుపల్లి లో జరిగే మద్దిమేడారం జాతరకు బస్సును తిప్పేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

సంక్రాంతి నుంచి మేడారం బస్సులు ప్రారంభం

రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచే గాక తమిళనాడు ప్రాంతాల పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, నుంచి కూడా భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. సంక్రాంతి పండుగ నుంచి మేడారం జాతరకు బస్సులను నడుపుతాం. మేడారం జాతరకు వెళ్లే వారంతా ముందుగా వేములవాడ పుణ్యక్షేత్రానికి వెళ్లడం ఆనవాయితీ. గత నెల రోజుల నుంచి వేములవాడకు వెళ్లే వారి సంఖ్య పెరగడంతో ఇప్పటికే నర్సంపేట బస్టాండ్ నుంచి రెండు సర్వీసులను వేములవాడకు నడుపుతున్నాం. రద్దీ పెరిగితే మరో బస్సు సర్వీసులను పెంచుతామని వివరించారు.

సంక్షిప్త సమాచారం

నర్సంపేట: ● అడ్తి వ్యాపారుల దోపిడీ నుంచి అన్నదాతలను కాపాడటంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు విఫలమయ్యారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. నర్సంపేటలోని ఆ పార్టీ కార్యాల యంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

● ఆరె సామాజిక వర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా సంస్థ(కార్పొరేషన్)ను ఏర్పాటు చేయాలని ఆసంఘం యువజన ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు రఘుపతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నర్సంపేట నగరపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన ఆసంఘం డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

● ఎన్నికల సమయంలో పేదలకు తెరాస నాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటి సాకులతో కాలయాపన చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని సీపీఎం పట్టణ కార్యదర్శి రమేశ్ ఆరోపించారు. నర్సంపేటలో ప్రదర్శన జరిపి అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో రవికి అందజేశారు

● నర్సంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగో విడత కంటి శస్త్ర చికిత్సల్లో భాగంగా 12 మందిని వరంగల్‌లోని కంటి ఆసుపత్రికి తరలించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

చెన్నారావుపేట: ● రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ టీఎస్‌సీపీఎస్‌ఈ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదిన గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన ఆయుత ధర్మదీక్షను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు శీలం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి నీలం రమేష్ విజ్ఞప్తి చేశారు. గురువారం మండల కేంద్రంలో గోడపత్రికను ఆవిష్కరించారు.

● దళితుల భూములను ఆక్రమిస్తే సహించేది లేదని మాలమహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్యాంరాజు అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. .

● జాతీయ సేవా పథకంలో భాగంగా చెన్నారావుపేట మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో విద్యార్థులు గత మూడు రోజులుగా వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. గురువారం హరితహారం, ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

దుగ్గొండి: ● మహిళల ఆత్మగౌరవానికి పరిసరాల పరిశుభ్రతకు ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో పల్లవి అన్నారు. తొగర్రాయిలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో నిర్మాణ పనులు చేపట్టిన మరుగుదొడ్డి నిర్మాణ పనులను గురువారం పరిశీలించిన సందర్భంగా ఎంపీడీవో పల్లవి మాట్లాడారు.

● మండలంలోని చాపలబండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. సీడీఎఫ్ నిధులు రూ.5 లక్షలు కేటాయించగా నిర్మాణ పనులను ప్రారంభించారు.

నల్లబెల్లి: ● నల్లబెల్లి మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి, నాగరాజుపల్లి జంట గ్రామాల్లో తెరాస పార్టీ గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ముత్యాల సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా మామిండ్ల అమరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా ఏడాకుల మాదవ్, కోశాధికారిగా ముస్కు బుచ్చిరెడ్డిలు ఎన్నికయ్యారు.

విధుల్లో ఒక్కరే..!

దర్పణం

ఖానాపురం, న్యూస్‌టుడే: ఖానాపురం పీహెచ్‌సీలో గురువారం మధ్యాహ్నం వైద్యులు, పర్యవేక్షకుడు, స్టాఫ్‌నర్సు, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య సహాయకులు ఎవరూ అందుబాటులో లేరు. కేవలం ఏపీఎం(సహాయ పారామెడికల్) రమణారెడ్డి ఒక్కరే విధుల్లో ఉన్నారు. దీంతో ఆ సమయంలో ఆసుపత్రికి రోగులు పలు ఇబ్బందులు పడ్డారు. అనంతరం ఆరోగ్య సహాయకులు భాస్కర్, రాంప్రసాద్‌లు వచ్చారు. ఏక కాలంలో 12 మంది ఏఎన్‌ఎంలు శిక్షణకు వెళితే రోగుల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నించారు. దీనిపై వైద్యాధికారి విపిన్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాను క్యాన్సు చేసి జిల్లా కార్యాలయానికి వచ్చానని మరో వైద్యుడు సెలవులో ఉన్నారని చెప్పారు. ఏఎన్‌ఎంలు శిక్షణకు వెళ్లారన్నారని పేర్కొన్నారు..



ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉన్న ఏపీఎం

వైభవంగా శోభాయాత్ర

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేటలో గురువారం రామానుజస్వామి శోభాయాత్ర వైభవంగా జరిగింది. వికాస తరంగిణి నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు చెందిన భక్తులు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య శోభాయాత్రను నిర్వహించారు. స్థానిక వరంగల్ క్రాస్ రోడ్డు కూడలిలో ప్రారంభమైన ప్రదర్శన అంబేడ్కర్ కూడలి దాకా సాగింది. కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం వాసవి కళ్యాణ మండపంలో శ్రీరామ పాదుకా పట్టాభిషేకం కార్యక్రమం ఘనంగా జరిగింది.



శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

'తెరాస పాలనలో దళితులకు అన్యాయం'

ముత్తోజిపేట(నర్సంపేట రూరల్) న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతి కోసం అందిస్తున్న కార్పోరేషన్ రుణాలను కేవలం తెరాస కార్యకర్తలకే అందిస్తున్నారని, ఇతర పార్టీలకు చెందిన దళితులు అర్హులు కారా అని వైకాపా యువజన రాష్ట్ర బాధ్యులు బూర సుమన్‌గౌడ్ ప్రశ్నించారు. నర్సంపేట మండలం ముత్తోజిపేట గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సుమన్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ఇతర పార్టీలకు చెందిన దళితులకు అన్యాయం చేస్తూ కొందరు అధికార పార్టీ నాయకులు కేవలం తెరాసకు చెందిన కార్యకర్తలకే రుణాలు మంజూరు చేసేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా అధికారులు స్పందించి నిజమైన అర్హులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రశాంత్, అశోక్, రాజు, రహీం, అజార్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

తొర్రూరు టౌన్: ✦ రామకృష్ణ కళామందిర్: **MCA మిడిల్ క్లాస్ అబ్బాయి** ✦ అశ్విని కళామందిర్: **ఒక్క క్షణం** ✦ వెంకటేశ్వర కళామందిర్: **మాతంగి**
పాలకుర్తి: ✦ తిరుమల పిక్చర్ ప్యాలెస్: **MCA మిడిల్ క్లాస్ అబ్బాయి**

పాలకుర్తి

గ్యాస్ సమాచారం

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరులోని తిరుమల భారత్‌గ్యాస్ ఏజెన్సీలో జనవరి 1వ తేది వరకు బుక్‌చేసుకున్న వారికి ఏజెన్సీ పరిధిలోని తొర్రూరు, నెల్లికుదురు, మరిపెడ, కేసముద్రం, పాలకుర్తి మండలాల వినియోగదారులకు శుక్రవారం సిలిండర్‌లను సరఫరా చేస్తామని గ్యాస్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

సావిత్రిబాయిపూలే ఆశయసాధనకు పాటు పడాలి

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: నేటి సమాజంలో మహిళలపై లింగవివక్ష చూపడం విచారకరమని ఎంఈవో ఎం.బుచ్చయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం వందేమాతరం ఫౌండేషన్‌లో శ్రీవాణి ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ సొసైటీ కరస్పాండెంట్ నాగవాణి ఆధ్వర్యంలో లింగవివక్షపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఎంఈవో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయిపూలే ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అకడమిక్ సమన్వయకర్త శ్రీనివాస్, మహిళా ఉపాధ్యాయులు హైమావతి, సువర్ణ, పార్వతి, అరుణ, సావిత్రి, వలంటీర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన


రహదారిని శుభ్రం చేస్తున్న బాలవికాస ప్రతినిధులు

చింతలపెల్లి(తొర్రూరు), న్యూస్‌టుడే: బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం చింతలపెల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు రహదారులపై ఊడ్చి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి జిలుకర నాగభూషణం, బాల వికాస సంస్థ మండల కోఆర్డినేటర్ వై.రమ, సంస్థ ప్రతినిధులు కవిత, నాగేశ్వర్‌రావు, ప్రభాకర్, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: మూణ్నెళ్లలో ఎస్సీ వర్గీకరణ అమలుచేస్తామన్న భాజపా ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడిచినా హామీని అమలుచేయకపోవటం విచారకరమని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వేల్పుల రమేష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ గురువారం సంఘం ప్రతినిధులు తహసీల్దార్ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. సంఘం ప్రతినిధులు బచ్చలి వెంకన్న, యాకయ్య, జగన్, వీరస్వామి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎస్‌బీఐ మేనేజర్

పెద్దవంగర: పెద్దవంగరలోని ఎస్‌బీఐ మేనేజర్‌గా రాజ్‌కిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల జిల్లాలో పని చేసిన ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన మేనేజర్ సంతోష్‌కుమార్ ఏటూర్‌నాగారం ఎస్‌బీఐశాఖకు బదిలీపై వెళ్లారు. రాజ్‌కిరణ్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తామన్నారు. బ్యాంక్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

దొడ్డుబియ్యం అన్నం తినేదెలా?

అంగన్‌వాడీకేంద్రాల్లో చిన్నారులు, మహిళల అవస్థలు


ముద్దగా మారిన అన్నం

పాలకుర్తి, న్యూస్‌టుడే: పాలకుర్తి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డుబియ్యంతో అన్నం వండి పెడుతున్నారు. ముద్దగా మారుతున్న అన్నం తినలేక చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్న ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు ఎందుకు సరఫరా చేయడం లేదని బాలింతలు, గర్భిణులు ప్రశ్నిస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీ కేంద్రాలకూ సన్నబియ్యం సరఫరా చేస్తామని అన్నారు. కానీ ఇంతవరకు ఆ హామీ ఆచరణకు నోచుకోలేదు.

కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల పరిధిలో మొత్తం 182 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిలో 13 మినీ కేంద్రాలు ఉన్నాయి. ఆర్నెల్ల నుంచి ఏడాది లోపు వయస్సున్న చిన్నారులు 813 మంది ఉండగా, ఏడాది నుంచి మూడేళ్లలోపు వయస్సున్న చిన్నారులు 2160 మంది ఉన్నారు. బాలింతలు 790 మంది, గర్భిణులు 788 మంది ఉన్నారు. వీరికి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంతో పాటు దొడ్డుబియ్యంతో వండిన భోజనం పెడుతున్నారు. ముద్దగా మారుతున్న భోజనాన్ని తినలేకపోతున్నామని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

దొడ్డు బియ్యం అరగడం లేదు :

రమ్య, పాలకుర్తి



అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే దొడ్డుబియ్యం తినలేకపోతున్నాం. రెండు, మూడు ముద్దలు తిన్నా అవి అరగడం లేదు. బియ్యం లావుగా ఉండటంతో సరిగా ఉడకడం లేదు. అన్నాన్ని వదిలిపెట్టిపోతున్నాం. పాలు, గుడ్లు మాత్రమే తీసుకెళుతున్నాం. సన్నబియ్యం వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఎప్పుడు వస్తాయో తెలియడం లేదు. అప్పటివరకు ఈ బియ్యం తినాలంటే ఇబ్బందిగా ఉంది.

కడుపునొప్పి వస్తోంది :

కీర్తిమున్ని, కోతులబాద



దొడ్డు బియ్యంతో వండిన అన్నం తింటే కడుపునొప్పి వస్తోంది. దీంతో తినలేకపోతున్నాం. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు అధికారులకు విన్నవించాం. ఇంతవరకు సన్నబియ్యాన్ని సరఫరా చేయలేదు. మేమే తినలేకపోతే చిన్నారులు ఈ అన్నాన్ని ఎలా తింటారు?. తక్షణమే అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేయాలి.

వద్దంటున్నారు.. ఏం చేయాలి:

నిర్మల, అంగన్‌వాడీ కార్యకర్త

మా కేంద్రంలో సుమారు 30 మంది చిన్నారులతోపాటు బాలింతలు, గర్భిణులున్నారు. 50 కిలోల బియ్యం 12 రోజుల వరకు వస్తుంది. అన్నం ముద్దగా మారుతుండడంతో ఎవరూ సరిగ్గా తినడం లేదు. అందరూ సన్నబియ్యం కావాలంటున్నారు. గుడ్లు, పాలు మాత్రమే తీసుకెళుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించాం.

ప్రభుత్వం సరఫరా చేయడం లేదు :

బాలత్రిపుర సుందరి, కొడకండ్ల ప్రాజెక్టు అధికారి

ప్రభుత్వం ఇంతవరకు అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యాన్ని సరఫరా చేయలేదు. దొడ్డుబియ్యం భోజనాన్ని ఎవరూ సరిగ్గా తినడం లేదని ఇప్పటికే అన్ని కేంద్రాల నుంచి ఫిర్యాదులొచ్చాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు పలుమార్లు తెలియజేశాం.

ఎన్‌ఆర్‌ఐ ప్రజాహిత సేవలు ప్రశంసనీయం

డీఎస్పీ రాజారత్నం


కేక్ కోస్తున్న డీఎస్పీ రాజారత్నం

చెర్లపాలెం (తొర్రూరు), న్యూస్‌టుడే: ప్రవాస భారతీయుడు అనుమాండ్ల రాజేందర్‌రెడ్డి చెర్లపాలెం గ్రామాభివృద్ధికి చేపడుతున్న ప్రజాహిత సేవలు ప్రశంసనీయమని డీఎస్పీ జి.రాజారత్నం అన్నారు. రాజేందర్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో మహంకాళి బుచ్చయ్య అధ్యక్షతన కేక్ కోసి మిఠాయిలను పంపిణీ చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.25 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామంలో రెండుపడకగదుల ఇళ్లు, శ్మశాన వాటిక, గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, డిజిటల్ గ్రంథాలయ ఏర్పాటుకు చేయూతనిస్తున్న రాజేందర్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. సర్పంచి సింగారపు ముత్తయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఎం.వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎంసీ ఛైర్మన్ పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల పనితీరు పరిశీలన


మహిళా సంఘాల సభ్యులతో సమావేశమైన హిమాచల్‌ప్రదేశ్ సభ్యులు

రాయపర్తి, న్యూస్‌టుడే: మండలంలోని మహిళా సంఘాల పనితీరును గురువారం హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన ఎన్‌ఐఆర్‌డీ బీపీఎంల బృందం సభ్యులు పరిశీలించారు. రాయపర్తిలో పలు గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. సంఘాల ఏర్పాటు, పుస్తకాలు రాయడం, బ్యాంకు రుణాలతో వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న తీరును తెలుసుకున్నారు. ఇక్కడ మహిళా సంఘాల వ్యవస్థను పరిశీలించి తమ రాష్ట్రంలోనూ సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డీఆర్‌డీవో పరమేశ్వర్ మాట్లాడుతూ పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. సంఘాలను మరింత సమర్థంగా నిర్వహించి ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ పృథ్వీరాజ్, ఏపీఎం రమాదేవి, హిమాచల్‌ప్రదేశ్ సభ్యులు పులీందర్‌సింగ్, బల్‌దేవ్‌సింగ్, పద్మరాజు, సత్యదేవి తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

మూఢనమ్మకాలపై కళా ప్రదర్శన

పెద్దతండా(పాలకుర్తి), న్యూస్‌టుడే: మూఢనమ్మకాలను నిర్మూలించాలని వర్ధన్నపేట ఏసీపీ మధుసూదన్ అన్నారు. పోలీస్ కళాజాగృతి ఆధ్వర్యంలో గురువారం బమ్మెర శివారులోని పెద్దతండాలో మూఢనమ్మకాలపై కళా ప్రదర్శన నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ కరుణాసాగర్ రెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు, భావ్‌సింగ్, ప్రకాశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ బదిలీని రద్దు చేయాలని వినతి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: జనగామ కలెక్టర్‌గా పని చేసిన శ్రీదేవసేన బదిలీని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గట్టు ప్రసాద్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పలువురు తెదేపా నాయకులతో కలిసి గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో విశ్వప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కలెక్టర్ బదిలీని రద్దు చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలన్నారు. తెదేపా బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి బైరు బాబు, పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

పాలకుర్తి

నేటి నుంచి ఎన్ఎస్ఎస్ శిబిరం

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: నేటి నుంచి ఈనెల 12వ తేదీ వరకు చీకటాయపాలెంలో సమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కె.రఘునాథరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కార్యక్రమ సమన్వయకర్త ఎస్.జ్యోతి, సీఐ చేరాలు హాజరవుతారన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో

కొడకండ్ల,న్యూస్‌టుడే: మొండ్రాయిలోని జనగాం-సూర్యాపేట ప్రధాన రహదారిపై గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేశారు. మందకృష్ణను విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎడెల్లి సోమశేఖర్ అన్నారు. రాస్తారోకోతో రహదారికి ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం రాస్తారోకో విరమించారు. నిరసనలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షుడు వల్లూరి మధు, మండలశాఖ అధ్యక్షుడు బాకి నవీన్ పాల్గొన్నారు.

రాయపర్తి, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందికట్ల విజయ్ మాట్లాడుతూ అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణకు కృషి చేయాలన్నారు. మంద కృష్ణను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్, ఉపాధ్యక్షుడు దాసరి వెంకన్న, నాయకులు వశపాక మహేందర్, బాబు, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మొండ్రాయిలో రాస్తారోకో చేస్తున్న నాయకులు

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: దేవరుప్పులలోని జనగామ-సూర్యాపేట రహదారిపై గురువారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను విడుదల చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలన్నారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనను విరమింపజేశారు. వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. నిరసనలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ, దండు మధార్, మబ్బు ఉదయ్, ఉప్పుల హరీష్, బట్ట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.


రాయపర్తిలో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


దేవరుప్పులలో ..

అవార్డు గ్రహీతకు సన్మానం


అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

తొర్రూరు టౌన్, న్యూస్‌టుడే: తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మర్శకట్ల అనిల్‌కుమార్ రాష్ట్రస్థాయి సావిత్రిబాయి పూలే అవార్డు పొందిన సందర్భంగా గురువారం కళాశాలలో ఆయనను ప్రిన్సిపల్ జానయ్య, అధ్యాపకులు శాలువాతో సన్మానించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సామాజిక సేవ చేసేవారికి సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కుమారస్వామి, చారి, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జంగా పరామర్శ

మహబూబ్‌నగర్(రాయపర్తి), న్యూస్‌టుడే: మహబూబ్‌నగర్ గ్రామంలో మృతి చెందిన పెండ్లి కొంరమ్మ కుటుంబ సభ్యులను గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు ఆమ్యానాయక్, నాయకులు సరికొండ శ్రీనివాస్‌రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, చెవ్వ కాశీనాదం, ముద్రబోయిన వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: దేవరుప్పులకు చెందిన కారుపోతుల యాకయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి జంగా రాఘవరెడ్డి సందర్శించారు. పూలమాల వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి ఉప్పలయ్య, సురేష్ బాబు, ధర్మారెడ్డి, శ్రీరాములు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండుపడకగదుల ఇళ్ల నిర్మాణం పరిశీలన

దేవరుప్పుల రూరల్, న్యూస్‌టుడే: దేవరుప్పులలో నిర్మిస్తున్న రెండుపడకగదుల ఇళ్లను గురువారం టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఏదునూరి వెంకట్రాజం, సింగారపు రమేష్, చొప్పరి బాలస్వామి, పయ్యంల భిక్షపతి పరిశీలించారు. ఇళ్ల పునాదులు రోడ్డు ఎత్తుకంటే దిగువన ఉన్నాయని, వాటి ఎత్తు పెంచాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత కొరవడిందన్నారు. అన్ని వీధుల్లో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు స్పందించకపోతే ఆందోళన చేస్తామన్నారు.


ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న టీమాస్ సభ్యులు

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

గూడూరు(పాలకుర్తి), న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాల్లో ఎన్‌సీసీ కేడెట్ల పాత్ర కీలకమని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్‌సీసీ అధికారులు స్వప్నేశ్, పాల్కనర్ అన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా వారు గురువారం గూడూరులో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో ఎన్‌సీసీ కేడెట్లకు అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ అధికారి విజయహరి పాల్గొన్నారు.


విద్యార్థులకు సూచనలిస్తున్న అధికారి స్వప్నేశ్

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

కొడకండ్ల,న్యూస్‌టుడే: కొడకండ్ల మండలం పాఖాలకు చెందిన ఓ వివాహిత కనిపించడం లేదంటూ ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భర్తతో కలిసి మంగళవారం హన్మకొండలోని ఆసుపత్రికి వెళ్లిన తన కుమార్తె అదృశ్యమైందని, బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నాడు.

‘పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు’

రాయపర్తి, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గోదగాని రవి అన్నారు. రాయపర్తిలో గురువారం ఎంసీపీఐ(యూ) కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రవి మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయన్నారు. దేశ ఉత్పత్తి రంగంలో ప్రధాన భూమిక యువతదే అన్నారు. ఈనెల 7న గీసుకొండలో జిల్లా యువజన మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంద రవి, సుల్తాన సారయ్య, నాయకులు ఆరెల్లి ఎల్లయ్య, మంద వీరస్వామి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవి

నేటి నుంచి గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

కొడకండ్ల,న్యూస్‌టుడే: కొడకండ్ల, పెద్దవంగర మండలాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నేటి నుంచి గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో కవికుమార్ తెలిపారు. ఈ నెల 5న నర్సింగాపురం, 6న ఏడునూతుల, 8న పాఖాల, 9న కొడకండ్ల, 10న మొండ్రాయి, 11న రామవరం, 12న లక్ష్మక్కపల్లి, 16న రామన్నగూడెం, 17న రంగాపురం, 18న గంట్లకుంట, 19న పోచంపల్లి, 20న అవుతాపురం, 22న రేగుల, 23న ఉప్పరిగూడెం, 24న పెద్దవంగర, 25న వడ్డెకొత్తపల్లి, 27న కొరిపల్లి పంచాయతీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

7 నుంచి క్రీడోత్సవాలు

నాగపురి(చేర్యాల), న్యూస్‌టుడే: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చేర్యాల మండలం నాగపురిలో ఈనెల 7 నుంచి క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఒక ప్రకటనలో తెలిపింది. క్రికెట్, వాలీబాల్, క్యారమ్, చెస్ పోటీలు ఉంటాయని, ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్టు పేరును ఈనెల 6లోపు నమోదు చేసుకోవాలని కోరారు.

పాఠశాలల తనిఖీ

బొమ్మకల్, చిట్యాల(పెద్దవంగర), న్యూస్‌టుడే: చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాల, బొమ్మకల్ ప్రాథమిక పాఠశాలను గురువారం మహబూబాబాద్ జిల్లా పాఠశాల పర్యవేక్షణ కమిటీ సభ్యులు రవీందర్‌రెడ్డి, యాకాంతం తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, రికార్డులు, హాజరుపట్టికలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, తరగతి గదులను పరిశీలించారు. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, శంకర్, సురేందర్, సాయిలు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా సదరం క్యాంపులు నిర్వహించాలి

జనగామ టౌన్, న్యూస్‌టుడే: వికలాంగులకు సదరం ధ్రువీకరణ పత్రాల జారీ కోసం ప్రతి నెలా సదరం క్యాంపులను నిర్వహించాలని వికలాంగుల హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల గణేశ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సూర్యాపేట రహదారి వద్ద త్వరలో ఏర్పాటు చేయనున్న డాక్టర్ లూయిస్ బ్రెయిలీ విగ్రహం స్థలం వద్ద బ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించారు. పాముకుంట్ల చందు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిట్ల గణేశ్ మాట్లాడుతూ సదరం క్యాంపులు నెలనెలా నిర్వహించి వికలాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో వికలాంగుల సమస్యలను నమోదు చేసేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఉప్పరి వేణు, మైసమ్మ, బండవరం శ్రీదేవి, నర్సిరెడ్డి, చక్రపాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

భూపాలపల్లి:	✦ ఊర్వశి- MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
	✦ ఆనంద్ - 2 కంట్రీస్
గణపురం:	✦ లక్ష్మి శ్రీనివాస - MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

గ్యాస్ సమాచారం

భూపాలపల్లి, న్యూస్‌టుడే: సింగరేణి సూపర్‌బజారులో ఈనెల 2లోపు నమోదు చేసుకున్న వారికి శుక్రవారం సిలిండర్లు పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవా గ్యాస్ ఏజెన్సీలో ఈనెల 3లోపు నమోదు చేసుకున్న వారికి కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకుడు తెలిపారు.

ఖాతాదారుల ఆందోళన

గణపురం, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రాబ్యాంక్ ముందు గురువారం ఖాతాదారులు కాస్సేపు ఆందోళన చేశారు. నగదు రూ.10వేలకు మించి బ్యాంకర్లు ఇవ్వడం లేదు. దీంతో పలువురు బ్యాంకు ముందు ఆందోళన చేశారు. ఆసుపత్రులకు వెళ్లాలని కొందరు, ఇతర అవసరం ఉందని మరికొందరు, ఇంటి నిర్మాణాలకు కావాలని ఇంకొందరు వాపోయారు.

విద్యార్థులకు పెన్నుల అందజేత

పెద్దకోడెపాక(శాయంపేట), న్యూస్‌టుడే: పెద్దకోడెపాకలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఇర్సవడ్ల రాజు గురువారం విద్యార్థులందరికీ రూ.1500 విలువ చేసే పెన్నులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు బద్దం సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, రంగారెడ్డి, సదయ్య, సదానందం, రాజేష్, మొగిలి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా దేవేందర్‌నాయక్

భూపాలపల్లి, న్యూస్‌టుడే: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షుడిగా చిట్యాల మండలం బావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన అజ్మీరా దేవేందర్‌నాయక్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య కోట్యానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

'మాదిగలను మోసం చేస్తున్న ప్రభుత్వం'

శాయంపేట, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను తెరాస ప్రభుత్వం మోసం చేస్తుందని మాదిగ యువసేన మండల అధ్యక్షుడు పెంబర్తి భరత్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మాదిగల జీవితాలు బాగుపడుతాయని అనుకుంటే సీఎం కేసీఆర్ వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని, అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో మాదిగల సత్తా చూపిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, సుమన్, నవీన్, శ్రీకాంత్, సురేష్‌లు పాల్గొన్నారు.

ముదిరాజ్ సమస్యలు పరిష్కరించాలి

రేగొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ముదిరాజ్ సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మారబోయిన ధనుంజయ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురవారం ఆసంఘం ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి సహకారం అందించాలన్నారు. భద్రయ్య, సుధాకర్, నరేశ్, సాంబయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నాపురం(రేగొండ), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీరాముల మల్లయ్య అన్నారు. చెన్నాపురంలోని పేదలకు గురువారం గ్రామ సర్పంచి రమేశ్ అధ్యక్షతన దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంకా ఎవరికైనా గ్యాస్ కనెక్షన్లు లేకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం 60 మందికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఝాన్సీ, సిబ్బంది మహేందర్, కుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'

మొగుళ్లపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రమేష్ డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉపవాస దీక్షకు మద్దతుగా మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారానికి రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని దిల్లీకి పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అర్జున్, అధికార ప్రతినిధి సారంగపాణి, నాయకులు రమేష్, దేవాకర్, భాస్కర్, అశోక్, కుమార్, రత్నం, వేణు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కలగానే పీహెచ్‌సీ నిర్మాణం

➠ గ్రామంలో తిష్టవేసిన సమస్యలు ➠ పట్టించుకోని పాలకులు

జనాభా:	5560
ఓటర్లు:	3437
అంగన్‌వాడీ కేంద్రాలు:	6
పాఠశాలలు:	3
చెరువులు:	1
కుంటలు:	3
చేతి పంపులు:	25
పని చేయనివి:	11

రేగొండ, న్యూస్‌టుడే: రేగొండ మండలం భాగిర్థిపేట గ్రామంలో సమస్యలు తిష్ట వేశాయి. ప్రజలను సతమతం చేస్తున్నాయి. అభివృద్ధికి నోచుకోకుండా చేస్తున్నాయి. అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కలగానే మిగిలిపోయింది. భాగిర్థిపేట గ్రామం మండలంలోనే పెద్దది. ఒక పెద్ద చెరువు, మూడు కుంటలు ఉన్నాయి. 95 శాతం వ్యవసాయ కుటుంబాలే. దీనికి ఆరెపల్లి, గొల్లపల్లి, కొత్తపల్లి, దుంపిల్లపల్లి శివారు పల్లెలు.

అంతర్గత సమస్యలెన్నో..

గ్రామంతో పాటు నాలుగు శివారు పల్లెలతో కలిపి 20 వాడలు ఉన్నాయి. ఇందులో కేవలం ఐదు కాలనీల్లోనే సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించారు. మిగతా వాడల్లో లేకపోవటంతో ఇళ్ల నుంచి నిత్యం వచ్చే వ్యర్థ జలం రోడ్లపై పారుతోంది. సుమారు రూ.2 కోట్ల నిధులు మంజూరైతేనే కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తవుతాయని గ్రామస్థులు చెబుతున్నారు. దుంపిల్లపల్లి- పోచంపల్లి గ్రామాల మధ్య రోడ్డు సరిగా లేదు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. గ్రామంలో ఉన్న మురుగు కాలువను శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయింది.


దుంపిల్లపల్లి-పోచంపల్లి గ్రామాల మధ్య ఉన్న మట్టిరోడ్డు

శిలాఫలకానికే పరిమితం

మండలంలోనే భాగిర్థిపేట పెద్ద గ్రామం కావడంతో 2014లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసింది. ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్మాణానికి అప్పటి చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన ఓడిపోవటంతో పీహెచ్‌సీ నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. ఇప్పటికైనా స్పీకర్, పాలకులు దృష్టి సారించి వెంటనే పీహెచ్‌సీ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పీహెచ్‌సీ నిర్మాణం పూర్తయితే భాగిర్థిపేట, ఆరెపల్లి, గొల్లపల్లి, దుంపిల్లపల్లి, గూడెపల్లి, పోచంపల్లి, కొడవటంచ, లింగాల, కాకర్లపల్లి, రామన్నగూడెంతండా, భాగిర్థిపేట క్రాస్ రోడ్‌లోని ప్రజలకు మేలు జరుగుతుంది. మెరుగైన వైద్య సేవలు అందుతాయి.

అద్దె భవనాల్లోనే అంగన్‌వాడీలు

5,560 జనాభా ఉండటంతో ప్రభుత్వం ఆరు అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేసింది. ఒక్కదానికి శాశ్వత భవనం లేదు. దీంతో మూడు ప్రభుత్వ పాఠశాలల్లో, మరో మూడు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఎక్కడా సరైన సౌకర్యాలు లేవు. దీంతో పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఎర్రబస్సు ఎప్పుడు వస్తుందో

రేగొండ మండల కేంద్రానికి కేవలం ఆరు కిలోమీటర్లు, భూపాలపల్లి- పరకాల ప్రధాన రహదారికి నాలుగు కిలోమీటర్ల దూరంలో బాగిర్థిపేట ఉంది. కానీ గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడం లేదు. బస్సు కావాలని గ్రామస్థులు ఎప్పటి నుంచి కోరుతున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమారు వినతిపత్రాలు ఇచ్చారు. అయినా పట్టింపు లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. పాలకులు, అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని బస్సు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బస్సు సదుపాయం లేకపోవటంతో పాఠశాల, కళాశాల విద్యార్థులు ఆటోల్లో వెళ్లివస్తున్నారు. వీరిపై రవాణా భారం పడుతోంది.


రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

పారని ఎస్సారెస్పీ కాలువ

గ్రామంలోని సాగు భూములకు నీరు అందించడానికి గ్రామం మీదుగా ఎస్సారెస్పీ కాల్వను తవ్వించారు. కానీ ఒక్క రోజు కూడా నీరు పారలేదని రైతులు వాపోతున్నారు. తమ భూముకలు చుక్క నీరు రాలేదని చెబుతున్నారు. గ్రామంలో 4,199 ఎకరాల వ్యవసాయ భూములు ఉండగా అందులో 3,400 ఎకరాల్లో సాగు అవుతుంది. సుమారు 700 ఎకరాలు రామన్నగూడెం పెద్ద చెరువు కింద, మరో మూడు కుంటల కింద 145 ఎకరాలు సాగు అవుతుంది. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు వస్తే మరో 500 ఎకరాలు సాగులోకి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

బంగారు తెలంగాణే లక్ష్యం

రేగొండ, న్యూస్‌టుడే: బంగారు తెలంగాణే లక్ష్యంగా తెరాస పని చేస్తోందని రాష్ట్ర యువజన నేత సిరికొండ క్రాంతికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షుడు ఉమేశ్‌గౌడ్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రాంతికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెరాస ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలనే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకునేందుకు స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో సీసీ రోడ్లు, అదనపు తరగతి గదులు, తాగు నీటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అనంతరం సుల్తాన్‌పురం గ్రామానికి చెందిన పలువురు తెరాసలో చేరగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సాయిలు, ఉపసర్పంచి లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా,మండల నేతలు చందు, సంతోశ్, రమేశ్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సురేశ్, కృష్ణారావు, వరదరాజు పాల్గొన్నారు.


తెరాసలో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పుతున్న క్రాంతికుమార్

ప్రభుత్వానివి రైతు వ్యతిరేక విధానాలు

మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి

నైన్‌పాక(చిట్యాల), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం నైన్‌పాక, వరికోల్‌పల్లి, కొత్తపల్లి గ్రామాల్లో గడప గడపనకు రమణన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ పాలనపై ప్రజలు విసుగెత్తి ఉన్నారన్నారు. రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు గొర్రెసాగర్, పర్లపెల్లి భద్రయ్య, చిలువేరు సంతోష్, సుదర్శన్, అశోక్, సాంబయ్య, అయిలయ్య, రవీందర్, దేవేందర్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'హామీలను నెరవేర్చడంలో విఫలం'

రేగొండ, న్యూస్‌టుడే: తెరాస ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మహేందర్ అధ్యక్షతన పార్టీ కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ..తెరాస ప్రభుత్వం ఎంత మందికి రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేసిందో తెలియజేయాలన్నారు. ఎంత మందికి మూడు ఎకరాలు పంపిణీ చేసిందో చెప్పాలన్నారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి ఆమె కేలండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు శంకర్, జిల్లా, మండల నేతలు పాపిరెడ్డి, భిక్షపతి, జలేందర్‌రెడ్డి, అనురూప్‌రెడ్డి, రమేశ్, దేవేందర్, కర్ణాకర్‌రెడ్డి, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.


కేలండర్లను ఆవిష్కరిస్తున్న గండ్ర జ్యోతి

భూపాలపల్లి

డీటీపీ, మల్టిమీడియా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, న్యూస్‌టుడే: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కంప్యూటర్ డీటీపీ, కంప్యూటర్ మల్టీ మీడియా కోర్సుల్లో శిక్షణకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పర్సనల్ డీజీఎం బి.హన్మంతరావు కోరారు. ఈ నెల 8 లోగా ఆర్జీ-1 సింగరేణి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

పేదలకు సేవ చేయడం అదృష్టం

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి

టేకుమట్ల, న్యూస్‌టుడే: మారుమూల గ్రామాల పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తానని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం టేకుమట్లలో తహసీల్దార్ సంపత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఎంపేడులో ఇళ్ల నిర్మాణ పనుకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో స్థానిక సర్పంచి కొలిపాక రాజేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ..భూపాలపల్లి నియోజకవర్గంలో పేదలు అధికంగా ఉన్నారన్నారు. వారిని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 3400 ఇళ్లను మంజూరు చేశారన్నారు. కరీంనగర్ నుంచి భూపాలపల్లి వరకు ఎంపేడు గ్రామం మీదుగా జాతీయ రహదారి మంజూరుకు కృషిచేశామన్నారు. రానున్న రోజుల్లో ఎంపేడులో రవాణా సౌకర్యాలు పెరుగుతాయన్నారు. ఎంపేడుకు త్వరలోనే 10 ఇళ్లను అదనంగా మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బందెల స్నేహలత, వైస్ ఎంపీపీ కొంరయ్య, ఎంపీడీవో త్రివిక్రమరావు, సింగిల్ విండో ఛైర్మెన్ అశోక్‌రెడ్డి, సధాకర్, తెరాస మండలాధ్యక్షుడు కత్తి సంపత్, మహిళా అధ్యక్షురాలు రమక్క, చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి మల్లయ్య, తెరాస జిల్లా, మండల నాయకులు కొలిపాక రాజయ్య, తిరుపతి, పుల్లూరి సతీష్, కమ్రుద్దీన్, బుర్ర రమేష్, పిట్టల సుధాకర్, యాదన్న, రవీందర్, పిట్టల రాజమౌళి, నరసింహులు, పిట్టల రమేష్, ముప్కె శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

గణపురం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం మోడల్ పాఠశాలలో లీడ్‌ఇండియా 2020 అనే స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల మనోభావాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనికి స్పీకర్ సిరికొండ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి పలువురు విద్యార్థులను లక్ష్యాల అడిగి తెలుసుకోగా చాలా మంది ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్ అవుతామని చెప్పారు. రాజకీయాల వైపు కూడా రావాలని ఆయన సూచించారు. యువత రాజకీయాల్లోకి వస్తేనే దేశం మరింత వృద్ధిలోకి వస్తుందన్నారు. అంతకు ముందు గణపురం సొసైటీలో 2018 కేలండర్లను ఆవిష్కరించారు. కార్యకక్రమంలో సొసైటీ ఛైర్మన్ టి.భాస్కర్ రావు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.శివశంకర్, లీడ్ ఇండియా సభ్యులు వినోద్‌కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపేడులో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న స్పీకర్

లబ్ధిదారుల నిరాహార దీక్షలు

జూకల్లు(చిట్యాల) న్యూస్‌టుడే: జూకల్లులో 1999లో నిరుపేదలైన 130 మందికి అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాల ఇచ్చింది. అదే స్థలంలో నేడు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో తమ భూములు తమకే చెందాలని కోరుతూ లబ్ధిదారులు రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీక్షలకు గురువారం సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు పసరగొండ మహేందర్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భూరక్షణ కమిటీ అధ్యక్షుడు దొంతిరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడితనపెల్లి భద్రమ్మ, సభ్యులు మల్లయ్య, రాజేశ్వర్‌రావు, ఆనంద రెడ్డి, సదానందం, వేణు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

దామెర(శాయంపేట), న్యూస్‌టుడే: కోగిలవాయి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల నిర్వహించిన చిత్రలేఖనం, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం ప్రధానోపాధ్యాయుడు బండారి సదానందం ప్రశంసాపత్రాలు అందజేశారు. గత నెల 30న విజయనగరానికి చెందిన బండారు బాలానందం, బాల సుధ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధి దండె రాజమౌళి ఈ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, కృష్ణమూర్తి, సంధ్య, శ్రీనివాస్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

స్పీకర్‌ను సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు

భూపాలపల్లి టౌన్, న్యూస్‌టుడే: సభాపతి సిరికొండ మధుసూదనాచారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా నాయకులు గురువారం భూపాలపల్లిలో సన్మానించారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడాన్ని పురస్కరించుకొని స్పీకర్‌కు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రాంచంద్రమూర్తి, నాయకులు మల్లయ్య, సారయ్య, చంద్రారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు ప్రభుత్వ ప్రోత్సాహం

జిల్లా రెవెన్యూ అధికారి పి.మోహన్‌లాల్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాజసేవ చేసే వారికి ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి పోరిక మోహన్‌లాల్ అన్నారు. గణపురం మండలం గాంధీనగర్ క్రాస్‌రోడ్ వద్ద హోమ్ ఆఫ్ లవ్ సంస్థను స్థాపించి అనాథ పిల్లలకు సేవలందిస్తున్న అన్నాజాన్‌కు డిసెంబరు 22న ముఖ్యమంత్రి కేసీఆర్ క్రిస్టియన్ ఫర్ ద ఇయర్-2017 అవార్డును అందించారు. అవార్డు అందకున్న అన్నాజాన్ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఆర్వో మోహన్‌లాల్‌ను కలిశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకోరి సేవ చేసే వారిని తప్పకుండా ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


అన్నాజాన్‌ను అభినందిస్తున్న డీఆర్వో మోహన్‌లాల్

నాగవేణికి న్యాయం చేయాలి

భూపాలపల్లి టౌన్, న్యూస్‌టుడే: ప్రేమించి పెళ్లి చేసుకొని పారిపోయిన ప్రియుడు ఎండి.అజీమ్ ఇంటి ముందు గత 13 రోజులుగా దీక్ష చేస్తున్న కె.నాగవేణికి న్యాయం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి స్వరూప డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రత్నం రాజేందర్, ఎన్‌పీఆర్‌డి జిల్లా కార్యదర్శి సకినాల మల్లయ్యతో కలిసి నాగవేణి దీక్షచేస్తున్న చోటికి వెళ్లి తమ మద్దతు తెలిపారు.

మండలసభ వాయిదా

భూపాలపల్లి టౌన్, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జనవరి 6వ తేదీన నిర్వహిస్తున్నందువల్ల అదే రోజు నిర్వహించనున్న భూపాలపల్లి మండల సభను వాయిదా వేస్తున్నట్లుగా ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహించే మండల సభ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

స్వచ్ఛతకు సహకరించాలి

పత్తిపాక(శాయంపేట), న్యూస్‌టుడే: 100 శాతం మరుగుదొడ్లను నిర్మించుకొని స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని మండల ప్రత్యేకాధికారి హరిప్రసాద్ అన్నారు. శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని ఎస్సీ కాలనీలో గురువారం మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజం స్థాపనకు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సరస్వతీ, గ్రామస్థులు పోతుగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి హరిప్రసాద్

రాకపోకలకు అంతరాయం

మాందారిపేట(శాయంపేట), న్యూస్‌టుడే: మాందారిపేట స్టేజీ వద్ద వాహనాల వేగం తగ్గించడానికి పోలీసులు రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన డమ్ముల మూలంగా గురువారం మధ్యాహ్నం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలు డమ్ముల నుంచి మలుపు తిప్పుకొని వెళ్లడంలో ఆలస్యం జరుగుతుండటంతో సుమారుగా గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో స్థానికంగా ఆటో డ్రైవర్లు, పోలీస్‌స్టేషన్ హోంగార్డులు కలిసి డమ్ములను తొలగించి నిలిచిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.


మాందారిపేట స్టేజీ వద్ద నిలిచిన వాహనాలు

అర్హత మార్కులను తొలగించాలి

భూపాలపల్లి టౌన్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ నియామక పరీక్ష దరఖాస్తు కోసం డిగ్రీలో 45 శాతం మార్కులు ఉండాలని పెట్టిన నిబంధనను తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.కిరణ్, నాయకులు ప్రవీణ్, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేలండర్ల ఆవిష్కరణ


చిట్యాలలో కేలండర్లు ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

శాయంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పీఆర్టీయూ కేలండర్లను గురువారం ఎంపీపీ బాసని రమాదేవి, తహసీల్దార్ వెంకటభాస్కర్, ఎంఈవో సృజన్‌తేజ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సామల పట్టాభీ, ప్రధాన కార్యదర్శి బందెల మహేందర్, రాష్ట్ర కార్యదర్శులు రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి శారూన్, ఉపాధ్యక్షులు మధు, మంత్రి శ్రీనివాస్, మండల కార్యదర్శులు ఉమాదేవి, బండ రమేష్, రాయిని సుధాకర్, రాజిరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(శాయంపేట): ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం దామెర మండల పీఆర్టీయూ కేలండర్లు, డైరీలను గురువారం ఎంపీపీ గోపు మల్లికార్జున్ యాదవ్, జడ్పీటీసీ సభ్యుడు సంజీవరెడ్డి, ఎంపీడీవో నర్మద, ఎంఈవో కొంగర సారయ్యలు ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం వెంకటకృష్ణ, కాంతారావు, నారాయణసింగ్, జిల్లా బాధ్యులు సురేందర్, గాండ్ల సురేష్, అశోక్, శ్రీధర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: స్థానిక మండలవనరుల కేంద్రంలో గురువారం పీఆర్‌టీయూ డైరీ, కేలండర్లను ఎంఈవో రఘుపతి ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు కుసునపు కిరణ్‌కుమార్, కందికట్లరాము, జిల్లా కార్యదర్శి వెల్దండి హనుమంత్, రాష్ట్ర కార్యదర్శులు రాజ్‌కుమార్, ప్రవీణ్, మండల నాయకులు మురళి, మహిళా ఉపాధ్యక్షురాలు స్వరాజ్యం దేవేందర్‌రెడ్డి, వీరగంటి రవీందర్, భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్, మంజుల, నవత, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో..

వైకాపాలో పలువురి చేరిక

టేకుమట్ల, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు ఇస్తున్నామని చెప్పి ప్రజలతో ఆడుకుంటుందని వైకాపా జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఆసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు వైకాపాలో చేరారు. చేరిన వారికి కిషన్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైనాల యశ్వంత్, బూర్గుల రాజ్‌కుమార్, వెంకటేశ్, ఆజాద్, యాదగిరి, భూమరాజు, చిన్నల శ్రీకాంత్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట

గ్యాస్ సరఫరా

భీమారం, న్యూస్‌టుడే: భీమారం ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గురువారం బుక్ చేసుకున్న వారికి జనవరి 10లోగా సిలిండర్లను పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 0870-2564090 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

రౌడీ షీటర్ల బైండోవర్

మడికొండ, న్యూస్‌టుడే: కాజీపేట మండలం మడికొండకు చెందిన నలుగురు రౌడీషీటర్లను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ఆర్. సంతోష్ తెలిపారు. బరోసు రాజేందర్, పల్లపు అర్జున్, కృష్ణ, మారం ప్రసాద్‌లను తహసీల్దార్ రవీందర్ ఎదుట బైండోవర్ చేశారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

'మిషన్ కాకతీయ' పనుల పరిశీలన

పున్నేలు(ఐనవోలు), న్యూస్‌టుడే: మిషన్ కాకతీయ కాకతీయలో భాగంగా చేపట్టిన చెరువుల మరమ్మతు పనులను గురువారం ఐబీ శాఖ కన్సల్టెంట్ అధికారి, రిటైర్డ్ డీఈ దేవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో విడత పనుల్లో భాగంగా గుండ్లకుంట చెరువుకు సంబంధించిన కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కల్వర్టు నిర్మాణం ఐనవోలుకు వేళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడంతో, జాతకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండా, జాతర లోపే పనులను పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఐబీ ఏఈ చందన, సర్పంచి ఉస్మాన్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ కోఆర్డినేటర్‌గా రాజేశ్వర్‌రావు

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా వరంగల్ మహానగర పాలక సంస్థ 56వ డివిజన్ హసన్‌పర్తికి చెందిన చకిలం రాజేశ్వర్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ క్లబ్ అధ్యక్షుడు వాసుదేవరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాజేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు, వర్ధన్నపేట రూరల్, న్యూస్‌టుడే: అక్రమంగా ఇసుక తరలిస్తున్న పలు ట్రాక్టర్లను అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఐనవోలు మండలం పున్నేలు శివారులో ఎనిమిది ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఐనవోలు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తిలోని ఆకేరు వాగు నుంచి ఇసుక తరలిస్తున్న 12 ట్రాక్టర్లను తహసీల్దార్ కనకయ్య సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతుల లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముస్తాబవుతున్న అమ్మవారిపేట

మినీ మేడారం జాతరకు ఏర్పాట్లు



అమ్మవారిపేటలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలు

కాజీపేట రూరల్, న్యూస్‌టుడే: అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతరకు ముస్తాబవుతుంది. కాజీపేట మండలంలోని ఈ మినీ మేడారం జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షమంది భక్తులు హాజరవుతారు. ఈ సారి భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఈ అమ్మవారిపేట జాతర వరంగల్ ఉర్సు కరీమాబాద్‌కు మూడు కిలోమీటర్లు, కాజీపేట పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఆరు వరుసల రహదారి నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగవ్వగా, లోపలికి వెళ్లే దారులు ఇంకా విస్తరణకు నోచుకోలేదు. జాతర ప్రాంగణమంతా ప్రవేటు వ్యక్తులది. ప్రతి జాతర సమయంలో పట్టాదారులు మా భూములను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించమని ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. జాతరతో గద్దెల వద్ద వ్యవసాయ పనులు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు. మరో ఇరవై రోజుల్లో జాతర ప్రారంభం కావాల్సి ఉండగా అభివృద్ధి పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి.



దుమ్ములేస్తున్న జాతరకు వెళ్లే రహదారి

ఇలా చేస్తే మేలు..

వరంగల్ నగరం నుంచి జాతర ప్రాంగణం వరకు రహదారిని విస్తరించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. తల్లుల గద్దెలకు శాశ్వత గ్రిల్స్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని భక్తులు కోరుతున్నారు. రెండేళ్లకు ఒకసారి లక్ష మంది విచ్చేసే జాతరకు ఏటా తాత్కాలిక సౌకర్యాలతో మమ అనిపించేస్తున్నారు. అలా కాకుండా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. సాధారణ సమయంలో తల్లుల గద్దెలె ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి ఉంటుందని, మేడారం తరహాలో స్వాగత తోరణం ఏర్పాటు చేసి గద్దెలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని భక్తులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అగ్రహంపహాడ్ తర్వాత అతి పెద్ద జాతరగా అమ్మవారిపేటకు పేరుంది. భక్తులు పెద్ద సంఖ్యలో వివిధ మార్గాల్లో తరలొస్తుంటారు. ఈ క్రమంలో వాహనాల పార్కింగ్ నిర్దేశించి బారికేడ్లు ఏర్పాటు చేయాలి. వరంగల్, కాజీపేట ప్రాంతాల మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాల్సి ఉంది. తాగునీరు, విద్యుత్తు దీపాలు, మరుగుదొడ్ల నిర్మాణాలు, రహదారుల అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. కేటాయించిన నిధులతో తల్లుల గద్దెలను అధునీకరించి, శాశ్వత పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

ఉర్సు నుంచి అమ్మవారిపేటకు

ఉర్సు కరీమాబాద్ నుంచి అమ్మవారిపేటకు కోడూరు రాజలింగం నుంచి సమ్మక్క, సారలమ్మ దేవతలను జాతరకు నాలుగు రోజుల ముందు పెద్ద వడ్డే, చిన్న వడ్డే కలిసి తీసుకొస్తారు. అమ్మవారిపేటలోని దామెర గుట్టల్లో దేవతలను ఉంచి పండుగ రోజున మేడారం తరహాలో సంప్రదాయ పూజలు నిర్వహించి, అమ్మలను గద్దెల వద్దకు చేర్చుతారు. ఈ మూడు రోజులు భక్తులు జాతర ప్రాంగణంలో గుడారాలు వేసుకుని తల్లుల రాకకోసం వేచి చూస్తారు.

సౌకర్యాలు మెరుగు పర్చాలి:

శ్యామ్‌సుందర్ (పెద్ద వడ్డే), శివమూర్తి (చిన్న వడ్డే)

జాతరకు వచ్చే భక్తుల సంఖ్య ఏటా పెరుగుతుంది. తల్లులపై విశ్వాసంతో సుదూర ప్రాంతాల నుంచి దర్శనం కోసం వస్తుంటారు. వారికి వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తాగునీటి వసతిని మెరుగుపర్చి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయంగా మరో దారిని ఏర్పాటు చేయాలి. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వ్యాపార సముదాయాలను తల్లుల గద్దెలకు కొద్ది దూరంగా ఏర్పాటు చేయించాలి. మరుగుదొడ్లు, అత్యవసర వైద్య సేవలందించేలా చర్యలు చేపట్టాలి. దామెర గుట్టల నుంచి తల్లులను తీసుకువచ్చే ప్రాంతంలో రహదారులు శుభ్రంగా చేసి శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలి.

ఎమ్మార్పీఎస్ శ్రేణుల ఆందోళన



ఐనవోలులో దీక్షల్లో పాల్గొన్న నాయకులు

ఐనవోలు, పర్వతగిరి, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం తగదంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఐనవోలులో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి నారాయణ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంటనే మందకృష్ణను విడుదల చేయాలన్నారు. కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి అమరావది సారంగపాణి, బీసీ నాయకుడు తీగల లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటస్వామి, చంద్రమౌళి, బాబు, కొమురయ్య పాల్గొన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జిల్ల ధర్మయ్య, నాయకులు సంకినేని వెంకట్‌మాదిగ, కనకరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట టౌన్, న్యూస్‌టుడే: మాదిగలపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి కొండేటి సారంగపాణి అన్నారు. స్థానికంగా గురువారం ఆయన విలేకర్లలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. దుబ్బ యాకయ్య, శ్రీనివాస్, ప్రదీప్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు సురేందర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం సమీపంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గోపాల్, లక్ష్మణ్, నాగరాజు, రవీందర్, అఖిల్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న మంద కృష్ణమాదిగపై అక్రమ కేసులు పెట్టడం కేసీఆర్ నిరంకుశ పాలనకు నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు హసన్‌పర్తి తహసీల్దార్ కార్యాలయం ముందు దీక్షలను చేపట్టారు. రెండో రోజు గురువారం దీక్షలను మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాదిగ ఆటోడ్రైవర్స్ యూనియన్ వరంగల్ అర్బన్ జిల్లా ఇన్‌ఛార్జి భిక్షపతి, పవన్‌మాదిగ, సాంబరాజు, వెంకటేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలకు పలువురు సంఘీభావం తెలిపారు.

గోతిని పూడ్చరూ?



ఆరెపల్లి (భీమారం), న్యూస్‌టుడే: ఒకటో డివిజన్ పరిధిలోని వరంగల్ మండలం ఆరెపల్లిలోని పాతవాడలో రోడ్డు మధ్యలో ప్రమాదకరమైన గోతితో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలువురు ప్రయాణికులు ఈ గోతిలో పడి గాయపడిన ఘటనలు ఉన్నాయి. రోడ్డు పొడవున సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో గోతి ఉండటంతో రాత్రి వేళల్లో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గోతిని పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ఉత్సాహంగా స్పోర్ట్స్ మీట్

అనంతసాగర్(హసన్‌పర్తి), న్యూస్‌టుడే: అనంతసాగర్ శివారులోని స్పార్క్‌రిల్ ఇంటర్నేషనల్ పాఠశాల మైదానంలో వరంగల్ అర్బన్ జిల్లా తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(టీపీజేఎంఏ) ఆధ్వర్యంలో గురువారం స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ మీట్‌ను ఎస్సార్ విద్యాసంస్థల ఛైర్మన్, టీపీజేఎంఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.వరదారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. తొలి మ్యాచ్‌లో మొర్రి కుమార్ యాదవ్ నాయకత్వంలోని 'బి' జట్టు విజయం సాధించింది. 'బి' జట్టుకు చెందిన తీగల భరత్‌గౌడ్ 43 పరుగులు చేయడంతో పాటు మూడు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. రెండో మ్యాచ్ ఏ, ఈ జట్ల మధ్య జరుగగా 'ఈ' జట్టు జయకేతనం ఎగురవేసింది. విజయం సాధించిన జట్టులో నరేందర్ 51 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. టీపీజేఎంఏ వరంగల్ అర్బన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గౌరు తిరుపతిరెడ్డి, అధ్యక్షుడు కరుణాకర్‌రావు, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తెరాస 56వ డివిజన్ ఉపాధ్యక్షుడిగా కిషన్

హసన్‌పర్తి: తెరాస 56వ డివిజన్ ఉపాధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన జన్ను కిషన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే అరూరి రమేశ్ నుంచి నియామక పత్రాన్ని అందుకున్నట్లు కిషన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

పంథిని(ఐనవోలు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఉపాధి హామీ పథకం ఏపీవో నగేశ్ సూచించారు. పంథినిలో గురువారం ఆయన మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో 454 మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరుకాగా, 254 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. మరో వంద నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బహిరంగ మలమూత్రవిసర్జన రహిత గ్రామంగా మారేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి తబుసుమ్, కారోబార్ శ్యామ్‌కుమార్, ఎఫ్ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సంబురాలు

పెగడపల్లి(భీమారం), న్యూస్‌టుడే: 58వ డివిజన్ పరిధిలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆరు, ఏడో తరగతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆంగ్లమాధ్యమ బోధనకు అనుమతి ఇవ్వడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో గురువారం సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ విద్యాభివృద్ధి కమిటీ ఛైర్మన్ దోమ కోర్నేలు మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేశ్ కృషి ఫలితంగానే ఆంగ్లమాధ్యమ బోధనకు అనుమతి లభించిందన్నారు. ప్రధానోపాధ్యాయుడు చరణ్‌సింగ్, తెరాస నాయకులు రాజేశ్‌గౌడ్, అశోక్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట

బాధిత కుటుంబానికి పరామర్శ

హసన్‌పర్తి, న్యూస్‌టుడే: కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం సర్పంచి పోరెడ్డ రజని తండ్రి రాజనర్సయ్య ఇటీవల మరణించారు. హసన్‌పర్తిలోని బాధిత కుటుంబసభ్యులను రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గురువారం పరామర్శించారు. మంత్రి వెంట కమలాపూర్ జడ్పీటీసీ సభ్యుడు నవీన్‌కుమార్, స్థానిక తెరాస నాయకులు ఉన్నారు.



కోతుల బీభత్సం

పంటలు నాశనమవుతున్నాయని రైతుల ఆందోళన

వర్ధన్నపేట టౌన్, న్యూస్‌టుడే: కోతుల బెడద తీవ్రం కావడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గృహాల్లోనే కాకుండా పంటలను సైతం నాశనం చేస్తుండడంతో ఏం చేయాలో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టిన పంటలు, చేతికొస్తాయో రావేమోనని ఆందోళన చెందుతున్నారు.


కోతుల నుంచి రక్షణకు వర్ధన్నపేట శివారులో నారుమడి చుట్టూ వల ఏర్పాటు చేసిన దృశ్యం

ఇదీ పరిస్థితి

వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాల ఈ సమస్య నెలకొంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీజన్‌కు అనుగుణంగా విత్తు విత్తుకునేందుకు పొలాలను దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. కానీ విత్తనాలు వేయాలా? వద్దా? అని సతమతమవుతున్నారు. గత ఏడాది కోతుల దాడితో తీవ్రంగా పంటను నష్టపోయామని, ఈ సారి అదే పరిస్థితి తప్పదని వాపోతున్నారు. వర్ధన్నపేట, కొత్తపల్లి, ల్యాబర్తి, దమ్మన్నపేట, ఉప్పరపల్లి, దివిటిపల్లి, తదితర గ్రామాలలో ఈ సమస్య నెలకొంది. దీంతో కూరగాయలు, వేరుసెనగ పంటల సాగును బంద్ చేశారు. గతంలో అధిక మొత్తంలో సాగైన ఆరుతడి పంటలు..ప్రస్తుతం సాగు చేయలేని పరిస్థితి. లాభాలు వచ్చినా రాకున్నా వరి, పత్తి పంటలనే సాగు చేస్తున్నారు. వరికి దోమపోటు వచ్చినా, పత్తికి గులాబీ పురుగు బెడద ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో అవే సాగు చేస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ సమస్య నెలకొని ఉందని వాపోతున్నారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు పంట పొలాల చుట్టూ వలలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడద నుంచి రక్షించుకునేందుకు కొండెంగలను తెచ్చుకున్న వారూ ఉన్నారు. ఎన్ని రకాల ప్రయత్నాలు చేసినప్పటికీ కోతుల బెడద మాత్రం తీరడం లేదంటున్నారు. ప్రభుత్వం స్పందించి కోతుల సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.


వర్ధన్నపేటలో కోతుల గుంపు

విద్యార్థులకు పరిశుభ్రత కిట్ల పంపిణీ


కిట్లను చూపుతున్న విద్యార్థులు

మడికొండ, న్యూస్‌టుడే: కాజీపేట మండలం మడికొండ బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం పరిశుభ్రత కిట్లను 34వ డివిజన్ కార్పొరేటర్ జోరిక రమేశ్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ దామోదర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ రమేశ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు పెద్ద పీటవేస్తూ, ప్రభుత్వ విద్యాలయాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



సోమిడిరోడ్, న్యూస్‌టుడే: యాదవ యువసేన నూతన సంవత్సర కాలమానినిని గురువారం సోమిడిలో సేన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ యాదవులంతా సంఘటితంగా ఉండి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువసేన సంఘం అధ్యక్షుడు పెద్దకాసు నాగరాజు యాదవ్, బోయిని భిక్షపతి యాదవ్, కుమార్, రంజిత్, రాజు, రాజ్‌కుమార్, రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడి శుభ్రం

కల్లెడ(పర్వతగిరి), న్యూస్‌టుడే: కల్లెడలో ఉన్న పురాతన గడిలో గురువారం బూర్గుమళ్ల, కల్లెడ, రావూర్ గ్రామాల ప్రజలు స్వచ్ఛత పనులు చేపట్టారు. శిథిలావస్థకు చేరిన గడి వద్దకు చేరుకుని చెత్తాచెదారం తొలగించి, శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గడి భాగస్వామి ఎర్రబెల్లి రామోమహన్‌రావు మాట్లాడుతూ ఎవరూ పట్టించుకోకపోవడంతో గడి శిథిలావస్థకు చేరుతుంది. దీంతో ప్రజలంతా స్పందించి శుభ్రం చేశారన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.


గడిలో చెత్తను తొలగిస్తున్న మహిళలు

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా దళితులపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి, ఆ ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మర్కాల కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహారాష్ట్రలోని భీమ్ కోరేగావ్ విజయస్తూపం వద్దకు వెళ్లిన దళితులపై చేసిన దాడులను నిరసిస్తూ గురువారం కాజీపేట చౌరస్తాలో తేజోమయి సంఘం రాస్తారోకో నిర్వహించారు. దాడులు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొద్దిసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ దళితులను చిన్నచూపు చూస్తూ, ఇంకా దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. మాల కుల సంక్షేమ సంఘం నాయకులు కొండ్ర నర్సింగరావు, శిరిల్ లారెన్స్, బండి విజయ్‌కుమార్, పట్నం మనోహర్, పప్పుల గోవర్ధన్, బండి రాంచందర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న దృశ్యం

అవార్డుల స్వీకరణ

వర్ధన్నపేట టౌన్, ఏనుగల్లు(పర్వతగిరి), న్యూస్‌టుడే: సావిత్రి బాయిపూలే రాష్ట్ర స్థాయి అవార్డును వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన హెచ్‌ఐవీ, ఐసీటీసీ కౌన్సిలర్ నీలారపు అశోక్‌కుమార్ అందుకున్నారు. ఈ నెల 3న హన్మకొండలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. వరంగల్ క్రిస్టియన్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి దేవరాజు సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

మడికొండ, న్యూస్‌టుడే: స్తంభాలు ఎక్కి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం సంభవించి ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన కాజీపేట మండలం టేకులగూడెం శివారులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గీసుకొండ మండలం విశ్వనాథపురానికి చెందిన కార్మికుడు గుగులోతు పూల్‌సింగ్(28) బుధవారం సాయంత్రం టేకులగూడెంలో విద్యుత్తు స్తంభాలు ఎక్కి పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుదాఘాతానికి గురైన అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు మృతి చెందారు. మృతుడి భార్య నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'ఆడబిడ్డను ఆశీర్వదించండి'

నయీంనగర్, న్యూస్‌టుడే: డివిజన్‌లో ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా గురువారం పోచమ్మకుంట, సగరకాలనీ, హనుమాన్‌నగర్ తదితర కాలనీల్లో కుడా ఛైర్మన్ కూడా ఛైర్మన్ మర్రి యాదవరెడ్డి ఆధ్వర్యంలో తెరాస నాయకులతో కలిసి అభ్యర్థి అనిశెట్టి సరిత ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ యాదవరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని తెలిపారు. ప్రధానంగా ఓరుగల్లు అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, దానిని ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడానికి తెరాస అభ్యర్థి అనిశెట్టి సరితను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అభ్యర్థి అనిశెట్టి సరిత మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధి కృషి చేయడంతో పాటు ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండేవారన్నారు. ఉప ఎన్నికలో ఆడబిడ్డగా ఆశీర్వదిస్తే ఆయన ఆశయాల కోసం పనిచేస్తానని తెలిపారు. అనంతరం పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించి తనకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వివాహిత అదృశ్యం

సుబేదారి, న్యూస్‌టుడే: హన్మకొండ రెవెన్యూకాలనీలో వైద్యుడి వద్ద చికిత్స పొందుతున్న వివాహిత అదృశ్యమైంది. సుబేదారి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపిన ప్రకారం.. "వర్ధన్నపేటకు చెందిన లక్ష్మీ అనే వివాహిత అనారోగ్యంతో బాధపడుతుండగా ఈనెల 2న చికిత్స నిమిత్తం రెవెన్యూకాలనీలోని వైద్యుని వద్దకు తీసుకొచ్చారు. అదే రోజు ఎవరికీ చెప్పకుండా అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయింది. తిరిగి ఇప్పటి వరకూ రాలేదు. తెలిసిన బంధువుల ఇంట్లో వెతికినా ప్రయోజనం కనిపించలేదు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. ఎవరికైన ఆమెకి తెలిస్తే సుబేదారి పోలీసులకు సమాచారమివ్వాలి."

అమ్మవారిపేటలో ప్రత్యేక పూజలు

కాజీపేట రూరల్, న్యూస్‌టుడే: కాజీపేట మండలం అమ్మవారిపేటలోని సమ్మక్క- సారలమ్మలకు గురువారం కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ఛైర్మన్ కోడూరి భిక్షపతి మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఈ సంవత్సరమూ జాతరను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఊకంటి వనంరెడ్డి, పూజారి వీరభద్రయ్య, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే అభ్యర్థికి ఓటు వేయండి

నయీంనగర్, న్యూస్‌టుడే: మహా నగర పరిధి 44వ డివిజన్‌లో జరిగే ఉప ఎన్నికల్లో అభివృద్ధి చేసే అభ్యర్థికి ఓటు వేయాలని ఆచార్య కూరపాటి వెంకటనారాయణ పేర్కొన్నారు. గురువారం హన్మకొండ పోచమ్మకుంటలో పౌర సంఘాల ఐకాస ఛైర్మన్ పుల్లూరి సుధాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య వెంకటనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడు పార్టీలను చూడకుండా నీతి, నిజాయతీ, అభివృద్ధిపై ఆసక్తి ఉన్న అభ్యర్థిని ఎన్నుకోవాలని తెలిపారు. ఛైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ.. 44వ డివిజన్ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని ప్రధానంగా నీటి సమస్య, అంతర్గత రోడ్లు లేవని చెప్పారు. ఐకాస కన్వీనర్ డాక్టర్ తిరుణహరి శేషు మాట్లాడుతూ.. మాస్ డివిజన్‌గా పేరొందిన ఈ డివిజన్‌లో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. అనంతరం డివిజన్ సమస్యలపై కరపత్రాన్ని విడుదల చేశారు. సంఘం నేతలు డి.సతీష్, టి.పవన్, బుట్టి శ్యాంయాదవ్, వేణుచారి తదితరులు పాల్గొన్నారు.

నిర్భయ కేసు నమోదు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: సుబేదారి పోలీసుస్టేషన్ పరిధిలో విద్యార్థిని వేధించిన వ్యక్తిపై నిర్భయ కేసు నమోదైంది. సుబేదారి ఎస్సై దుర్గం మహేందర్ తెలిపిన ప్రకారం... 'పోస్టల్‌కాలనీలో నివాసముంటున్న 8వ తరగతి విద్యార్థిని పాఠశాలకు వెళ్లి వచ్చే క్రమంలో కిరాణం దుకాణం వద్ద కె.సుమన్ అనే వ్యక్తి వెంబడిస్తూ వేధించేవాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.''

రౌడీషీటర్ల బైండోవర్

సుబేదారి, న్యూస్‌టుడే : సుబేదారి పోలీసుస్టేషన్‌లో నలుగురు రౌడీషీటర్లను గురువారం హన్మకొండ తహసీల్దారు ఎదుట బైండోవర్ చేశామని సుబేదారి ఎస్సై గంద్రాతి సతీష్ తెలిపారు. బైండోవర్ అయిన వారిలో గౌస్‌పాషా, సయ్యద్ గౌస్‌పాషా, మాణిక్యం, నల్ల నరేశ్‌లు ఉన్నారని చెప్పారు. 44వ డివిజన్ ఎన్నికల సందర్భంగా వీరిని బైండోవర్ చేశామని తెలిపారు.